సాహితీ వాసంత గత వారం రోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

31-3-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 59, పేజీలు : 10+4 వెల : 6.50


ఫిలిప్పీన్స్ నౌకలో అగ్ని ప్రమాదం, 31 మంది మృతి 5లో

రాహుల్‌గాంధీపై దావా వేస్తా: లలిత్ మోడీ



గురువారం భద్రాచలంలో కన్నులపండువగా జరిగిన సీతారాముల కల్యాణం దృశ్యం 7లో

## వైభవంగా సీతారాముల కల్యాణం

## రెడీ అవుతున్న కొత్త పార్లమెంటు!

### ఆకస్మిక తనిఖీలు జరిపిన ప్రధాని

**న్యూఢిల్లీ, మార్చి 30:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న పార్లమెంట్ నూతన భవనాన్ని ప్రధాని నరేంద్రమోడీ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తుదిదశలో ఉన్న నిర్మాణ పనుల్ని పరిశీలించారు. పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. నడక మార్గాల్లో కలియతిరుగుతూ భవనంలోని సెంట్రల్ హాల్‌లో టేబుళ్లు, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడ పని చేస్తున్న కార్మికులు, పర్యవేక్షిస్తున్న అధికారులతో చర్చించారు. దాదాపు గంటసేపు అక్కడే గడిపినట్లు తెలుస్తోంది. ప్రధాని వెంట లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా కూడా అక్కడికి ≫2

ఆలయంలో 'నవమి' విషాదం

## కూలిన మెట్లబావి పైకప్పు

### 10 మంది మహిళలు సహా 14మంది మృతి

పలువురికి తీవ్రగాయాలు

ఇండోర్‌లో దుర్ఘటన



ఇండోర్‌లో కూలిన మెట్ల బావి నుంచి క్షతగాత్రులను తరలిస్తున్న సహాయక సిబ్బంది

**ఇండోర్, మార్చి 30:** మధ్యప్రదేశ్‌లో శ్రీరామనవమి వేడుకల సందర్భంగా విషాదం చోటుచేసుకుంది. ఇండోర్‌లోని ఓ ఆలయంలో మెట్లబావి పైకప్పు కూలి అందులోకి భక్తులు పడిపోయారు. ఈ ఘటనలో 14మంది మృతి చెందారు. మృతుల్లో 10మంది మహిళలున్నారు. పలువురు గాయపడ్డారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ≫2

# రూ. 2,500 కోట్ల ఉపాధి నిధుల్విండి


- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు సిఎం జగన్ విజ్ఞప్తి
- పోలవరం డయాఫ్రం వాల్ నిర్మాణానికి రూ. 2020 కోట్లు ఇవ్వాలి
- రిసోర్స్ గ్యాప్ ఫండ్ కూడా మంజూరు చేయండి



గురువారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు జ్ఞాపికను బహూకరిస్తున్న సిఎం జగన్

**విజయవాడ,మార్చి30,ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి రూ.10వేల కోట్లు, డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి రూ.2,020 కోట్లు ఇవ్వాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేసారు. గురువారం సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి రెండవ రోజు ఢిల్లీలో ఉదయం పర్యటించారు.నిన్న రాత్రి కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను సిఎం జగన్ కలిసి రాష్ట్రానికి విభజన హామీలు అమలు,ఇతరంశాలపై అమిత్‌షాకు వివరించారు.రాష్ట్రానికి రావాల్సిన నిధుల విడుదల.పోలవరం అంశంపైన ఆయన అమిత్‌షాతో సంప్రదింపులు జరిపారు.నేడు ఆయన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కలుసుకున్నారు. ఆమెకు పుష్పగుచ్ఛం,జ్ఞాపికలను అందజేసారు.ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో జరిపిన భేటీలో సిఎం జగన్ ఉపాధి హామీ పనులకు సంబంధించి రాష్ట్రానికి ఇవ్వాల్సిన బకాయిలు సుమారు రూ.2500 కోట్లు ఉన్నాయని,ఆ నిధులు విడుదల చేయాలని కోరారు.రాష్ట్ర ప్రస్తుత తమ ప్రభుత్వం తప్పులేకున్నా,కేంద్రం ఆంక్షలు విధించడం సరికాదన్నారు. 2021-22లో రూ.42,472 కోట్లు రుణపరిమితి కల్పించి, తదుపరి కాలంలో రూ.17, 923 కోట్లుకు కుదించిన విషయాన్ని ఆర్థిక మంత్రి దృష్టికి సిఎం జగన్ తీసుకుని వెళ్లారు.

ఈ విషయంలో సానుకూల నిర్ణయం తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేసారు. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రిసోర్సు గ్యాప్ ఫండింగ్ కింద రూ.36.625 కోట్ల రూపాయిలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.రీసోర్సు గ్యాప్‌ఫండింగ్ నిధులను వెంటనే విడుదలచేయాల్సిందిగా, సంబంధిత శాఖలకు తగిన ఆదేశాలు ఇవ్వాల్సిందిగా కోరుతున్నానన్నారు. 2014 జూన్ నుంచి 2017 జూన్ వరకు సరఫరా చేసిన విద్యుత్తుకు సంబంధించి రూ.7,058 కోట్లు రావాల్సి ఉందన్నారు.వీటిని వెంటనే ఇప్పించాల్సిందిగా కోరుతున్నానన్నారు. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద లబ్దిదారుల ఎంపికలో హేతుబద్దత పాటించకపోవడం వల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.దీని వల్ల పీఎంజీకేఏవై కార్యక్రమం కిందకు రాని, 56 లక్షల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా రేషన్ ఇస్తోందన్నారు.దాదాపు రూ.5,527 కోట్ల భారాన్ని మోయాల్సి వస్తోందన్నారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ చేసిన విజ్ఞప్తి సరైనదేన్నారు. నీతి ఆయోగ్ కుడా నిర్ణయించిన నేపథ్యంలో తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం వినియోగించని ≫2



## మళ్లీ అధికంగా పెరుగుతున్న కరోనా

### ఢిల్లీలో 10% పాజిటివిటీరేటు

### దేశంలో ఒక్కరోజులోనే 3016 కేసులునమోదు

### ముంబయిలో 63% పెరిగిన కొత్తకేసులు

**న్యూఢిల్లీ, మార్చి 30:** దేశంలో పెరుగుతున్న కరోనా కొత్తకేసులు ఆందోళనను పెంచుతున్నాయి. గడచిన వారం రోజులుగా వెయ్యికిపైబడి కొత్తకేసులు నమోదవుతుండటంతో ఆరోగ్యశాఖ మళ్లీ కొవిడ్‌ప్రమాణాలు తూచా తప్పకుండా పాటించాలని మార్గదర్శకాలు జారీచేసింది. దేశరాజధాని ఢిల్లీలోనే పాజిటివిటీరేటు 10శాతానికి పెరిగింది. ఇక కొత్తకేసులపరంగాచూస్తే గడచిన 24 గంటల్లో భారత్‌లో 3016 కొత్తకేసులు నమోదు అయ్యాయి. గడచిన ఆరునెలల్లో ఇవే అత్యధిక కేసులుగా తెలుస్తోంది. ముందురరోజు 2151 కేసులునమోదుకాగా రానురాను కొత్తకేసులు పెరిగిపోతున్నాయి. కేసులు పెరుగుతుండటంతో దేశంలో క్రియాశీలకేసులు కూడా 13,509కి పెరిగినట్లు తేలింది. గత ఏడాది అక్టోబరు రెండోతేదీ 3375 కేసులు నమోదయ్యాయి. తిరిగి మళ్లీ గురువారం మాత్రమే ఆ సంఖ్యలోకేసులు నమోదయ్యాయి. దేశంలో కరోనా మృతులు 14 మందివరకూ ఉన్నారు. ముగ్గురు మహారాష్ట్రలోను, ఇద్దరుఢిల్లీలోను, హిమాచల్‌ప్రదేశ్‌లో ఒకరు చొప్పున చనిపోయారు. మరో ఎనిమిది కేసులు కేరళలో ఉన్నాయి. రోజువారి పాజిటీవిటీరేటు కూడాపెరుగుతోంది. 2.73శాతంగా ఉంది. అదే వారం ప్రాతిపదికన చూస్తే 1.71శాతంగా ఉందని ఆరోగ్య శాఖ బులిటెన్‌లో పొందుపరిచింది. కాగా ప్రస్తుతం దేశం మొత్తంగా కరోనా కేసులు 4.47 కోట్లకుపెరిగాయి. క్రియాశీలకేసులు మొత్తంకేసుల్లో 0.03శాతంగా ఉన్నాయి. జాతీయ స్థాయిలో కరోనా రికవరీరేటు 98.78శాతంగా ఉంది. కరోనా నుంచి 4,41,68,321 మంది రికవరీ అయ్యారు. కరోనా మరణాల రేటు 1.19శాతంగా ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. ఇప్పటివరకూ దేశంలో 220.65 కోట్ల డోసుల కరోనాటీకాలు వేసినట్లు సార్వత్రిక వ్యాక్సిన్ కార్యాచరణలోభాగంగా లక్ష్యాలు అధిగమించినట్లు ఆరోగ్యశాఖ నివేదికలు వెలువరించింది. దేశ రాజధాని న్యూఢిల్లీలో కరోనా పాజిటివిటీరేటు 10శాతానికిపెరిగింది.

## సిట్టింగ్ సీట్లకు ఎసరు..

# నేతల్లో గుబులు?

**నెల్లూరు, మార్చి30, ప్రభాతవార్త :** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని వివిధ రాజకీయ పక్షాల నేతల్లో కంగారు ఏర్పడింది. మారిన రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా ఆయా పార్టీల అదిష్టానం కొత్తవారిని తెరపైకి తీసుకువస్తున్నారు. దీంతో నిన్నా, మొన్నటిదాకా నియోజకవర్గాల్లో తిరుగులేని అధిక్యాన్ని ప్రదర్శిస్తూ వస్తున్న అధికార, విపక్ష నేతల్లో భారీ మార్పులు చోటు చేసుకొనడంతో వారిలో ఆందోళన నెలకొంది. వైఎస్సార్సీ,టిడిపి ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలకు జిల్లాలో మారిన సమీకరణలో భాగంగా పలువురికి సిట్టింగ్ సీట్లకు ఎసరు ఏర్పడింది. దీంతో ఆయా రాజకీయపక్షాల నేతలు తమతమ అదిష్టాన పెద్దలతో సంప్రదింపులు జరుపుతున్నారు.తమ రాజకీయ భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకోవడంతో భరోసా కోసం ప్రయత్నిస్తున్నారు.

అధికార వైఎ స్సార్సీలో జిల్లాలో ఏకంగా ముగ్గురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు బహిష్కరణకు గురవ్వడంతో ఆ ప్రభావం ప్రతిపక్షమైన తెలుగుదేశం పైన కూడా పడిందనే భావన నెలకొంది.ఆనం రామనారాయణరెడ్డి,మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తమ రాజకీయ ప్రయాణం ఎటువైపు మల్లుతుందో పూర్తిగా జిల్లా రాజకీయ స్వరూపే మారబోతోంది.వారు ప్రతిపక్ష పార్టీలోకి వెళ్తే ఇప్పటివరకు స్థానికంగా టిడిపిలో ఉన్న కొందరు నేతలకు రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకమే. ఆయా ప్రాంత నేతల్లో ఈపాటికే అలజడి మొదలైంది. ఇందుకోసం

### ఏప్రిల్‌లో నెల్లూరు జిల్లాకు చంద్రబాబు

### ఇరుపార్టీలకు కొత్తనీరు.. అయోమయంలో సీనియర్లు

పలువురు నేతలు అధినేత చంద్రబాబు వద్దకు క్యూ కడుతున్నారు. మరికొందరు నేతలు జిల్లా పెద్దలతో సంప్రదించి అధినేతను కలవడం కూడా జరిగింది.మారిన రాజకీయాల వల్ల టిడిపిలో ఉన్న జిల్లా పెద్దలు బీదా రవిచంద్ర, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి,పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌తో చంద్రబాబుతో మాట్లాడటం కూడా జరిగింది. అజీజ్ అయితే హైదరాబాద్‌లో అధినేత చంద్రబాబును కలిసి తన రాజకీయ భవిషత్తుపై ప్రస్తావించడం జరిగింది.దీనిపై చంద్రబాబు అజీజ్‌కు భరోసా కల్పించినట్లు కూడా ఆ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఆనం, కోటంరెడ్డి, మేకపాటి చేరికలపై తెలుగుదేశం నేతల్లో ఇంకా క్లారిటీ రాలేదు. అదిష్టానం ఆయా ప్రాంతాల కార్యకర్తల అభిప్రాయాలు, వేగుల ద్వారా సేకరించిన సమాచారం, జిల్లానేతల అభిప్రాయం పూర్తిస్థాయిలో తెలుసుకుని ఒక నిర్ణయానికి రావాలని చంద్రబాబుతో పాటు ఆ పార్టీ పెద్దలు ఆలో ≫2



వక్కళిగ సామాజికవర్గంతో ముఖాముఖిలో మాట్లాడుతున్న లోకేష్

## వక్కళిగలకు దామాషా ప్రకారం

# నిధులు కేటాయిస్తాం

### హామీలిచ్చిన లోకేష్

కుంచిటిగ, వక్కళిగ సామాజిక వర్గీయులతో నారా లోకేష్ ముఖాముఖి

**పెనుకొండ, మార్చి 30 ప్రభాతవార్త :** గాలికొచ్చిన పార్టీ గాలికి పోతుందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. గురువారం యువగళం పాదయాత్రలో భాగంగా గుట్టూరు వద్ద వక్కళిగ సామాజిక వర్గంతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్కళిగ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను లోకేష్‌కు వివరించారు. వక్కళిగలు ఎదుర్కొంటున్న సమస్యలు వారి మాటల్లో.. ఓసిలుగా ఉన్న మమ్మల్ని బిసిల్లోకి మార్చినా ప్రయోజనం లేదన్నారు. మడకశిరలో నిర్మించతలపెట్టిన వక్కళిగ భవనాన్ని ఈ ప్రభుత్వం నిలిపేసిందని ఆరోపించారు. టిడిపి ప్రభుత్వం రూ.5 కోట్లతో మంజూరుచేసిన మార్కెట్ ఈ ప్రభుత్వం రద్దు ≫2

## రేపటినుంచి టోల్‌టాక్స్‌ల

# పెంపు

### జాతీయ రహదారులపై 5%

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చ్ 30:** రేపటి (ఏప్రిల్ 1) నుంచి జాతీయ రహదారులపై టోల్ టాక్స్‌లు(చార్జీలు) పెరుగనున్నాయి. ఈ మేరకు జాతీయ రహదారుల అథారిటీ రంగం సిద్ధం చేసింది. సగటున 5 శాతం వరకు టోల్ టాక్స్‌లు పెరుగనున్నాయి. టోకు ధరల సూచీ (డబ్ల్యూపీఏ),స్థూల జాతీయ ఉత్పత్తి(జిడిపి) గణాంకాల ఆధారంగా ఏటా ఏప్రిల్ 1న టోల్ చార్జీలను కేంద్ర రవాణా,జాతీయ రహదారుల



మంత్రిత్వ శాఖ పెంచుతోంది. ఈ మేరకు హైవేలపై ఉన్న టోల్‌గేట్లతో పాటు ఓఆర్‌ఆర్‌పై కూడా ఈ టోల్ చార్జీలు పెరగనున్నాయి. ఇప్పటికే పెట్రోల్,డీజల్ ధరలతో నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయి. ప్రస్తుతం జాతీయ రహదారులపై ప్రతి కిలోమీటర్‌కు రూ.2.19గా ఉండగా తాజాగా పెంపుతో అది 3 రూపాయలకు పెరుగుతుంది. తెలంగాణలో జాతీయ రహదారులపై 32 టోల్‌గేట్లు ఉన్నాయి. వాటి ద్వారా రూ.1800 కోట్లకు పైగా టోల్‌ట్యాక్స్ వసూలు అవుతుంది. 9 ఏళ్లలో కేంద్రం టోల్ చార్జీలను 300 శాతం పెంచగా, ఏటా 5 నుంచి 10శాతం వరకు కేంద్రం టోల్ టాక్స్‌లను పెంచుతోంది. దీంతో నిత్యావసర వస్తువుల ధరలు ఏటేటా పెరుగుతున్నాయి. జాతీయ రహదారులపై తిరిగే అన్ని రకాల వాహనాల (బైక్ మినహా) టారిఫ్ ధరలను రూ.10 నుంచి రూ.60ల వరకు ఎన్‌హెచ్ఏఐ పెంచింది. ఈ క్రమంలోనే ఎన్‌హెచ్ 65 మీదుగా హైదరాబాద్ టు విజయవాడ వెళ్లి రావడానికి వాహనదారులు భారీ మొత్తంలో టోల్ చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఈ హైవేపై రూ.465 చెల్లిస్తున్నారు. అయితే, ఏప్రిల్ 1వ తేదీ నుంచి రూ.490 చెల్లించాల్సి ఉంటుంది. ≫2

# 'అనంత'లో భారీగా భూ స్కాం!

### ఫేక్ పట్టాలతో కోట్లాది రూపాయలు కాజేసిన వైనం

### 2012లో ఆన్‌లైన్ విధానం వస్తే 14-18 మధ్య ఎందుకు ఆన్‌లైన్ చేశారు?: రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి

**అనంతపురం, మార్చి 30 ప్రభాతవార్త బ్యూరో :** అప్పటి మంత్రి పరిటాల సునీత హయాంలో అనంతపురం చుట్టూ కోట్లాది రూపాయల విలువైన భూములను దోపిడి జరిగింది. ఫేక్ పట్టాలతో భూములను కొట్టేశారు. 2012లో ఆన్‌లైన్ విధానం వస్తే 2014-2018 మధ్య ఎందుకు ఆన్‌లైన్‌లో ఎక్కించారని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ప్రశ్నించారు. గురువారం అనంతపురం ఆర్ అండ్ బి అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడారు. దాదాపు 200 కోట్ల విలువైన భూములను నకిలీ డాక్యుమెంట్లతో కొట్టాలు చేశారు. ఈ స్కామ్ లన్నీ పరిటాల సునీత హయాంలోనే జరిగాయి. అనంతపురం రూరల్ మండలంలో జగనన్న కాలనీల్లో ఇళ్ల పట్టాలు పొందలేని వారు దాదాపు 14వేల మంది ఉన్నారు. వీరిలో పాపంపేట, కక్కలపల్లి కాలనీ, కొడిమి, రాచానపల్లి, అక్కంపల్లి తదితర ప్రాంతాల్లో 2,500 మంది ఉన్నారు. కొడిమి పొలంలో మూడు రోజుల కిందట జరిగిన కబ్జాను రెవెన్యూ అధికారులు పోలీసుల సహకారంతో అడ్డుకునే ప్రయత్నం చేశారు. డిసి శ్రీనివాసులు అనే వ్యక్తి రైతుకూలీ మూడేళ్లగా ఈ భూమిని సాగుచేసుకుటున్నాడంటూ 1996లో రికార్డుల్లో ఉంది. దాన్ని హైదరాబాద్ మల్కాజ్‌గిరిలో ఉన్న బిసి శ్రీనివాసు ≫2



గురువారం మీడియాతో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి

## సిద్దరామయ్యపై యెడియూరప్ప

# తనయుని పోటీ!

### కర్ణాటకలో ఎన్నికల హోరు

**బెంగళూరు, మార్చి 30:** కర్ణాటకలోని వారుణ నియోజకవర్గ బిజెపి అభ్యర్థిపైనే ఇపుడు సర్వత్రా చర్చ కొనసాగుతోంది. ఈ నియోజకవర్గంనుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ ముఖ్యమంత్రి శాసనసభా పక్ష నేత సిద్దరామయ్య పోటీచేస్తున్నారు. దీనితో బిజెపి ఈసీటు ఎలాగైనా గెలుచుకునేదిశగా పావులు కదుపుతోంది. మైసూరు జిల్లాలోని వారుణ నియోజకవర్గంనుంచి ఈసారి మాజీ సిఎం యెడియూరప్ప కుమారుడు విజేయంద్రను పోటీకి దించేందుకు తండ్రి శతవిధాలా పావులు కదుపుతున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఇతర హైకమాండ్ పెద్దలవద్ద ఇప్పటికే ≫2



గురువారం కొత్తపార్లమెంటును పరిశీలిస్తున్న ప్రధాని మోడీ

## రెడీ అవుతున్న కొత్త పార్లమెంటు!

>>వెల్లారు. గతేడాది నవంబర్‌నాటికే పూర్తి చేయాలని భావించినప్పటికీ కోవిడ్ కారణంగా ఆలస్యమైంది. అత్యాధునిక వసతులతోరూపొందుతున్న పార్లమెంట్ నూతనభవనాన్ని త్వరలోనేప్రారంభించే అవకాశముంది. 2020 డిసెంబర్‌లో దీనికి శంకుస్థాపన చేశారు. దాదాపు 13 ఎకరాల విస్తీర్ణంలో భవన నిర్మాణాలు చేపట్టారు. డిజిటల్ వ్యంగంలో కానిస్టిట్యూషన్ హాల్, ఎంపీల లాంజ్, లైబ్రరీ, కమిటీ రూమ్‌లు, డైనింగ్ హాళ్లు నిర్మిస్తున్నారు. విశాలమైన పార్కింగ్‌తో నిర్మాణాలను పూర్తి చేయనున్నారు.

## కూలిన మెట్లబావి పైకప్పు

>> పటేల్‌నగర్ ప్రాంతంలోని మహదేవ్ జులే లాల్ ఆలయంలో గురువారం శ్రీరామనవమి వేడుకలు నిర్వహిస్తుండగా ఈ దుర్ఘటన జరి గింది. వేడుకలకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. తగినంత స్థలం లేకపోవడంతో కొందరు భక్తులు ఆలయ ప్రాంగణంలోని మెట్ల బావి పైనున్న ఫ్లోరింగ్‌పై కూర్చున్నారు. అయితే, బరువు అధికం కావడంతో ఫ్లోరింగ్ కుంగి ఒక్కసారిగా కూలిపోయింది. దాంతో,32 మంది భక్తులు బావిలోకి పడిపోయారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. బావి లోకి నిచ్చెనవేసి 19మంది భక్తులను బయటకు తీశారు. గాయపడినవారిని ఆస్పత్రిలో చేర్పిం చారు. ఘటన జరిగిన బావి లోతు 50 అడుగు లుపైనే ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషాద ఘట నపై ప్రధాని నరేంద్రమోడీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు ఫోన్ చేసి అక్కడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యలు ముమ్మురం చేయాలని కోరారు. బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ట్వీట్ చేశారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, క్షతగాత్రులకు రూ.50,000 చొప్పున రాష్ట్ర ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. ఈ ఘటనపై దర్యాప్తునకు ఆ రాష్ట్ర హోంమంత్రి నరోత్తమ్‌మిశ్రా ఆదేశించారు.

## టోల్‌టాక్స్‌ల పెంపు

>> అంటే, ఈ లెక్కన రూ.25 టోల్ ఛార్జీని అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ రూట్‌లో పంతంగి,కొర్లపహాడ్,చిల్లకల్లు వద్ద టోల్‌ప్లాజాలు ఉన్నాయి. ప్రస్తుతం ఈ హైవేపై ఒకవైపు ప్రయాణానికి రూ.310 చెల్లిస్తుండగా, ఇకపై రూ.325లు చెల్లించాలి. మినీ బస్సులు,లైట్ మోటార్ వాణిజ్య,సరకు రవాణా వాహనాలు, భారీ, అతి భారీ వాహనాలపై ప్రస్తుతం వసూలు చేస్తున్న మొత్తానికి అదనంగా 5శాతం కట్టాలి. తెలంగాణలో హైదరాబాద్ నుంచి విజయవాడ, బెంగుళూరు, డిండి,యాదాద్రి,వరంగల్,భూపాలపట్నం,నాగ్‌పూర్ ,పుణె తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు జాతీయ రహదారులు ఉన్నాయి. తెలంగాణ మీదుగా ఇతర రాష్ట్రాలకు పది జాతీయ రహదా రులు ఉన్నాయి. ఆయా రహదారులపై తెలంగాణ పరిధిలో 32 టోల్‌ప్లాజాలుఉన్నాయి. వీటిలో హైదరాబాద్- విజయవాడ, హైదరాబాద్-బెంగుళూరు, హైదరాబద్- వరంగల్ మార్గాల్లో రద్దీ అధికంగా ఉంటుంది.

## రూ. 2,500 కోట్ల ఉపాధి నిధులివ్వండి

>> కోటాను రాష్ట్రానికి కేటాయించాల్సిందిగా సిఎం జగన్ ప్రధాని నరేంద్రమోడీని కోరారు.పోలవరం ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత సంకల్పంతో ముందుకు సాగుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చేదిశగా ప్రాజెక్టు నిర్మాణం కొనసాగుతుందన్నారు.ఈ ప్రాజెక్టు విషయంలో కేంద్రప్రభుత్వం తగిన సహకారం అందిస్తే సకాలంలోనే ఇది వాస్తవరూపంలోకి వస్తుందన్నారు. ఫలితాలు ప్రజలకు అందుతాయన్నారు. పోలవరం ప్రాజెక్టును తమ ప్రభుత్వం జీవనాడిగా భావిస్తోందన్నారు.ప్రాజెక్టు ఈ ఏడాదంతానికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నామన్నారు.గత ప్రభుత్వం అనుచిత చర్యల కారణంగా డయాఫ్రం వాల్ కొన్ని ప్రదేశాల్లో దెబ్బతిందన్నారు.సాంకేతిక నిపుణుల సలహాలు,సూచనల అనంతరం వాల్‌దెబ్బతిన్న చోట్ల పునర్‌నిర్మాణం చేసుకుంటూ పనులు చేపట్టామన్నారు.ఇందుకు నిధులు కేటాయించడంతో పాటు, ప్రాజెక్ట్ అత్యంత వేగవంతంగా నిర్మించడానికి రూ.10వేలకోట్లు నిధులు కేటాయించాలని ఆయన మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేసారు. ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తాను సొంతంగా సొంత ఖజానా నుంచి రూ.2600.74 కోట్ల ఖర్చు చేసిందన్నారు.గడిచిన రెండు సంవత్సరాలుగా ఇవి పెండింగ్‌లో ఉన్నాయన్నారు.ఈ బకాయిలను వెంటనే చెల్లించాల్సిందిగా తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు.పోలవరం ప్రాజెక్టు అంచనాలను టెక్నికల్ అడ్వయిజరీ కమిటీ రూ.55,548 కోట్లుగా నిర్ధారించిందన్నారు. వెంటనే దీనికి ఆమోదం తెలపాల్సిందిగా కోరుతున్నట్లు తెలిపారు.

మంచి నీటి సరఫరా అంశాన్ని కూడా పోలవరం ప్రాజెక్టులో భాగంగా చూడాలన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో కాంపొనెంట్ వారిగా నిబంధనలను సడలించాలని విజ్ఞప్తి చేసారు. పోలవరం బాధితులకు వీలైనంత త్వరగా పరిహారం ఇవ్వాలన్నారు. ఆలస్యం అవుతున్న కొద్దీ ప్రాజెక్టు వ్యయం పెరిగిపోతుందనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నానన్నారు.రాష్ట్ర విభజన జరిగి తొమ్మిదేళ్లు కావొస్తుందన్నారు.ఇప్పటి వరకు రాష్ట్రానికి నేరవేర్చాల్సిన అనేక అంశాలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. ఏపీ తెలంగాణ రాష్ట్రాల సంబంధించిన వాటా ద్వైపాక్షిక అంశాలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు.వీటిపై వెంటనే దృష్టి సారించమని కోరుతున్నామన్నారు.గతంలో ప్రస్తావించిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్న అంశాలపై కేంద్ర ఆర్థిక కార్యదర్శి నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేసారు.ఈ కమిటీ ఇప్పటికే పలు దఫాలుగా చర్చలు జరిపి కొంత పురోగతి సాధించినప్పటికీ ముఖ్యమైన అంశాలన్నీ ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయన్న విషయాన్ని ప్రధాని దృష్టికి సిఎం జగన్ తీసుకుని వచ్చారు.ప్రాజెక్టు ఎత్తు తగ్గింపు ఉండదని అంశంపై పార్లమెంటులో స్పష్టత ఇచ్చినందుకు కేంద్రానికి తమ ధన్యవాద కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సిఎం జగన్ తెలిపారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు సిఎం జగన్ వినతి పత్రం ఇచ్చారు.విద్యా,వైద్యరంగాలకు సంబంధించిన పలుఅంశాలపైన సిఎం జగన్ కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌తో చర్చించారు.రాష్ట్రానికి నిధులవిడుదల, ప్రత్యేకంగా కడప స్టీల్స్ గనులు కేటాయింపుకు ఎంఎండీసికి ఆదేశాలు జారీ చేయాలని,రామయం పట్నం పోర్టుకు నిధుల కేటాయింపు,రాష్ట్రంలో నూతన వైద్య కళాశాలలకు అనుమతి తదితరఅంశాలపై సిఎం జగన్ కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌తో చర్చించారు.ఆమెకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.నిర్మలా సీతారామన్‌తో భేటీ అనంతరం సిఎం జగన్ ఢిల్లీ పర్యటన ముగించుకుని ప్రత్యేక విమానంలో విజయవాడ(గన్నవరం) అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు.అక్కడ నుంచి తాడేపల్లిలోని తన నివాసగృహానికి చేరుకున్నారు. సిఎం జగన్ నిన్న రాత్రి బాగా పొద్దుపోయిన తరువాత అమిత్‌షాతో బేటీ అనంతరం ఢిల్లీలోని జనపథ్‌లోని నివాసగృహానికి చేరుకుని అక్కడ బసచేసారు. ఈ రోజు ఉదయం ఆయన పలువురు మంత్రులను కలుసుకోవాల్సి ఉంది.పార్లమెంటుకు సెలవు కావడంతో వారు అందుబాటులో ఉండని పరిస్థితి. ఈ లోగా ఆయన నిర్మలా సీతారామన్ అప్పాయింట్‌మెంట్ లభించింది. రాష్ట్రానికి సంబంధించి కేంద్రం దగ్గర పెండింగ్‌లో ఉన్న పలు అంశాలను పరిష్కరించే దిశలో కేంద్రంతో ముమ్మరంగా సంప్రదింపు జరపాలని సిఎం జగన్ ఆలోచన చేస్తున్నారు.



అయోధ్యలో గురువారం శ్రీరామనవమి సందడి దృశ్యం

## నిధులు కేటాయిస్తాం

>> చేసిందని వారు వాపోయారు. కర్ణాటక సరిహద్దులో ఉన్న వక్కళిగలకు ఈ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అక్రమంగా వక్కలిగలపై కేసులు రౌడీ షీట్ తెరిచారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం ఆధికారం చేపట్టిన వెంటనే రాళ్లపల్లి, రత్నగిరి రిజర్వాయర్లను నిర్మించాలని వారు లోకేష్‌ను కోరారు. నారా లోకేష్ మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చాక దామాషా ప్రకారం వక్కళిగలకు నిదులు కేటాయిస్తామన్నారు. వక్కళిగలను టిడిపి రాజకీయంగా ప్రోత్సహిస్తోందన్నారు. వక్కళిగలను మంత్రి, ఎమ్మెల్యే చేసిన ఘనత టిడిపిదే అన్నారు. పట్టురైతులకు ఈ ప్రభుత్వం పెట్టిన రూ.45 కోట్ల బాకీ మేము చెల్లిస్తామన్నారు.అధికారంలోకిరాగానే వక్క మార్కెట్‌ను మడకశిరలో ఏర్పాటు చేస్తామన్నారు. సీమకు తెచ్చిన నీరు వృథా చేయకుండా డ్రిప్ ద్వారా పంటలకు అందిస్తామని 90శాతం, సబ్సిడితో డ్రిప్ ఇస్తుంటే జగన్‌రెడ్డి రద్దు చేశాడని ఆయన మండి పడ్డారు. మడకశిర పరిధిలో టిడిపి హయాంలో పట్టు రైతులకు 1000 షెడ్లు నిర్మించాం. హంద్రీనీవా 90 శాతం పూర్తి చేశాం. 10 శాతం చేయలేని దద్దమ్మ ప్రభుత్వం వైఎస్సార్సీ అని ధ్వజమెత్తారు. వక్కలిగలను ఓబిసిలో చేర్చడం బిసి కమిషన్ నిర్ణయం తీసుకోవాలి. దీనిపై పార్టీ అధిష్టానంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అడ్డగోలుగా బిసిలపై కేసులు పెడుతున్నారని ఆయన విమర్శించారు. బిసిల భద్రతకు ప్రత్యేక చట్టాన్ని అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే తెస్తామన్నారు. కేసులు రివ్యూ చేయడానికి జిల్లా స్థాయిలో కమిటీ కూడా ఏర్పాటు చేస్తామన్నారు.

## తనయుని పోటీ!

>> ప్రస్తావించినట్లు సమాచారం. ఇటీవల తన నివాసానికి ఆహ్వానించిన అమిత్‌షా వద్దకూడా యెడియూరప్ప ఇదే అంశం ప్రస్తావించినట్లు బిజెపి వర్గాలు పేర్కొంటున్నాయి. వాస్తవానికి సిద్ధరామయ్య కుమారుడు యతీంద్ర ఈస్థానంనుంచి గత ఎన్నికల్లో గెలిచి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఈసారి సిద్ధరామయ్యే ఇక్కడినుంచి బరిలోకి దిగుతారని అంచనా. సిద్ధరామయ్యకు తాను ఓటమి అంచుకువెళుతున్నట్లు తెలుస్తున్నదని వారుణ నుంచి గెలవడం అంత సులువేమీ కాదని మేం కూడా సరైన మంచి అభ్యర్థిని పోటీకి దించేందుకు చర్చలుజరుపుతున్నామని, గట్టిపోటీకూడా ఇస్తామని ఏంజరుగుతుందో చూడాలని యెడియూరప్ప పేర్కొన్నారు.

ప్రస్తుతం బిజెపిరాష్ట్ర ఉపాధ్యక్షుడుగా ఉన్న విజయేంద్రకు టికెట్ వస్తే పోటీచేస్తారా అన్న ప్రశ్నపై యెడియూరప్ప మాట్లాడుతూ హైకమాండ్ ఏంనిర్దేశిస్తే అదే ఆచరించాల్సి ఉంటుందని బదులి చ్చారు. ఇదే విషయమై సిద్ధరామయ్య కాంగ్రెస్ కార్యాలయంలో మాట్లాడుతూ తనపై ఎవరుపోట చేస్తారనే అంశం ఆలోచించాల్సినన అవసరం లేదని వారుణ స్థానం మాదేనని ఆయన అన్నారు.



## పోప్ ఫ్రాన్సిస్‌కు అస్వస్థత

### ఆస్పత్రిలో చేరిక

**రోమ్, మార్చి 30:** పోప్ ఫ్రాన్సిస్ అస్వస్థతో బుధవారం ఆస్పత్రిలో చేరారు. 86 యేళ్ల పోప్ శ్వాస సంబంధిత ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్నట్లు వాటికన్‌సిటీ వర్గాలు తెలిపాయి. ఆయన్ని రోమ్‌లోని జెమెల్లి ఆస్పత్రిలో చేర్చి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. కొన్నిరోజులపాటు ఆస్పత్రిలోనే ఉంటారని తెలిపారు. షెడ్యూల్ ప్రకారం గురువారం పోప్ నిర్వహించాల్సిన కార్యక్రమాలను రద్దు చేసినట్లు వాటికన్‌వర్గాలు తెలిపాయి. ఆయన శ్వాసకోశ వ్యాధితో బాధపడుతున్నప్పటికీ, కొవిడ్ 19 లక్షణాలు లేవని ఆ వర్గాలు పేర్కొన్నాయి. ఆయన త్వరగా కోలుకోవాలని పలువురు ప్రముఖులు సందేశాలు పంపారని ఆ వర్గాలు తెలిపాయి. పోప్ ఫ్రాన్సిస్ రోమ్‌లోని కేథలిక్ చర్చి బాధ్యతలు చేపట్టి ఇప్పటికి పదేళ్లు పూర్తయ్యాయి.

```
SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:30/03/23

DAY - SINGAM SERIES  Dr No:180
1st Prize Rs.100000/- 554523
2nd Prize Rs.7000/- 64819
3rd Prize Rs.3500/-
13836 17190 24838 29523 38632
51539 53205 67457 75511 79609
4th Prize Rs.200/-
0260 0456 5067 5349 6248 6962 7703
8606 8770 9996
5th Prize Rs.100/-
0719 1701 2209 2791 3041 3474 6360
6774 8306 9433
6th Prize Rs.50/-
0132 1669 3260 4264 5986 7472 8787
0185 1733 3275 4286 6062 7671 9085
0261 1774 3417 4343 6195 7820 9097
0516 1868 3473 4370 6212 7838 9449
0574 2063 3603 4413 6226 7878 9499
0588 2085 3616 4450 6334 7939 9648
0629 2158 3637 4557 6528 8037 9721
0943 2163 3650 4988 6561 8044 9889
1164 2330 3700 5167 6624 8142 9906
1239 2780 3766 5320 6663 8148 9972
1240 2807 3803 5369 6814 8184
1430 2880 3880 5500 6856 8191
1443 2950 4012 5682 7078 8296
1542 3035 4075 5728 7168 8600
1645 3056 4092 5943 7437 8647

DAY - KUIL SERIES  Dr No:180
1st Prize Rs.100000/- 237174
2nd Prize Rs.7000/- 14715
3rd Prize Rs.3500/-
02974 08394 11586 17463 17859
22074 22151 52295 71226 91108
4th Prize Rs.200/-
2148 2197 3103 3965 5624 6254 7656
8246 8508 9295
5th Prize Rs.100/-
2581 3496 3842 6369 7512 8225 8400
9110 9150 9707
6th Prize Rs.50/-
0130 1903 3109 4393 5542 7493 9191
0222 2018 3111 4489 5596 7563 9454
0380 2204 3168 4596 5856 7712 9480
0486 2245 3244 4641 6021 7719 9524
0608 2254 3353 4690 6059 7838 9618
0697 2370 3376 4723 6067 7856 9677
0829 2416 3555 4730 6103 8017 9713
0843 2489 3565 4843 6739 8054 9894
0936 2542 3644 4920 6937 8105 9954
0971 2665 3752 4994 6957 8206 9963
1014 2760 3926 5079 7051 8396
1049 2818 4173 5119 7079 8445
1403 2869 4234 5356 7244 8488
1744 2985 4336 5384 7403 8795
1779 3080 4349 5408 7421 9032
```

```
ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:30/03/23

DAY - ROSA SERIES  Dr No:180
1st Prize Rs.100000/- 894957
2nd Prize Rs.7000/- 48046
3rd Prize Rs.3500/-
12645 37934 47641 74627 76060
76598 84644 86046 89034 93780
4th Prize Rs.200/-
1073 4175 4333 5878 6197 6360 7847
7983 9667 9905
5th Prize Rs.100/-
0235 1551 1680 2355 2567 3404 4855
5827 6187 9486
6th Prize Rs.50/-
0076 1727 4213 5230 6482 7922 8958
0090 1831 4252 5251 6627 7941 9315
0561 1920 4254 5374 6707 8002 9328
0644 1956 4306 5587 6942 8148 9397
0706 2008 4396 5632 7063 8276 9409
0713 2394 4438 5659 7107 8281 9490
0821 2461 4592 5852 7161 8341 9572
0837 2558 4622 6035 7211 8431 9573
0989 2840 4673 6083 7229 8590 9589
1067 2897 4697 6127 7313 8696 9723
1134 3071 4714 6135 7314 8699
1169 3213 4765 6248 7380 8761
1259 3512 4802 6282 7573 8834
1313 3557 4859 6335 7577 8842
1357 4209 4958 6458 7908 8931

DAY - DEAR SERIES  Dr No:180
1st Prize Rs.100000/- 542363
2nd Prize Rs.7000/- 34674
3rd Prize Rs.3500/-
15576 18341 38412 39949 42970
43681 49981 56268 59351 93771
4th Prize Rs.200/-
3321 3959 4020 4155 5722 5747 7070
7633 7987 9705
5th Prize Rs.100/-
0461 1071 3063 4386 4507 6170 6306
6565 8440 8808
6th Prize Rs.50/-
0081 1163 2685 4189 6380 8426 9294
0157 1200 2853 4208 6439 8488 9407
0191 1294 2917 4530 7141 8491 9495
0215 1345 2972 4576 7340 8546 9576
0385 1450 3023 4607 7441 8554 9594
0387 1576 3065 4633 7461 8585 9597
0412 1743 3074 4803 7464 8722 9702
0546 1953 3309 4866 7507 8751 9751
0561 2168 3371 4972 7543 8773 9921
0599 2327 3449 5409 7735 8804 9964
0633 2385 3544 5502 8016 8865
0737 2414 3823 5550 8056 8998
0904 2519 3882 5820 8253 9102
1041 2620 4071 6039 8317 9136
1138 2641 4145 6266 8360 9233
```

```
THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:30/03/23

DAY - THANGAM SERIES  Dr No:180
1st Prize Rs.100000/- 155782
2nd Prize Rs.7000/- 32142
3rd Prize Rs.3500/-
10394 10795 15717 39854 48674
62530 78886 79580 80718 93655
4th Prize Rs.200/-
0824 1575 2113 3604 4312 4328 7079
8845 9175 9220
5th Prize Rs.100/-
2965 3259 4113 4192 4220 6092 7089
7262 7461 9985
6th Prize Rs.50/-
0110 1698 2745 4772 6388 7556 8890
0261 1771 2762 4912 6636 7974 8923
0344 1811 2881 5063 6693 8060 9184
0362 1868 3228 5202 6821 8102 9185
0756 1912 3229 5337 6983 8140 9186
0776 2120 3406 5395 7045 8202 9560
0777 2147 3543 5428 7108 8234 9593
1028 2197 3872 5483 7173 8249 9639
1035 2220 3955 5793 7244 8291 9921
1087 2302 3967 5924 7264 8402 9992
1099 2499 4334 6033 7298 8427
1455 2601 4501 6257 7392 8450
1546 2654 4526 6289 7432 8583
1610 2678 4650 6311 7452 8770
1662 2689 4657 6346 7476 8852

DAY - VAIRAM SERIES  Dr No:39
1st Prize Rs.50000/- 712946
2nd Prize Rs.7000/- 66418
3rd Prize Rs.3500/-
02346 03637 12300 38719 43961
49947 83278 92076 98188 98597
4th Prize Rs.200/-
0009 0263 1942 2458 4054 6613 7094
7853 7880 9325
5th Prize Rs.100/-
0698 1047 1801 2157 3361 5297 5942
6218 7298 9969
6th Prize Rs.50/-
0077 1558 3427 4686 6023 7611 9227
0222 1570 3428 4762 6227 7614 9233
0247 1640 3501 4774 6279 7695 9267
0336 1690 3517 4889 6356 7889 9460
0337 1789 3653 5008 6558 8100 9542
0613 1963 3763 5114 6767 8162 9554
0787 2018 3786 5123 6960 8238 9585
1069 2080 3806 5460 7110 8256 9769
1075 2184 3952 5566 7205 8409 9787
1101 2596 4032 5598 7217 8615 9844
1171 2658 4109 5692 7403 8873
1196 2798 4141 5803 7431 8964
1277 2870 4290 5829 7471 9044
1283 3149 4564 5877 7575 9163
1307 3194 4671 5924 7589 9174
```

```
NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:30/03/23

DAY - NALLANERAM SERIES  Dr No:180
1st Prize Rs.50000/- 854764
2nd Prize Rs.7000/- 11370
3rd Prize Rs.3500/-
06511 31724 35631 50243 55085
58926 59788 78989 80702 98467
4th Prize Rs.200/-
1275 4529 4879 5242 5254 6179 6603
6854 7499 9074
5th Prize Rs.100/-
0628 0765 0806 1215 2758 4634 5319
5482 6539 7970
6th Prize Rs.50/-
0041 1592 3377 5043 6643 7911 9366
0066 1740 3388 5185 6750 7913 9434
0256 1974 3466 5434 6752 7936 9494
0344 2058 3701 5441 6765 7948 9563
0470 2118 3770 5584 6831 8217 9565
0489 2201 4057 5609 6839 8218 9683
0501 2281 4069 5673 6848 8223 9786
0505 2331 4290 5721 6981 8315 9809
0521 2388 4581 5731 6999 8393 9822
0855 2815 4597 5908 7152 8909 9833
1002 2856 4607 5943 7261 9014
1226 2882 4834 6076 7302 9015
1341 3251 4843 6155 7407 9208
1350 3291 4896 6323 7744 9338
1573 3312 5040 6480 7886 9364

DAY - MANI SERIES  Dr No:39
1st Prize Rs.50000/- 442434
2nd Prize Rs.7000/- 11158
3rd Prize Rs.3500/-
17792 18814 41340 47497 62140
63412 79192 90786 94026 98687
4th Prize Rs.200/-
0325 0714 1761 3331 3543 4190 5847
7352 8475 9622
5th Prize Rs.100/-
0908 2778 4032 4906 5283 5480 5974
6952 7717 9661
6th Prize Rs.50/-
0037 1632 3411 4974 6211 7132 8920
0153 1935 3446 5028 6254 7344 9283
0159 2376 3492 5131 6319 7582 9322
0317 2390 3717 5170 6347 7588 9379
0425 2394 3783 5194 6390 7632 9468
0461 2607 3792 5220 6437 7831 9566
0622 2639 3818 5337 6517 7862 9576
0666 2660 4156 5390 6619 7978 9644
0889 2691 4393 5394 6676 8097 9719
0913 2748 4447 5419 6756 8318 9814
1068 2854 4567 5543 6768 8424
1069 2985 4765 5918 6975 8470
1396 2996 4814 6051 7015 8489
1553 3156 4860 6093 7091 8772
1566 3306 4873 6153 7116 8905
```

```
KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:30/03/23

DAY - KUMARAN SERIES  Dr No:180
1st Prize Rs.50000/- 249628
2nd Prize Rs.7000/- 52349
3rd Prize Rs.3500/-
08560 14789 45939 61151 63426
80585 88671 90785 90979 95943
4th Prize Rs.200/-
1461 1950 5183 5325 6247 6643 8280
8782 9436 9495
5th Prize Rs.100/-
0411 0498 0733 1619 1687 4734 6449
7838 8551 9506
6th Prize Rs.50/-
0006 1381 2727 4246 5563 7877 9483
0046 1389 2812 4287 5605 8058 9488
0060 1424 3084 4304 5965 8227 9629
0063 1428 3314 4358 6043 8334 9694
0296 1431 3412 4387 6393 8453 9695
0415 1433 3436 4413 6488 8537 9727
0470 1476 3736 4573 6715 8545 9845
0653 1621 3850 4612 6772 8718 9866
0777 1913 3924 4780 6848 8829 9892
0818 1921 3932 4813 6955 8838 9930
0925 1965 3945 4829 7327 8973
1049 2025 4005 4884 7548 8989
1130 2187 4013 5370 7692 9004
1228 2440 4068 5439 7792 9353
1327 2516 4139 5528 7865 9370

DAY - VISHNU SERIES  Dr No:180
1st Prize Rs.50000/- 132923
2nd Prize Rs.7000/- 48384
3rd Prize Rs.3500/-
01941 02441 25112 35589 36898
44179 47410 69267 74107 93668
4th Prize Rs.200/-
1589 2683 3285 6128 6446 7583 7937
7999 8665 9973
5th Prize Rs.100/-
2472 2971 3032 3039 3474 4566 6747
6899 7579 8766
6th Prize Rs.50/-
0272 2176 3530 4510 6285 7278 9340
0495 2219 3542 4584 6340 7569 9419
0541 2235 3579 4611 6357 7789 9535
0544 2340 3602 4885 6427 7860 9641
0732 2438 3754 5041 6506 8106 9642
1098 2490 3771 5306 6656 8193 9696
1200 2500 3917 5317 6681 8236 9739
1313 2536 3956 5408 6725 8611 9795
1433 2600 4079 5645 6787 8916 9859
1789 2803 4164 5700 6830 8956 9942
2052 2838 4197 5844 6839 9010
2122 3292 4209 5993 6869 9025
2144 3316 4338 6051 6916 9026
2157 3321 4455 6203 6926 9045
2175 3326 4505 6269 7253 9245
```

```
SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:30/03/23

SWARNALAXMI SERIES  Dr No:180
1st Prize Rs.50000/- 564867
2nd Prize Rs.7000/- 24785
3rd Prize Rs.3500/-
14756 23498 35872 46931 53706
68974 74564 84368 84714 96432
4th Prize Rs.200/-
0476 1732 3031 4378 5401 5518 5922
6440 8341 9222
5th Prize Rs.100/-
0267 0847 1290 2303 3075 3138 3720
6411 7371 8153
6th Prize Rs.50/-
0112 1312 2723 3820 5161 6927 8976
0157 1369 2796 3826 5296 6970 8979
0290 1576 2838 3860 5671 7088 8997
0391 1595 2848 3924 5873 7100 9207
0430 1607 2948 4137 5925 7255 9279
0496 1938 3107 4233 6215 7269 9582
0658 2114 3147 4249 6247 7808 9704
0678 2118 3207 4345 6280 7831 9747
0697 2225 3278 4484 6295 8150 9800
0762 2371 3532 4565 6460 8286 9917
0815 2399 3556 4717 6508 8324
0867 2521 3612 4921 6672 8454
1000 2543 3719 4955 6811 8459
1017 2702 3762 4999 6826 8706
1166 2707 3765 5142 6862 8835

DAY - LION SERIES  Dr No:39
1st Prize Rs.50000/- 396485
2nd Prize Rs.7000/- 94635
3rd Prize Rs.3500/-
13666 18894 22575 27570 34671
47234 57843 62347 78456 96342
4th Prize Rs.200/-
0027 0740 1451 1492 1643 3260 3562
4361 8970 9667
5th Prize Rs.100/-
0073 0572 2374 4468 4470 6882 7977
8168 8263 8871
6th Prize Rs.50/-
0004 0966 2560 4201 5250 6393 8214
0043 1093 2624 4256 5409 6517 8355
0065 1113 2842 4303 5482 6856 8805
0098 1346 2968 4344 5512 7152 8897
0141 1424 3167 4356 5563 7153 8929
0165 1762 3193 4373 5659 7230 9558
0202 2081 3344 4557 5772 7348 9711
0215 2135 3541 4622 5818 7358 9851
0401 2179 3638 4766 5966 7540 9868
0417 2195 3876 4914 5991 7553 9903
0433 2230 3877 4936 6001 7625
0440 2333 3890 4983 6147 7677
0784 2382 3913 5005 6229 8110
0798 2502 4082 5161 6250 8152
0877 2515 4105 5186 6273 8195
```

## 'అనంత'లో భారీగా భూ స్కాం!

>>లుగా పేరు మార్చారు. ఆయనకు 1996లో పట్టా ఇచ్చినట్టు డిఫారం తయారు చేసి అసైన్డ్ చేశారు. ఆయన మాజీ సైనికుడు అని ఎక్కడా కనబరచలేదు. సైనిక సంక్షేమ శాఖ నుంచి ఆయనకు భూమి కేటాయించమని లేఖ ఇవ్వలేదు. కలెక్టర్ అనుమతి ఇచ్చింది లేదు. ఈ భూమిని 2014లో మహేంద్రరెడ్డి అనే వ్యక్తిరిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. పూర్తిస్థాయిలో డాక్యుమెంట్లు లేకపోవడంతో పెండింగ్ రిజిస్టర్ చేశారు. పరిటాల సునీత మంత్రిగా ఉన్నప్పుడు కోన శశిధర్ కలెక్టర్‌గా ఉన్నప్పుడు 22 ఏ నుంచి ఈ భూమిని తొలిగించారు. కలెక్టర్ సొంతనిర్ణయమైనా తీసుకుని ఉండాలి లేదంటే పరిటాల సునీత చెప్పి చేయించి ఉండాలి. కంతా శ్రీనివాసులు అనేవ్యక్తి భూ కబ్జా దారుడు. ఈ విషయాన్ని ఒక పత్రికా ప్రచురించింది. అతను సాక్షిగా సంతకం చేశారు. ఒక దంగ సాక్షి సంతకం చేస్తే మరో దొంగ రిజిస్టర్ చేస్తే ఇంకో దంగ దాన్ని కొనుగోలు చేశారు. కొడిమి గుట్ట కింద 40 ఎకరాల ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. భూ కబ్జా దారులపై ఆరోపణలు చేస్తూ గతంలోనే నేను ప్రెస్ మీట్‌లు పెట్టి మరీ చెప్పాను. ఆ తర్వాత ఎంతో కొంత స్పందించిన రెవెన్యూ అధికారులు కొన్ని భూములను ఆన్‌లైన్ నుంచి తొలగించారు. కొన్ని భూములను రెడ్ మార్క్‌లో ఉంచారు. కొన్ని భూములను రిజంషన్ చేశారు. అనంతపురం చుట్టూ ఉన్న భూ కబ్జాదారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, రెవెన్యూ సిబ్బందిపై నేను చేస్తున్న ఆరోపణలపై ప్రజలు కూడా స్పందించాలి. మాజీ సైనికుల పేరుతో ప్రభుత్వ భూములను కబ్జాలు చేసి అమ్ముకుంటున్నారు. 2014-2019 మధ్య ఆన్‌లైన్‌లో ఎక్కించారు. 2004-2009 మధ్యనే ఎంఆర్‌ఓ కార్యాలయంలో రికార్డుల్లో ఎక్కడ ఖాళీ ఉంటే అక్కడ ల్యాండ్ అసైన్డ్ ఫర్ ఎక్స్ మిల్ట్రీ అని ఎంట్రీ చేశారు. 2012 నుంచి ఆన్‌లైన్ విధానం వచ్చినప్పుడు వెబ్ ల్యాండ్‌లో ఈ ఫేక్ మిల్ట్రీ పట్టాల వివరాలు ఎందుకు ఎక్కించ లేదు. 2014 నుంచి 2018 వరకు ఆన్‌లైన్‌లో ఎక్కించారు. పరిటాల సునీత హయాంలో జరిగిన అతిపెద్ద భూ కుంభకోణం అనంతపురం రూరల్ మండల పరిధిలో ఫేక్ మిల్ట్రీ పట్టాలు, చాలా మంది టిడిపి నాయకుల వద్ద సీళ్లు ఉన్నాయి. అన్వర్ హుస్సేన్ లాంటి అధికారుల సంతకాలను చాలా మంది చేస్తారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానిక నాయకులకు కమీషన్లు ఇచ్చేసి ఫేక్ డాక్యుమెంట్లు తయారు చేశారు. 5 ఎకరాల డాక్యుమెంట్‌కు 25 లక్షల వరకు అమ్మకాలు చేశారు. స్కామ్‌ల ద్వారా భూములు పొందిన వారి వివరాలను సేకరించి వారిని పిలిపించిన అప్పటి మంత్రి పరిటాల సునీత కోట్లాది రూపాయలు దండుకున్నారు. కాబట్టే ఈ విషయంలో ఆమె నోరు విప్పవడం లేదు అని ఎమ్మెల్యే ఆరోపించారు.

## సిట్టింగ్ సీట్లకు ఎసరు.. నేతల్లో గుబులు?

>> చన చేస్తున్నారు. ఉన్నపలంగా కొత్తవారిని తీసుకుంటే రాబోయే రోజుల్లో ఏర్పడే పరిణామాలు క్షేత్రస్థాయి కార్యకర్తల పరిస్థితిని గుర్తించి వారి అభిప్రాయాలు తీసుకున్న తర్వాతే కొత్తవారిని పార్టీలోకి ఆహ్వానిస్తారని టిడిపి నేతలు చెబుతున్నారు. 10 స్థానాల్లో ఇన్‌చార్జిలు ఉన్నా ఆనం పార్టీలోకి వస్తే ఆయన కోరిన చోట టికెట్టు ఇవ్వాల్సి ఉంటుంది.నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి సోదరుడు ఈ పాటికే టిడిపిలో చేరిపోయారు. ఇక కోటంరెడ్డి అధికారకంగా తీర్థం పుచ్చుకోవాల్సి ఉంది.ఈ లోగా ఆయా నియోజకవర్గ పరిస్థితులను గమనించి సమాచారం సేకరించాలని రాష్ట్ర నాయకత్వం జిల్లా నాయకత్వానికి సూచించింది.ఇందులో భాగంగా అధినేత చంద్రబాబునాయుడు ఏప్రిల్ మొదటి వారంలో నెల్లూరు రానున్నారు. జోనల్ సమావేశాలు నిర్వహించి రానున్న సార్వత్రిక ఎన్నికల కోసం పార్టీ బలగాన్ని సిద్ధం చేయనున్నారు. ఆ తదుపరే కొత్తవారికి చోటు కల్పించవచ్చునని పేర్కొన్నారు.పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 నియోజకవర్గాల్లో అధికార పార్టీకి ధీటైన అభ్యర్థులను నిలబెట్టడానికి ఆనం రామానారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిల టిడిపిలో చేరిక కొంత బలాన్ని ఇస్తుందని భావిస్తున్నారు. అయితే సామాజిక సమీకరణలో భాగంగా ఒక బిసి, ఒక కమ్మ, ఒక మహిళలుచోటు కల్పించడంతో రెడ్డి సామాజక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలని అదిష్టానం యోచిస్తోంది. ఇది ఇలా ఉంటే అధికార వైఎస్సార్సీలో ఏర్పడిన ప్రతిష్టంబన ఇంకా కొనసాగుతూ ఉంది. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో అధికార పార్టీ గత ఎన్నికల్లో 10సీట్లు సాధించింది. వీరిలో ముగ్గురిపై బహిష్కరణ వేటు పడినది విధితమే. ఈ అనిశ్చితిని తొలగించేందుకు వైఎస్సార్సీ పెద్దలు దిద్దుబాటు చర్యలు చేపట్టారు. వెంకటగిరిలో ఆనం స్థానంలో రామ్‌కుమార్‌రెడ్డిని నియమించడం జరిగింది.ఆయనే ఎన్నికల్లో పోటీ చేస్తారని వైఎస్సార్సీ వర్గాలు పేర్కొంటున్నాయి.ఇక నెల్లూరు రూరల్‌లో కోటంరెడ్డి స్థానంలో ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పజెప్పారు. ఆయన పూర్తిస్థాయిలో నియోజక వర్గంలో ఇప్పటివరకు తిరగలేదు.రానున్న రోజుల్లో పూర్తిగా దృష్టి పెట్టి కోటంరెడ్డిపై కాలుదువ్వేందుకు రంగం సిద్ధం చేసినట్లు చెబుతున్నారు.ఉదయగిరిలో మాత్రం ఇంకా అనిశ్చితి ఏర్పడి ఉంది. అక్కడి ఎవ్వరినీ మేకపాటి స్థానంలో నియమించలేదు. ఇద్దరు,ముగ్గురు పేర్లను అదిష్టానం పరిశీలిస్తోంది. అలాగే మేకపాటి రాజమోహన్‌రెడ్డికుటుంబానికి చెందిన మరొకరిని రంగంలోకి దించాలని యోచించారు. ఈలోగా కావలి మాజీ శాసనసభ్యుడు వంటేరు వేణుగోపాల్‌రెడ్డి కూడా పావులు కదుపుతున్నారు. వీరితో పాటు మరికొందరి పేర్లు పరిశీలనలోకి తీసుకున్నారు.వారం రోజుల్లో ఇన్‌చార్జి బాధ్యతలు అప్పజెపుతారని ప్రచారం సాగుతోంది.నెల్లూరు జిల్లాలో రాజకీయ పర్యవేక్షణ కోసం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బాలినేని శ్రీనివాస్‌రెడ్డి, మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి మంతనాలు జరుపుతున్నారు. అఘాదాన్ని పూడ్చి రాబోయే ఎన్నికలకు సిద్ధం కావాలనే లక్ష్యంతో దిద్దుబాటు చర్యలు చేపట్టారు .ఏకంగా సజ్జల రామకృష్ణారెడ్డి ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 10 నియోజకవర్గాలతోపాటు కొత్తగా నెల్లూరులో విలీనమైన కందుకూరు ఎమ్మెల్యేలతో ఆయన సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. పార్లమెంట్ పరిధిలోని 7స్థానాల్లో 4చోట్ల కొత్తవారిని బరిలో దించాలనే ఆలోచన వైఎస్సార్సీ అధినేత ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఇప్పటిదాకా ఒకరిద్దరు ఎమ్మెల్యేలు అసంతృప్తిగా ఉన్నవారిని గుర్తించి వారిని పిలిపించి మాట్లాడటంతో కొన్ని నియోజకవర్గాల్లో రాజకీయ సమస్య తొలగిపోయినట్లు వైఎస్సార్సీ నేతలు పేర్కొంటున్నారు.రెండు ప్రధాన పార్టీలలో రాబోయే ఎన్నికలు కొత్త ముఖాలు బరిలోదిగనున్నాయనేది జిల్లా నేతలు అడపాదడపా సంభాషించుకోవడం గమనార్హం.

## వారం - వర్జ్యం

**31-3-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తి రేవతి
దశమి రా.01-45; పుష్యమి రా.01-55
వర్జ్యం ఉ.08-11 ల 09-57
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** రుణాలు చేస్తారు. కుటుంబంలో మనస్పర్థలకు అవకాశాలున్నాయి.

**వృషభం:** వ్యాపారులకు లాభాలుంటాయి. ఉద్యోగులకు ప్రశంసలు లభిస్తాయి.

**మిథునం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. ఆర్థికంగా బాగుంటుంది.

**కర్కాటకం:** సామాన్యంగా ఉంటుంది. మానసిక శ్రమకు లోనవుతారు.

**సింహం:** ఉద్యోగులకు శుభ యోగం. ప్రశాంతంగా గడుస్తుంది.

**కన్య:** భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది. చర్చలు ఫలిస్తాయి.

**తుల:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ముఖ్యమైన పనులు పూర్తవుతాయి.

**వృశ్చికం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. ముఖ్యమైన నిర్ణయం అమలు.

**ధనుస్సు:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి.

**మకరం:** ధన ప్రాప్తి. ప్రయత్నాలు ఫలిస్తాయి. వాహన యోగం.

**కుంభం:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి బాగుంటుంది.ఆరోగ్య సమస్యలుంటాయి.

**మీనం:** ఆకస్మిక సంఘటనలు జరిగే ఆస్కారం. వృథా ఖర్చులుంటాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# కన్నుల పండువగా సీతారాముల కల్యాణం

## విశేష సంఖ్యలో హాజరైన భక్తజనం



సీతారాముల కళ్యాణోత్సవం దృశ్యం

**శ్రీకాళహస్తి,మార్చి 30 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న పట్టాభిరామ మందిరంలో శ్రీరామనవమి సందర్భంగా గురువారం 'సీతారాముల కళ్యాణం' అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఏర్పాట్లును ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇఓ వి.కె.సాగర్‌బాబులు మూడు రోజుల పాటు వ్యక్తిగతంగా పర్యవేక్షించారు.ఆలయానికి అనుబంధంగా నెహ్రూవీధిలో నూతనంగా నిర్మించిన పట్టాభిరామాలయ ఆలయ ఆవరణలో చక్కగా చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. విశేషంగా ప్రచారం నిర్వహించారు. స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి తనయ బియ్యపు పవిత్రరెడ్డి హాజరై సంకల్పం చేసుకున్నారు. ట్రస్టుబోర్డు చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, సభ్యులు,భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు.

**ప్రత్యేక వేదిక ఏర్పాటు:**

ఈ ఏడాది సీతారాముల కళ్యాణోత్సవాల్ని కన్నుల విందుగా వీక్షించుటకు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులతో కలసి సమీక్షించారు. అయితే పట్టణంలో ఇది ప్రధాన రహదారి కావటంతో పోలీసు అధికారులతో చర్చించారు. బుధవారం రాత్రి నుంచి ట్రాఫిక్‌ను తరలించారు. సిఐ అంజూయాదవ్ ఆదేశాలతో ట్రాఫిక్ ఇన్‌చార్జి రియాజ్‌బాషా చర్యలు తీసుకున్నారు. దాంతో ఆలయం ఎదుట ప్రత్యేక కళ్యాణవేదికను ఏర్పాటు చేసారు. భక్తులు కూర్చొటానికి ప్రత్యేకంగా కుర్చిలు ఏర్పాటు చేసారు. వేలాది మంది కూర్చొటానికి వేదికను ఏర్పాట్లు చేపట్టారు. జనం మెచ్చేరీతిలో 'సీతారాముల కల్యాణాన్ని' వైభవంగా నిర్వహించారు. దూరంగా కూర్చొన్న జనం వీక్షించుటకు ప్రత్యేక టివిలు ఏర్పాటు చేసారు. నెహ్రూవీధి అంతా మామిడి తోరణాలు, అరటిచెట్లతో కళ్యాణ శోభను కల్పించారు.

**ఎండలైనా లెక్క చేయక**

ఎండలు మండుతుండగా హాజరైన భక్తులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చలువ పందిళ్లతో పాటు మంచినీటి సదుపాయం, గాలివీచేలా ఫ్యాన్లు ఏర్పాటు చేశారు. ఆలయానికి వచ్చే దారిలో చక్కటి ఏర్పాట్లు చేశారు. కల్యాణ వేదికను చక్కగా అలంకరించారు.సంప్రదాయాల్ని ఉట్టిపడేటట్లు రూపకల్పనచేశారు. వేదపండితులు వేద మంత్రాల్ని పఠిస్తుండగా ప్రత్యేక వ్యాఖ్యాత సీతారాముల కళ్యాణానికి సంబంధించి భక్తులకు వివరిస్తుండగా భక్తులు తన్మయత్వంలో మునిగిపోయారు. సంప్రదాయ పద్ధతిలో వివాహాల తంతును నేటి తరం కూడా చూశారు. మేళతాళాలు మంగళవాయిద్యాల నడుమ మద్యాహ్నం 12గంటల సమయంలో అభిజిత్ ముహూర్తంలో స్వామిఅమ్మవార్ల కళ్యాణోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. అనంతరం వేదమంత్రోచ్చారణల మద్య నూతన వధూవరులుగా ఉన్న సీతారాములపై ముత్యాల తలంబ్రాలు పోస్తూ వేడుకగా నిర్వహించారు. రెండేళ్ల తరువాత భక్తుల భాగస్వామ్యంతో నిర్వహించిన ఉత్సవాలకు భక్తులు అధికసంఖ్యలో హాజరై స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. కళ్యాణ వేదికపై ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులుదంపతులు, ఇఓ వికె సాగర్‌బాబు దంపతులు ఆశీనులు కాగా సంప్రదాయబద్ధంగా జరిగిన వివాహానికి విశేషంగా భక్తులుహాజరయ్యారు. అనంతరం స్వామి అమ్మవార్ల తలంబ్రాలు, తీర్థ ప్రసాదాలు భక్తులకు వితరణ గావించారు. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ అనుబంధ ఆలయాల్లో జరిగే ఉత్సవాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. కల్యాణోత్సవానికి విచ్చేసిన భక్తులకు పసుపుకుంకుమ, పసుపుదారాలను అందించడంతో పాటు తీర్థప్రసాదాలను అందించారు.శ్రీకాళహస్తి అభివీద్ది చెందుతున్న ప్రాంతం అని ఇక్కడ ఆలయం పరిపాలనతో ముడిపడి ఉందన్నారు. పట్టణం అభివృద్ధి ఓ వైపు కాగా ఆలయం స్పందన ఎంతో ఉండాల్సి ఉందన్నారు. ప్రతిఉత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి సభ్యులు బుల్లెట్ జయశ్యాం, మున్నారాయల్,సుమతి, రమాప్రభ, లక్ష్మీ హాజరయ్యారు. ఏరాట్లను ఇఓ వికె సాగర్‌బాబు పర్యవేక్షణలో ఎసి మల్లికార్జున్ ప్రసాద్, ఎఇఓ సతీష్‌మాలిక్, లోకేష్‌రెడ్డి, లక్ష్మయ్య, ఆలయ ప్రధానార్చకులు శ్రీనివాసశర్మ పలువురు ఆలయాధికారులు పాల్గొన్నారు.



## హనుమంతవాహనంపై సీతారాములు

**తిరుమల,మార్చి 30ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీరామనవమిపర్వదినాన చేతిలో ధనస్సు,బాణం ధరించి సీతాలక్ష్మణసమేత శ్రీరామచంద్రమూర్తి అలంకారంలో ఉత్సవమూర్తులు భక్తులకు దర్శనమిచ్చారు.దశావతారాల్లో శ్రీరామ అవతారం ఒకటి. కలియుగవైకుంఠం ఏడుకొండల్లో కొలువైన కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధిలో సీతాలక్ష్మణ ఆంజనేయసమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లు ఉన్నారు. గురువారం శ్రీరామనవమి పురస్కరించుకుని సాయంత్రం నిత్య కైంకర్యాలు ముగించుకుని వాహనమండపంవద్ద హనుమంత వాహనంపై సీతారామచంద్రమూర్తి కొలువుదీరారు.ఇక్కడ ఆలయ అర్చకులు వేద మంత్రాలతో కర్పూరహారతులిచ్చారు. వాహన మండపం వద్దనుంచి గోవిందనామాలు, శ్రీరామ నామస్మరణలతో స్వామివారు మాఢవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షించారు.తనకు అత్యంత ప్రియుడైన హనుమంతుడు భగవత్‌భక్తులలో అగ్రగణ్యుడు. రామాయణంలో మారుతిస్థానం అద్వితీయం. హనుమంతుడు చిరంజీవి. ఆంజనేయుడు తనను సేవించే భక్తులకు ఆయురారోగ్యాలు, అష్టయిశ్వర్యాలు ప్రసాదిస్తున్నాడు. హనుమంతుని స్మరిస్తే బుద్ధి, బలము, యశస్సు, ధైర్యము, నిర్భయత్వం, ఆరోగ్యం, అజాఢ్యం, వక్తృత్వం లభిస్తాయి.ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, సిఇ నాగేశ్వరరావు, డిప్యూటీ ఇఓ హరీంధ్రనాథ్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు

### నేటి అర్ధరాత్రి దాటాక కాలినడక భక్తులకు

## దివ్యదర్శనం టోకెన్లు

### రోజుకు 15వేలు జారీకి సిద్ధం



**తిరుమల,మార్చి 30ప్రభాతవార్తప్రతినిధి:** దాదాపు మూడుసంవత్సరాల తరువాత తిరిగి పునరుద్ధరించిన కాలినడక భక్తులకు దివ్యదర్శనమ్ టోకెన్లు జారీని శనివారం ఉదయం నుంచి టిటిడి చేపడుతోంది. ఇందుకు అలిపిరి మెట్లమార్గంలో, శ్రీవారిమెట్లు మార్గంలో ప్రత్యేక కౌంటర్లు సిద్ధం చేశారు. ఈ మార్గాల్లో నడచికొండకు చేరుకునే భక్తులకు ఎలాంటి దర్శన టిక్కెట్లు, ఎస్ఎస్‌డి టోకెన్లు లేకుంటేనే దివ్యదర్శనమ్ టోకెన్లు జారీచేస్తారు. ప్రయోగాత్మకంగా శనివారం నుంచి అమలవుతున్న ఈ టోకెన్లు రోజువారీగా 15వేలమంది భక్తులు అందుకునే వెసలుబాటు టిటిడి కల్పించింది. వెంకన్న భక్తులు తమ మొక్కుతీర్చుకునేందుకు తిరుపతి నుంచి అలిపిరి మెట్లమార్గంలోగానీ, చంద్రగిరి శ్రీవారిమెట్టుమార్గంలో కాలినడకన ఏడుకొండలకు చేరుకోవడం జరుగుతుంది. కాలినడకన కొండకు వస్తే త్వరగా, సాఫీగా సంతృప్తికర వెంకన్న దర్శనమ్ కల్పించేందుకు "దివ్యదర్శనం"టోకెన్లు జారీని ఏప్రిల్ 1వతేదీ శనివారం వేకువజాము నుంచి మంజూరుచేయనున్నారు. అలిపిరి మెట్ల మార్గంలో రోజుకు 10వేల దివ్యదర్శనమ్ టోకెన్లు, శ్రీవారిమెట్లమార్గంలో రోజుకు 5వేల టోకెన్లు ఇస్తారు. ఆధార్‌కార్డు ఆధారంగా జారీచేసే టిక్కెట్లు, టోకెన్లను సామాన్యభక్తులు అందుకుని ఇష్టదైవమ్ దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేశారు. ఈ టోకెన్లపై భక్తులకు స్వామివారి దర్శనానంతరమ్ ఒక ఉచిత లడ్డూ అందుకునే వెసలుబాటు కలుగుతుంది.

### తండ్రి, ఇద్దరు కుమారులు

## ఆత్మహత్య

### కుటుంబ కలహాలే కారణమంటున్న స్థానికులు, పోలీసులు

**బుక్కరాయసముద్రం మార్చి 30 ప్రభాతవార్త:** చిన్నవయుసు అభంశుభం తెలియని చిన్నారు తోటి పిల్లలతో అల్లారు ముద్దుగా ఆడుకొనే వయసు అమ్మ పిలిచినా వెల్తుతారు,తండ్రి పిలిచినా ఎక్కడికి అని ఎదురు ప్రశ్న వేయరు తండ్రితో బయటకు పోతే సినిమాకో,సికార్లకో,ఫంక్షన్లకో,బందువుల ఇండ్లకోని పిల్లలు ముచ్చట పడుతారు.అవి ఏమి జరగలేదు, పిల్లల ఆలానా పాలనా చూసుకోవాల్సిన తల్లిదండ్రులు భార్యభర్తల మద్య కుటుంబ కళహాలు ఏర్పటి పిల్లలను బలిగొన్నారు. వివరాల్లోకెత్తే తండ్రి ఇద్దరు కుమారులు బుక్కరాయ సముద్రం చెరువులో దూకి ఆత్మహత్యచేసుకున్న సంఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి అనంతపురం నగరంలోని రంగస్వామినగర్‌కు చెందిన మహమ్మద్‌రఫీ (35),కుమారులు ఇమ్రాన్ (9), సోహైల్ (6) భార్య బానుతో గొడవపడి 28వతేది ఇంటినుండి బయలకు వెళ్లిపోయారు. అదేరోజు అనంతపురంలోని త్రిటౌవున్ పోలీస్టేషన్‌ల్లో మిసింగ్‌కేసు కింద నమోదుచేసుకొని దర్యాప్తు చేపట్టారు.గురువారం బుక్కరాయ సముద్రం చెరువులో 3 మృతదేహలు పడిఉన్నాయని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను బయటకు తీసి పరిశీలించగ త్రిటౌవున్ సిఐ కత్తి శ్రీనివాసలకు సమాచారం ఇవ్వడంతో వారు సంఘటన స్థలానికి చేరుకొని మిసింగ్ అయిన వివరాల ప్రకారం పోలీసులకు గుర్తించి బందువులకు సమాచారం అందించి మృతదేహాలను పోస్టుమార్డర్ నిమిత్తం అనంతపురం జనరల్‌ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసునమోదుచేసుకొని దర్యాప్తుచేస్తున్నారు.

## ఏజెన్సీ బంద్‌కు జెఎసి పిలుపు

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త:** బోయ, వాల్మీకి సామాజికవర్గాలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి అసెంబ్లీలో తీర్మానం చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 31వ తేది రాష్ట్ర వ్యాప్తంగా ఏజెన్సీ బంద్‌కు జాయింట్ యాక్షన్ కమిటి పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా బుట్టాయగూడెంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొడియం శ్రీనివాసరావు మాట్లాడుతూ అభివృద్ధి చెందిన బోయ, వాల్మీకి సామాజికవర్గాలను ఎస్టీ జాబితాలో కలపాలని అసెంబ్లీలో తీర్మానించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. శుక్రవారం జరిగే బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్టీ ప్రజాప్రజానిధులు, ప్రజలకు పిలుపునిచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురు దుర్మరణం

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త:**మోటారు సైకిల్‌పై వెళ్తున్న ముగ్గురిని లారీ ఢీకొన్న ప్రమాదంలో ఇరువురు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉన్న సంఘటన ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం - వేగవరం రహదారిలో గురువారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో తూర్పుగోదావరి జిల్లా గోపవరం గ్రామానికి చెందిన నక్కా రవి (30), అతని మేనల్లుడు వేల్పూరి బెంజిమెన్ (12) మృతి చెందగా, రవి భార్య ఉషారాణి తీవ్రగాయాలతో ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. గోపవరం నుంచి ఖమ్మం జిల్లా సత్తుపల్లికి మోటారు సైకిల్‌పై వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ పరారీలో ఉన్నాడు. సంఘటనాస్థలాన్ని జంగారెడ్డిగూడెం సీఐ బాలసురేష్, ఎస్సై సాగర్‌బాబు సందర్శించి, దర్యాప్తు చేస్తున్నారు.

# వెంకన్న కొలువులో శ్రీరామనవమి ఆస్థానం

### ఉదయం ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం



**తిరుమల,మార్చి 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండపై కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామే త్రేతాయుగంలో శ్రీరామచంద్రమూర్తి అవతారమని పురాణాల్లో పేర్కొనబడినట్లు శ్రీరామనవమి ఆస్థానం గురువారం రాత్రి శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆనందనిలయంలోని బంగారువాకిలిలో రాత్రి 9గంటల నుంచి 10గంటలవరకు శ్రీరామనవమి ఆస్థానం జరిపించారు. సీతాలక్ష్మణ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లను కొలువుదీర్చి ఇక్కడ ఆగమోక్తంగా కైంకర్యాలు, నివేదనలుజరిగాయి. ఆలయ అర్చకులు, టిటిడి అధికారులు పాల్గొన్నారు.

శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకుని గురువారం ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు రంగనాయకుల మండపంలో సీతాలక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు పాలు,పెరుగు,తేనె, కొబ్బరినీళ్ళ, పసుపు,చందనంతో వేదమంత్రోచ్చరణలతో స్నపన తిరుమంజనం జరిపించారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఛైర్మన్ సతీమణి స్వర్ణలతరెడ్డి, డిప్యూటీ ఇఓ పి.హరీంధ్రనాథ్, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు పాల్గొన్నారు. గురువారం సాయంత్రం సహస్రదీపాలంకరణసేవ రద్దయ్యింది.

**నేడు శ్రీరామ పట్టాభిషేకం:**

శ్రీరామనవమి ఆస్థానం మరుసటిరోజు పట్టాభిషేకం చేయడం పరిపాటి. శుక్రవారం సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత బంగారువాకిలిలో ఉత్సవమూర్తులను కొలువుదీర్చి రాత్రి 8గంటల నుంచి 9గంటల వరకు ఆలయ అర్చకులు శ్రీరామపట్టాభిషేక మహోత్సవం నిర్వహిస్తారు.

# శ్రీరామనవమి వేడుకల్లో అపశ్రుతి

## తారాజువ్వ పడి పందిరి పూర్తిగా దగ్ధం



**తణుకు (దువ్వ), మార్చి 30, ప్రభాతవార్త :** పశ్చిమగోదావరి జిల్లా తణుకు మండలం దువ్వలో శ్రీరామనవమి వేడుకల్లో అపశ్రుతి చోటుచేసుకుంది. దువ్వ వేణుగోపాల స్వామి ఆలయంలో గురువారం శ్రీరామనవమి వేడుకల సమయంలో తారాజువ్వ ఆలయ పందిరిపై పడింది. దీనితో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. పందిరి పూర్తిగా దగ్ధం అయ్యింది. కల్యాణవేడుకలకు పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. మంటల ఉధృతిని గ్రహించిన భక్తులు బయటకు పరుగులు తీయడంతో ప్రాణనష్టం సంభంవించ లేదు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీరామనవమి వేడుకల సందర్భంగా దువ్వలోని వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎండవేడిమి తగల కుండా చలవ పందిళ్లు నిర్మించారు. వేడుకలు జరుగుతుండగా ఉత్సవాల నిర్వాహకులు బాణాసంచను కాల్చారు. దీనితో ఒక తారాజువ్వ వచ్చి పందిరిపై పడింది. ఎండతీవ్రత అధికంగా ఉండటంతో వెంటనే పందిరి మంటల బారిన పడింది. ఒక్కసారిగా ఎగిసిపడిన మంటలతో పందిరి పూర్తిగా దగ్ధం అయ్యింది. ప్రమాదం జరిగిన వెంటనే ఆలయంలోని భక్తులు భయంతో బయటకు పరుగులు తీసారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాకపోవడంతో నిర్వాహకులు ఊపిరి పీల్చు కున్నారు. ప్రతిసంవత్సరం బాణాసంచం కాల్చడం ఇక్కడ అనవాయితీగా వస్తోందని, గతంలో ఎన్నడూ ఇలా జరగలేదని స్థానికులు, భక్తులు చెబుతున్నారు.

# భక్తి శ్రద్ధలతో ఉపవాసదీక్షలు: ప్రారంభమైన రంజాన్



**శ్రీకాళహస్తి,మార్చి 30 ప్రభాతవార్త:** ముస్లింలు పవిత్రంగా ఆచరించే రంజాన్ మాసం ప్రారంభమైంది. పగలంతా ఉపవాసదీక్షలు పాటించి సాయంత్రం మసీదుల్లో ఉపవాసదీక్షలు విరమించారు. రంజాన్ మాసంలో ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు భక్తి శ్రద్ధలతో తరావీహ్‌నమాజులు ఆచరించటం,అలాగే 30రోజులు ఉపవాస దీక్షలు ఆచరిస్తారు. రెండు సంవత్సరాల పాటు కోవిడ్ నిబంధనలతో మొక్కుబడిగా నిర్వహించిన తరువాత మసీదులు ఈ ఏడాది కళకళ లాడుతున్నాయి. రెండు సంవత్సరాలు 'కరోనా కట్టడితో' మసీదుల్లో ప్రార్థనలకు పరిమితంగా అనుతించే వారు.దాంతో రంజాన్ మాసంలో కళకళ లాడాల్సిన మసీదులు వెలవెల బోయేవి. శ్రీకాళహస్తిలోని 15 మసీదుల్లో ప్రతి రోజూ రాత్రి తరావీహ్‌నమాజులను ఆచరిస్తున్నారు. భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు పాటించి సాయంత్రం మసీదుల్లో ప్రార్థనలతో విరమిస్తున్నారు. 30రోజుల పాటు ఉపవాస దీక్షలు,తరావీహ్ నమాజులు ఆచరిస్తారు. దివ్యఖురాఆన్‌లోని సూరా 2-183లో ఇలా పేర్కొనబడింది.విశ్వాసం కల్గిన మానవులారా! పూర్వ ప్రవక్తల అనుయాయులకు ఏ విధంగా ఉపవాస దీక్షలు విధిగా విధించబడ్డాయో అలాగే ప్రస్తుతం ఉపవాసాలు విధిగా పాటించాలని నిర్ణయించినట్లు దీని వల్ల భయభక్తులు కల్గుతాయి. ఇంతటి చారిత్రక ప్రాధాన్యత సామాజిక భావం కల్గినటువంటి ఉపవాసాల ముఖ్యోద్దేశ్యాల్ని, లక్ష్యాల్ని అల్లాహ్ స్పష్టంగా విశదీకరించారు.నైతిక మానవీయ విలువల్ని బాధ్యతా భావాన్ని పెంపొందించుటకే వీటిని ఫరజ్‌గా ఆదేశించారు. ఉపవాస దీక్షల్ని పాటించే వారు కొన్ని నియమ నిబంధల్ని ఆచరించాల్సి ఉంటుంది. దినమంతా ఉపవాస దీక్ష ఆచరించే వారు అబద్ధమాడరాదు.ఇతరుల్ని దూషించరాదు. ఇతరుల గురించి చెడుగా మాట్లాడరాదు. పరదూషణ చేయరాదు.దేవుని ధ్యానంలో సత్య సంధతతో నడుచుకోవాలి. మానవుడు కామ,క్రోధ,మద,మాశ్చార్యాల్ని అణచుకొని దీక్షను పాటించటం వల్ల ఆరోగ్యపరంగా కూడా ఎంతో మేలు చేకూరుతుందని దివ్యగ్రంధాల్లో పేర్కొన్నారు.

**సహపంక్తి దీక్షల విరమణలు:**

శ్రీకాళహస్తిలోని పలు మసీదుల్లో ఆదివారం నుంచి 'ఆష్' వితరణ గావిస్తున్నారు. సాధారణంగా ఉదయంనుంచి ఉపవాసదీక్షలు పాటించిన యువకులు, మధ్య వయస్సులు, వృద్దులు మసీదుల్లో ఉపవాసదీక్షలను పాటిస్తున్నారు. మహిళలు ఇళ్ల వద్దనే ఉపవాదీక్షలు పాటించారు.రెండేళ్ల తరువాత మసీదుల్లో భారీ సంఖ్యలో ఉపవాసదీక్షల విరమణ కార్యక్రమాలతో కళకళ లాడాయి. పట్టణంలోని జామియా మస్‌జిద్, నూర్‌మస్‌జిద్, మక్కామసీద్, ఖుబా మస్‌జిద్, అక్సా మస్‌జిద్ దర్గా మస్‌జిద్, ప్రాజెక్టు వీది, అలాగే బహాదూరుపేటలోని మస్‌జిద్, రాజీవ్ నగర్‌లోని మసీదుల్లో ఉపవాసదీక్షల విరమణకు భక్తులు భారీ ఎత్తున హాజరౌతున్నారు.

## ఉదయగిరి నా అడ్డా.. కుర్చీ వేసుకుని కూర్చున్న ఎమ్మెల్యే మేకపాటి



**ఉదయగిరి(నెల్లూరు) మార్చి30 ప్రభాతవార్త:** రండి చూసుకుందాం..... నన్ను రానివ్వరా.... ఉదయగిరికి మేకపాటి రానివ్వమని ప్రగల్బాలు పలికిన వారు ఏరి..నేను బస్టాండ్‌లోనే వున్నాను. ఉదయగిరి నా అడ్డా ! అంటూ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి బస్టాండ్‌సెంటర్‌లో కుర్చీవేసుకొని కూర్చోవడం ఉద్రికత్తతకు దారి తీసింది. ఎమ్మెల్యే కూర్చున్న విధానం సినిమా పక్కిలాగా ఉంది. కొంతమంది చోటా నాయకులు నాదిష్టిబొమ్మ దహనంచేశారు. నాబొమ్మతో శవయాత్రలు నిర్వహించారు. ప్రస్తుతం నేను బస్టాండ్ సెంటర్‌లోనే ఉన్నా ఆ నాయకులు దమ్ముంటే రావాలని సవాల్ విసిరారు. ప్రజలంతా ఇది సినిమా లాగా చూశారు. ఉదయగిరి నియోజవకర్గంలోని రాజకీయాలు అతి వేగంగా మారుతున్న తరుణంలో ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి తనపై వస్తున్న ఆరోపణలకు సమాధానంగా ఉదయగిరి బస్టాండ్ సెంటర్‌లో ప్రజలతో మమేకమయ్యే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఉదయగిరి నియోజకవర్గంలో నాలుగుసార్లు గెలిపించిన ఎమ్మెల్యే తాను ఒక్కడేనని ప్రభుత్వం చేస్తున్న కొన్ని విధానాలు నచ్చకపోవడంతో వారికి వివరించే ప్రయత్నం చేశానన్నారు. అందుకు తనను వేరో పార్టీ వారితో కలిపి అసత్య ప్రచారాలుచేస్తు తన ను ఉదయగిరి నుండి దూరం చేసే ప్రయత్న చేస్తున్నారని ఆవేదన వ్యక్త పరిచారు.

## టికెట్ లేని ప్రయాణికుల నుంచి రూ.1.16 కోట్లు వసూళ్లు



**గుంతకల్లు రైల్వే, మార్చి 30 ప్రభాతవార్త:** సింహం మనిషి వాసనను ఎలా పసిగడుతుందో.. రైళ్లలో టికెట్ లేకుండా ప్రయాణించే వారిని సైతం అలానే పసిగట్టి, గుర్తించి వారి నుంచి 1.16 కోట్ల రూపాయలను వసూలు చేసి డివిజన్ చరిత్రలో సరికొత్త రికార్డులను నెలకొల్పడంతోపాటు టికెట్‌లేని ప్రయాణికుల పాలిట సింహ స్వప్నంగా నిలిచారు సిటిఐ జి.ఉదయ్ రాంసింగ్. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలోని రేణిగుంట రైల్వే స్టేషన్‌లో సిఐటిగా పని చేస్తున్న ఆయన ప్రస్తుతం ఆర్థిక సంవత్సరంలో 2022 ఏప్రిల్ నుంచి 2023 మార్చి 29 వరకు రైళ్లలో టిక్కెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారిని గుర్తించి వారి నుంచి వసూలు చేసిన అపరాధ రుసుం వివరాలు ఇలా ఉన్నాయి.. 2022 ఏప్రిల్ మాసంలో 26 రోజుల పనిదినాల్లో 2,405 మంది టికెట్‌లేని ప్రయాణికుల నుంచి అత్యధికంగా రూ.19,33,490లను వసూలు చేశారు. అలాగే మే మాసంలో 27 రోజుల నుంచి దినాల్లో 1,904 మంది టికెట్ లేకుండా ప్రయాణించే వారిని గుర్తించి వారి నుంచి రూ.15,33,370లను, జూన్‌లో 26 రోజుల పనిదినాల్లో 1,953 మంది నుంచి రూ.14,42,425 లను, జులైలో 25 పని దినాల్లో 1,247 మంది నుంచిరూ.8,81,495లను, ఆగస్టులో 27 పని దినాల్లో 857 మంది నుంచి రూ.5,51,680 లను, సెప్టెంబర్‌లో 26పని దినాల్లో 1,095 మంది నుంచి రూ.7,49,135లను, అక్టోబర్‌లో 28 పని దినాల్లో 1,539 మంది నుంచి రూ.10,78,965లను, నవంబర్‌లో 23 పని దినాల్లో 991 మంది నుంచి రూ.06,48,115 లను, డిసెంబర్‌లో 23 పని దినాల్లో 991 మంది నుంచి రూ.06,48,115లను, డిసెంబర్‌లో 25 పని దినాల్లో 931 మంది నుంచి రూ.6,02,555 లను, 2023 జనవరి మాసంలో 27 పని దినాల్లో 1,053 మంది నుంచి రూ.6,61,385లను, ఫిబ్రవరిలో 24 పని దినాల్లో 940 మంది నుంచి రూ.5,98,830లను, మార్చిలో 25 పని దినాల్లో 1,391 మంది నుంచి రూ.9,51,100ల చొప్పున మొత్తం 2022-23 ఆర్థిక సంవత్సరంలో 16,305 మంది టిక్కెట్‌లేని ప్రయాణికుల నుంచి రూ.1.16,21,645లను వసూలు చేసి సరికొత్త రఇకార్డులను నెలకొల్పారు.

వార్త

పుస్తకాల కన్నా ప్రకృతి ఎక్కువ విషయాలు నేర్పుతుంది.

-జార్జి బెర్నార్డ్ షా

# పక్కదారి పడుతున్న పేదల బియ్యం!


దారిద్య్రరేఖకు దిగువన ఉండి ఆకలితో అలమటిస్తున్న పేదలకు కొంతలోకొంత సహకారం అందించి ఆదుకునే పవిత్ర ఆశయంతోప్రవేశపెట్టిన ప్రజాపంపిణీవ్యవస్థ రాజకీయ సుడిగుండంలో చిక్కుకొని దశాబ్దాల తరబడి కొట్టుమిట్టాడుతున్నది. మితిమీరిన రాజకీయ జోక్యం, అవినీతి, ఆశ్రితపక్షపాతం, దళారుల ఆధిపత్యంతో పేదలకంటే పెద్దలకే ఈ వ్యవస్థ కల్పతరువుగా మారిందేమోననిపిస్తున్నది. అర్థాకలితో అల్లాడుతున్న అన్నార్తులకు వేలాదికోట్ల రూపాయలు సబ్సిడీతో అందిస్తున్న బియ్యం పక్కదారి పడుతున్నాయి. వ్యవస్థ రాజకీయ ప్రయోజనాలకు ముఖ్యంగా ఓట్లను ఆకర్షించేందుకు ఉపయోగించుకోవడం రోజురోజుకు పెరుగుతున్నది. అసలు వాస్తవంగా ఎంతమంది పేదలున్నారో అంతుబట్టకుండాపోయింది. ఆపార్టీ, ఈపార్టీ అని తేడాలేదు. అధికారంలో ఉన్నప్పుడు విచక్షణారహితంగా కేవలం రాజకీయ ప్రయోజనాల ఆశతో కార్డుల పంపిణీ చేసి మొత్తం పౌరసరఫరాల వ్యవస్థనే అస్తవ్యస్తం చేశారు. ఒకపక్క పేదల అభ్యున్నతికి, సంక్షేమానికి వేలాదికోట్ల రూపాయలు ఖర్చుపెట్టి వారిని దారిద్య్రరేఖ నుంచి దాటించేందుకు ఎనలేని కృషి చేస్తున్నట్లు అంకెలతోసహా వివరిస్తున్నా పెరుగుతున్న తెల్లకార్డులు, పుట్టుకొస్తున్న కుటుంబాల సంఖ్యచూస్తే ఈ నిధులు ఏమైపోతున్నాయోననే ఆందోళన కలగకతప్పదు. ప్రభుత్వ విధానాల్లోనే కాదు అమలులోకూడా లోపాలు ఉండడంతో ఈ పరిస్థితి దాపురిస్తుందనే ఆరోపణలు కొట్టివేయలేం. తెలుగు రాష్ట్రాల్లో పండుతున్న సన్నబియ్యాన్ని నిరుపేదలకు సబ్సిడీ మీద అందించగలిగితే చాలావరకు ఈ పథకం సార్థకమవుతుందని చెప్పొచ్చు. కనీసం సన్నబియ్యం ఇవ్వలేకపోయినా ఈ ప్రాంతాల్లో పండే దొడ్డు బియ్యాన్ని అయినా సరఫరా చేయగలిగితే కొంతలో కొంతవరకు ఉపయోగపడే అవకాశాలున్నాయి. కానీ ఎక్కడో పంజాబ్, హార్యానా రాష్ట్రాల్లో పండుతున్న బియ్యాన్ని యేళ్ల కొద్ది నిల్వ చేసి ఇక్కడికి సరఫరా చేయడంతో ఆ బియ్యాన్ని తినేందుకు పేదలు అంతగా ఇష్టపడడం లేదు. ఫలితంగా కిలో ఐదు రూపాయలకు, పదిరూపాయలకు అమ్ముకుంటున్నారు. ఇలా ఎన్నోసార్లు పట్టుబడింది కూడా. తాజాగా బుధవారం తెలంగాణలోని పెద్దపల్లిజిల్లాలో గోదాము నుంచి బయలుదేరి రేషన్ షాపులకు అందించాల్సిన సబ్సిడీ బియ్యం లోడుతో ఉన్న ఐదు లారీలలో మూడు లారీలు మాత్రమే గమ్యస్థానానికి చేరాయి. మరో రెండు లారీలను దారిమళ్లించి నల్లబజారు లోకి చేర్చినట్లు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు కనుగొన్నారు. ఇప్పుడే కాదు ప్రతినెలా వేలాది క్వింటాళ్ల సబ్సిడీ బియ్యం పక్కదారి పడుతున్నాయి. అయితే వీటిని రీసైకిలింగ్ చేసి మళ్లీ ప్రభుత్వానికి చేరుస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి. ఎంతో సుదీర్ఘ చరిత్ర ఉన్న పౌరసరఫరాలశాఖ రాజకీయ సుడిగుండంలోపడి కొట్టుమిట్టాడుతున్నది. మన పెద్దలు ఎంతోముందుచూపుతో ఏర్పాటు చేసిన ఈ పౌరసరఫరాల విభాగం 1946 నుంచి 1952 వరకు అప్పటి హైదరాబాద్ రాష్ట్రంలో హైదరాబాద్ కమర్షియల్ కార్పొరేషన్‌గా పనిచేస్తుండేది. 1952లో పౌరసరఫరాలశాఖ ఏర్పాటు అయినా 1958జులై ఒకటిన ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖగా ఆవిర్భవించింది. ఈ శాఖ రెవెన్యూబోర్డు విభాగంలోఉండేది. 1977లో రెవెన్యూ బోర్డు రద్దుకావడంతో పౌరసరఫరాలశాఖకు ప్రత్యేక గుర్తింపు లభించింది. ప్రారంభదశలో ఈ శాఖ కేవలం రెగ్యులేటరీ శాఖగా ఉన్నాక్రమేపీ విస్తరించి కనీసమద్దతు ధరకింద ఆహారధాన్యాల సేకరణ, సబ్సిడీ బియ్యంపథకాల పంపిణీ, ధరల పర్యవేక్షణ, వినియోగదారుల వ్యవహారాలు, తదితర కార్యక్రమాలు చేపట్టడంతో ఈశాఖ ప్రాముఖ్యతపెరిగింది. 1983లో రెండురూపాయలకు కిలోబియ్యం పథకంప్రవేశపెట్టిన తర్వాత ఈశాఖకు ఎక్కడలేని ప్రాధాన్యత సంతరించుకున్నది. కానీ కార్డుపంపిణీ, డీలర్ల నియామకం, పంపిణీలో రాజకీయజోక్యం పెరిగిపోవడంతో అవకతవకలకు, దుర్వినియోగానికి అంతులేకుండాపోతున్నది. ఇన్నేళ్లు జరిగినా కార్డుల వ్యవహారం ఇప్పటికీ గందరగోళంగానే ఉన్నది. లక్షలాది బోగస్ కార్డులున్నాయని, అప్పుడప్పుడు ఈబోగస్ కార్డులుఏరివేత కార్యక్రమానికి శ్రీకారం చుట్టినా రాజకీయ కారణాలతో ముందుకు అడుగువేయలేకపోతున్నారు. కళ్లముందు జరుగుతున్న దోపిడీకి నిస్సహాయ సాక్షులుగా నేతలుంటున్నారు. అంతేకాదు కొందరు రాజకీయ నాయకులు, వారి అనుచరులు ఇందులో భాగస్వాములు కావడం కూడా మరొక కారణం కూడా చెప్పొచ్చు. ఇప్పటికైనా నేతలు మనస్సుపెట్టి ఆలోచించాలి. రాజకీయ అవసరాలకోసం ఎంతో పవిత్ర ఆశయంతో పేదలకు ఇంత అన్నం పెట్టే పథకాన్ని, ఈవ్యవస్థను అస్తవ్యస్తం చేయడం సమంజసంకాదు. ఇష్టాను సారంగా కార్డులు పంపిణీ చేయడంవల్ల ప్రజాభిమానం ఓట్లరూపంలో మారుతుందనుకోవడం కూడా పొరపాటే. రెండు రూపాయలకు కిలో బియ్యం పథకంతోపాటు అనేకజనాకర్షణ పథకాలుఅమలు చేస్తున్న తరుణంలోనే ఆనాటి ముఖ్య మంత్రి తెలుగుదేశం అధ్యక్షుడు ఎన్టీరామారావు పరాజయం పాలయ్యారు. నిజమైన అర్హులను నిర్ణయించిపేదలకు తెల్లకార్డులు ఇవ్వాల్సిందే. అందులో మరోవాదనకు తావులేదు. కానీ నిరుపేదల పేర్లతో పెద్దలు, అనర్హులు, దళారులు భోంచేయడాన్ని ఏ పరిస్థితుల్లోనూ అనుమతించకూడదు. ఒకపక్క కోట్లాది రూపాయలు అప్పుతెచ్చుకొని దానికి వేలాది కోట్ల రూపాయల వడ్డీచెల్లించుకుంటూ మరొకపక్క ఇంతపెద్దఎత్తున దుర్వినియోగానికి అనుమతించడం ఎంతవరకు సమంజసమో పాలకులు ఒక్కసారి విజ్ఞతతో ఆలోచించాలి.

పేదరికం, అసమానతల మధ్య ఏ ప్రజాస్వామ్యమైనా ఎక్కువకాలం మనజాలదు.



నెహ్రూ

ప్రభుత్వ విధానంలో ఒక ప్రయోగం ప్రజాస్వామ్యం. అది ఓట్లను లెక్కించగలదే కానీ దాని బరువును చూడలేకపోవడం దాని దౌర్బల్యం.



విలియం రాల్ఫ్ ఇంగే

# ప్రజావాక్కు



## న్యాయానికి బలమిచ్చిన ప్రజా ఉద్యమం

ఇజ్రాయెల్ ప్రధాని నెతనాహ్యు దిగివచ్చి తన ప్రభుత్వం తలపెట్టిన న్యాయసంస్కరణల్ని తాత్కాలికంగానిలుపుదల చేయడం అక్కడిప్రజాఉద్యమ విజయం. న్యాయ సంస్కరణల పేరుతో ఆయన న్యాయ పాలికను గుప్పెట్లో పెట్టుకునే ప్రయత్నం చేశారు. న్యాయమూర్తుల నియామకం, కార్యనిర్వాహక వ్యవస్థ పైచేయిగా ఉండేలా మార్పులు, ప్రధానిని అవినీతి కేసుల్లో విచారించే అవకాశం లేకుండా చేయడం లాంటి నిర్ణయాలతో శాసనాన్ని అమలు చేయాలని భావించారు. వీటిపై సొంత కేబినెట్‌లోనే విమర్శలు రాగా, ఒక మంత్రిని ఉద్వాసన పలికారు. అయితే వేలాదిమంది పౌరులు ఉద్యమాన్ని వీధుల్లోకి తీసుకువచ్చి, ఉధృతం చేశారు. కార్మిక సంఘాలు, పౌరులు ఈ ప్రతిపాదనల్నిప్రభుత్వం విరమించకపోతే ఉద్యమ తీవ్రత పెంచనున్నట్లుస్పష్టంచేశారు. ప్రధాని వెనుకడుగువేసి తాత్కాలికంగా సంస్కరణల ప్రయత్నాలను ఆపివేస్తున్నట్లు ప్రకటించారు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## దగాపడిన దళితులు!

రాష్ట్రంలో గతనాలుగు సంవత్సరాలుగా దళితులపై హత్యలు, అఘాయిత్యాలు, దౌర్జన్యాలుపెరిగిపోతున్నాయి. సంవత్సరాల తరబడి సాగుచేసుకుంటున్న కొద్దిపాటి భూములను సైతంవారికి హక్కులు లేవని లాగేసుకుంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఖాళీలు భర్తీ చేయకపోవడం వలన ఎక్కువగా నష్టపోతున్నది దళితులే. వాస్తవానికి గత ప్రభుత్వంలోవారికి ఎటువంటి అన్యాయం జరగకపోయినా అత్యాశకుపోయి, ప్రలోభాలకు లొంగివైకాపాకు బాహాటంగా మద్దతు పలికారు. చివరికి వారి మీదే ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేస్తున్నారంటే ఇంకా వారికి రక్షణ ఎక్కడిది. ఒక దళిత ఎమ్మెల్యే ప్రాణహాని ఉంది, రాష్ట్రానికి రావడానికి భయపడుతున్నానంటుంటే రాష్ట్రంలో ఎటువంటి పరిస్థితులు ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

-జి.ఆర్.కృష్ణ, కృష్ణాజిల్లా

## గురుకుల నోటిఫికేషన్లపై నిర్లక్ష్యం!

ఎనభైవేల ఉద్యోగాలను భర్తీచేస్తామని గత సంవత్సరం మార్చి 9న అసెంబ్లీలో ముఖ్యమంత్రి వెల్లడించి వాటిలో గురుకుల ఉపాధ్యాయులు 12వేలు టిఆర్టీద్వారా 12వేలు భర్తీ చేస్తామని వెల్లడించారు. కానీటీచర్ల బదలీలు, ప్రమోషన్స్ పేరిట కాలయాపనచేస్తూ టిఆర్టీ నోటిఫికేషన్ జారీ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరి వల్ల నాలుగు లక్షలమంది ఉద్యోగులు తీవ్ర నిరాశలో ఉన్నారు. ఇప్పటికైనా టిఆర్టీ ప్రకటనలు విడుదల చేయాలి.

-రావుల రామ్మోహాన్‌రెడ్డి, హైదరాబాద్

## ఏది తప్పు? ఏది ఒప్పు?

రాష్ట్ర శాసనమండలికి జరిగినఎన్నికల్లో ఘోరపరాజయం తర్వాత వైకాపానేతలు ఎవరికి తోచిన ప్రకటనలు వాళ్లు చేస్తున్నారు. తాజాగా శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి తాము తప్పులుచేశామని, ప్రజావిశ్వాసంకోల్పోయామని, తప్పులు సరిదిద్దుకుంటామని సెలవిచ్చారు. సరిదిద్దుకోవడానికి ఏది తప్పు, ఏదితప్పు కాదో వీరభద్రస్వామి ఎలా నిర్ధారించగలరు? ఉదాహరణకు శాసనమండలి రద్దు, ఆ తర్వాత రద్దు ఉపసంహరణ! అలాగే రాజధాని అమరావతేఅని ఎన్నికల సందర్భంలో చెప్పారు. అధికారంలోకి వచ్చాక మూడు రాజధానులన్నారు. శాసనసభలో తీర్మానంచేశారు. మరల ఆ తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు. ఆపైన అదేఅంశంపై కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. న్యాయస్థానాల నుంచి గ్రామాల్లో నిరక్షరాస్యుల వరకు రాష్ట్రపాలనపై తీవ్రఅసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. దురహంకార పాలకులుతప్పులుదిద్దుకోకపోగా, మరిన్ని తప్పులు చేస్తున్నారు. ఇక రోజులు లెక్కపెట్టుకోవడం తప్ప వేరే మార్గం లేదు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## మినీ ట్యాంక్‌బండ్‌లు

తెలంగాణ రాష్ట్రంలో కాకతీయుల కాలంలో ఏర్పాటు చేసిన చెరువులు నేడు మిషన్ కాకతీయ పథకం ద్వారా అభివృద్ధి పరచడం జరిగింది. చెరువు కట్టలను వెడల్పు చేసి రవాణాపరంగా అభివృద్ధిపరచడం జరిగింది. పెద్దపెద్ద చెరువులను మినీ ట్యాంక్ బండ్‌ల తరహాలో అభివృద్ధిపరచవలసిన అవసరం ఉంది. చెరువు నీటిద్వారా వ్యవసాయరంగంలో పంటపొలాలకు సాగునీరు అందించడం జరుగుతుంది. చేపల పెంపకం చేపట్టడం జరుగుతుంది. ఇంకాకొన్నిఅభివృద్ధికార్యక్రమాలకుమార్గంగా ఉంటాయి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

## బిజెపి ఎత్తుగడలు

రాష్ట్రశాసనసభకు ఎన్నికలు జరగబోయే ముందుకవితపై ఇడిని ప్రయోగించి నోటీసులు పంపారు. ఢిల్లీకి పిలిపించి విచారణ కూడా జరిపారు. ఈపరిణామంతో కవిత, కెసిఆర్, కెటిఆర్‌లతో పాటు బిఆర్ఎస్ నాయకులందరూ ఉక్కిరిబిక్కిరి అవుతారని, వారిపై ప్రజలకు దురాభిప్రాయం ఏర్పడుతుందని ప్రచారం జరుగుతుంది. కెసిఆర్, కెటిఆర్‌లు మానసికంగా బలహీనమై ప్రచారంలో వెనుకబడిపోతారని తద్వారా ఎన్నికలలో లబ్ధిపొందవచ్చుననే దుష్టపన్నాగానికి వ్యూహ రచన చేసింది. బిజెపి. బిజెపి ఎత్తుగడ లను తిప్పికొట్టాలి. సంకల్పబలంతో ధైర్యంగా అడుగులు వేయాలి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్


**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# బిసి రిజర్వేషన్ల అమలులో లొసుగులు!

**ఒక నాయకుడికి పదవి వస్తే ఆ నాయకుడి కులం మొత్తం ఉన్నతస్థాయికి వచ్చినట్లు లెక్కలు వేయడం పరిపాటి అయింది. ప్రగతి అనేది ప్రతిఇంట్లో జరగాలి. బిసిహక్కుల కోసం పోరాడుతున్నాం అని చెప్పుకునేవారు పదవులకోసం ఉద్యమాలను నీరుగార్చవద్దు. హక్కులను పరిరక్షించుకుంటూ మరిన్నిహక్కుల సాధనకై శ్రమించాలి. ప్రభుత్వాలు ఇస్తున్న ప్రయోజనాలు వినియోగించుకుని యువత ఉన్నత విద్యను అభ్యసించాలి. రాబోవుతరాలు మరింత ఉన్నతంగా ఉండేలా ప్రణాళికలు రచించుకోవాలి. అధికారపార్టీలు రాజకీయ ప్రయోజ నాలు పక్కనపెట్టి బిసిల దీర్ఘకాలిక డిమాండ్లను నెరవేర్చాలి.**

**జి.వి.సాయికుమార్ గుంత**

ఇటీవల పార్లమెంట్‌లో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు సంబంధితశాఖ ఇచ్చిన సమాధానం చూశాక ఐఎఎస్, ఐపిఎస్ లాంటి ఆల్ ఇండియా సర్వీసెస్‌లో ఓబిసి, ఎస్సీ, ఎస్టీ వారి ప్రాతినిధ్యం ఎంత కింది స్థాయిలో ఉందో ఆ గణాంకాలు అద్దంపట్టాయి. గత ఐదేళ్లలో జరిగిన ఆల్ ఇండియా సర్వీసెస్ నియామకాల్లో ఓబిసి వారు కేవలం 15.92 శాతం మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మనదేశంలో ఓబిసిల సంఖ్య దాదాపు సగం ఉన్నప్పటికీ రాజకీయాల్లో, ప్రభుత్వ కొలువుల్లో వారి ప్రాతినిధ్యం నామమాత్రమే. జనాభాపరంగా ప్రజాస్వామ్య దేశంలో నిర్ణయాత్మక శక్తిగా ఉన్న బిసిలు పదవుల అలంకరణలో మాత్రం నామమాత్రంగానే మిగిలిపోయారు. పదవులు దక్కాలి అంటే అగ్ర వర్ణకులస్తుల వెనుక నిలబడి, వారి భజనచేస్తూ వారి ప్రాపకం పొందితేగాని సగటు బిసి నాయకుడికి పదవులు దక్కే పరిస్థితి లేదు. అదృష్టం కలిసొచ్చి మంత్రి పదవులు దక్కినప్పటికీ ప్రాధాన్యం లేని శాఖలను మోయాల్సిందే. ఇక ప్రభుత్వంలోని పరిపాలన విభాగంలో కూడా ఇదే తంతు. కీలక పదవులైన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, డిజిపి మొదలుగు స్థానాలు దాదాపు అందని ద్రాక్షనే. తోటి ఎస్సీ, ఎస్టీ వారు స్వాతంత్ర భారత తొలినాళ్లలోనే రిజర్వేషన్లు పొందినప్పటికీ ఓబిసిలు అవి పొందడానికి చాలా యేళ్లు ఎదురుచూడాల్సి వచ్చింది. మండల్ కమిషన్ నివేదిక ఆధారంగా నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఓబిసిల రిజర్వేషన్ కల సాకారం చేసింది. దీనికొరకు అటు క్షేత్రస్థాయిలోను, ఇటు న్యాయ పరంగాను పోరాడాల్సి వచ్చింది. 1990ల్లో మండల్ వ్యతిరేక ఉద్యమం, 2006లో రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమం మొదలగునవి ఒబిసిల రిజర్వేషన్‌కి వ్యతిరేకంగా పుట్టుకొచ్చిన ఉద్యమాలు. ఈ రిజర్వేషన్ల వలన మెరిట్ దెబ్బతింటుంది అంటూ ఆరోపణలు చేశారు. కానీ నాడు రిజర్వేషన్లను వ్యతిరేకించిన వారే ఆర్థికంగా వెనుకబడిన వారికి ఈ డబ్ల్యుయస్ రిజర్వేషన్ వచ్చాక వాటిపై ఎటువంటి ఆందోళనలు, వ్యతిరేకత వ్యక్తం చేయకపోవడం గమనార్హం. ఇప్పటికీ ఇందిరాసహానీ తీర్పు ప్రకారం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదు అనే నిబంధన బిసిలు కోరుతున్న రిజర్వేషన్ శాతం పెంపునకు గుదిబండలాగా మారింది. జనాభాకి తగినట్లుగా రిజర్వేషన్ శాతం లేకపోవడం వలన ఈ రిజర్వేషన్ల ఉద్దేశం నెరవేరట్లేదు. సామాజికంగా, ఆర్థికంగా, వెనుకబడిన తరగతులు అయినప్పటికీ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు వివిధ కొలువుల భర్తీ కొరకు నిర్వహించే పరీక్షల రుసుములు మాత్రం జనరల్ కేటగిరి వారితో సమానంగా ఉంటున్నాయి. బ్యాంక్ తదితర పరీక్షలు రాయాలి అంటే పరీక్ష రుసుములు వందల్లో చెల్లించాల్సిందే. మరోవైపు కట్‌ఆఫ్ మార్కులు పరిశీలిస్తే ఒబిసి వారికి, జనరల్ వారికి పెద్ద తేడా ఏముండదు. ఇంతకుముందు వరకు జనరల్ కేటగిరిలో భాగంగా ఉన్న ఈడబ్ల్యుయస్ వారి కట్‌ఆఫ్ మార్కులు ఒబిసి వారికంటే తక్కువ ఉండటం ఒబిసిలకు జరుగుతున్న అన్యాయానికి అద్దంపడుతుంది. ఇటీవల యస్.యస్.సి (స్టాఫ్ ఎలక్షన్ కమిషన్) నిర్వహించిన కీలకమైన సి.జి.యల్ పరీక్షల్లో కట్ ఆఫ్ సరళి పరిశీలిస్తే జనరల్ వారితో సమానంగా ఉన్నాయి. దీంతో కార్యాలయాల చుట్టూ తిరిగి ఓబిసి సర్టిఫికేట్ తీసుకుని పరీక్ష రాస్తే లాభం ఏమిటని అభ్యర్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.




బిసిలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం బిసిల కులగణనతోనే మొదలు అవుతుంది. దీనిపై ఈ మధ్యకాలంలో దేశవ్యాప్తంగా చర్చ జరగడం శుభపరిణామం. 1931 తర్వాత బిసిల జనాభా గణాంకాలు అధికారికంగా సేకరించింది లేదు. మండల్ కమిషన్ ప్రకారం దాదాపు 52 శాతం ఉన్నారు. తొమ్మిది దశాబ్దాల క్రితం సేకరించిన బిసి జనాభా లెక్కలతో బిసిల ప్రాధికారత, సంక్షేమం రూపొందించే ప్రభుత్వ విధానాలు, పథకాలు పేపర్ల మీద అద్భుతంగా అనిపించినప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం విఫలమవుతున్నాయి. సరైన పథకాలు, విధానాలు రూపకల్పన జరగాలి అంటే వాస్తవ గణాంకాలు అత్యవసరం. అంతటి కీలక సమాచారాన్ని సేకరించడానికి కేంద్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కించడం గర్హనీయం. రాజకీయ ప్రయోజనాల కోసం బిసిల ప్రయోజనాలు తాకట్టు పెట్టకుండా తక్షణమే ఈ విషయమై చర్యలు చేపట్టాలి. మండల్ కమిషన్ ద్వారా బిసిలకు రిజర్వేషన్లు దక్కినప్పటికీ అవి విద్య, ఉపాధికే పరిమితం. రాజకీయాల్లో వీరు ఆర్థికంగా, సామాజికంగా ఉన్నత వర్గాలవారితో పోటీపడాల్సిందే. దీంతో రాజకీయంగా నిలదొక్కుకున్న బిసినేతలను వేళ్లపై లెక్కించవచ్చు. స్థానిక సంస్థలు ఎన్నికల రూపంలో ఈ కోరిక పాక్షికంగా నెరవేరినప్పటికీ రాష్ట్ర, జాతీయ స్థాయి చట్టసభల్లో ప్రవేశానికి మాత్రం బిఫామ్ పొందటం నుంచి ఎన్నికల్లో గెలిచేవరకు చెమటోడ్చాల్సిందే. దేశ జనాభాలో సగం ఉన్నప్పటికీ పార్లమెంట్‌లో వీరి ప్రాతినిధ్యం ఇరవై శాతానికి మించట్లేదు. ఈ పరిస్థితి మారాలి. అంటే రాజకీయాల్లో కూడా బిసిలకు రిజర్వేషన్లు కల్పించినప్పుడే సామాజిక న్యాయం వికసిస్తుంది. కేంద్ర బిసి జాబితాలో దాదాపు 2,500 కులాలు ఉన్నాయి. కాని కేవలం 13 కులాలు మాత్రమే ఈ ఓబిసి రిజర్వేషన్ల ఫలాలు అందుకుంటున్నాయి. ఈ పరిస్థితి మారాలి అంటే బిసి ఉపకులాల వర్గీకరణకు ఉద్దేశించిన జస్టిస్ రోహిణి కమిషన్ త్వరితగతిన నివేదిక ఇచ్చి, దాన్ని ప్రభుత్వం జాప్యం లేకుండా అమలు చేయాలి. బిసిలలో మేము ఎక్కువ, మీరు తక్కువ అనే భావనను తొలగిపోవాలి. బిసి కులాల మధ్య ఐక్యత లోపించడం వారి ప్రయోజనాల సాధనలో అడ్డంకిగా మారింది. అందరూ సోదరాభావంతో ఒకే గొడుగు కిందకి వచ్చి బిసిల హక్కులకై పోరాడాలి. ఇటీవల నారా లోకేష్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం వలె బిసిలకు సైతం వేధింపుల నుంచి సంరక్షణ కొరకు ఒక బిసి అట్రాసిటీ చట్టం తెస్తామని హామీ ఇవ్వడం ఆహ్వానించదగింది. తాజా గణాంకాల ప్రకారం బిసిల సంపద కలిగి ఉండటంలో కూడా వెనుకబడే ఉన్నారు. వారి చేతుల్లోఉన్న సంపద కేవలం 20శాతం లోపే. స్వతహాగా కుల వృత్తులను జీవనాధారంగా కలిగి ఉండటంతో సంపాదన కేవలం ఇళ్లు గడవడానికే సరిపోతుంది. ఇక పెద్ద చదువులు చదివించడానికి ఆర్థిక కారణాలు అడ్డుకాగా, చదువుకుంటే ఉన్నతస్థితికి చేరుకోవచ్చు అని చాటిచెప్పిన వారు తమ ఇళ్లల్లో లేకపోవడం కూడా మరొక కారణమే. ఈ కారణం చేతనే బిసిలు పారిశ్రామికంగాను పెద్దగా ఎదగలేకపోయారు. 1991 ఆర్థిక సంస్కరణలు కూడా చేతివృత్తులను, కులవృత్తులను కోలుకోలేని దెబ్బతీశాయి. చౌక విదేశీ ఉత్పత్తులు ఇస్తున్న పోటీకి నిల్వలేకపోయాయి. దరిమిలా బిసిల పరిస్థితి పెనంనుంచి పొయ్యిలో పడ్డట్టు అయింది. ఒక నాయకుడికి పదవి వస్తే ఆ నాయకుడి కులం మొత్తం ఉన్నత స్థాయికి వచ్చినట్లు లెక్కలు వేయడం పరిపాటి అయింది. ప్రగతి అనేది ప్రతి ఇంట్లో జరగాలి. బిసి హక్కుల కోసం పోరాడుతున్నాం అని చెప్పుకునే వారు పదవుల కోసం ఉద్యమాలను నీరుగార్చవద్దు. హక్కులను పరిరక్షించుకుంటూ మరిన్ని హక్కుల సాధనకై శ్రమించాలి. ప్రభుత్వాలు ఇస్తున్న ప్రయోజనాలు వినియోగించుకుని యువత ఉన్నత విద్యను అభ్యసించాలి. రాబోవు తరాలు మరింత ఉన్నతంగా ఉండేలా ప్రణాళికలు రచించుకోవాలి. అధికార పార్టీలు రాజకీయ ప్రయోజనాలు పక్కనపెట్టి బిసిల దీర్ఘకాలిక డిమాండ్లను నెరవేర్చాలి. ●

# చుక్కల్ని అంటుతున్న మందుల ధరలు

**ఎం. సురేష్‌బాబు**

ఆకలేస్తే ఏం తినేటట్టు లేదు. అవసరం వస్తే ఏం కొనేటట్టు లేదు. చివరకు రోగమొస్తే మింగేందుకు ఏదీ దొరికేటట్టు కూడా లేదు. ఇది కేంద్రంలోని ప్రభుత్వపాలన తీరు. గడిచిన తొమ్మిదేళ్లలో దేన్నీ వదలకుండా ధరల్ని పెంచుతూపోయిన కేంద్రం ఇప్పుడు ఔషధాల ధరలకూ రెక్కల్ని తొడుగుతున్నది. నిత్యావసర మందుల ధరలు ఒక్కసారిగా 12.12 శాతం పెరగనున్నాయి. ఏప్రిల్ ఒకటి నుంచే ఈ పెంపు అమలులోకి రానుంది. ధరలు పెరిగే వాటిలో జ్వరం, ఇన్ఫెక్షన్లు, గుండెజబ్బులు, బిపి, చర్మ వ్యాధులు, అనీమియా, తదితర చికిత్సల్లో వినియోగించే మందులతోపాటు పెయిన్ కిల్లర్లు, యాంటీబయాటిక్స్, యాంటీఇన్ఫెక్టివ్స్ కూడా ఉన్నాయి. తాజా పెంపు ప్రభావం జాతీయ నిత్యావసర మందుల జాబితాలోని 800కుపైగా మందులపై పడనుంది. 27 చికిత్సలకు సంబంధించి సుమారు 900 మిశ్రమాలలో వినియోగించే 384 పదార్థాల ధరలు 12 శాతం పెరిగినట్టు జాతీయ ఔషధ ధరల నిర్ణాయక మండలి (ఎన్‌పిపిఎ) వెల్లడించింది. కాగా విదేశాల నుంచి దిగుమతి చేసుకునే ముడిపదార్థాలు ప్రధానంగా ఈ ధరల పెంపునకు కారణమని బిలాయ్‌కి చెందిన కెమిస్ట్ పేర్కొన్నారు. ఔషధాల్లో వినియోగించే ముడిపదార్థాలు, ఏపిఐ(యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రెడియంట్స్) ధరలు బాగా పెరిగాయని, దీంతోపాటు సరుకు రవాణా, ప్యాకింగ్ ధరలు కూడా పెరిగాయని చెప్పారు. ఫలితంగా మందుల గరిష్ట అమ్మకం ధర (ఎంఆర్‌పి) 12 శాతం పెరగనున్నట్టు తెలిపారు. వచ్చే నెల మొదలు పెయిన్‌కిల్లర్ దగ్గర్నుంచి షుగర్, బిపి, గుండె ఇలా అత్యంత ప్రధానమైన ఆరోగ్యసమస్యలకు ప్రతి ఒక్కరిలో సర్వసాధారణంగా కనిపించే రుగ్మతలకు వాడే ప్రతిమందు గోళి రేటు మండిపోతున్నది మరి. అసలే కరోనా దెబ్బకు కుదేలైన సగటు మనిషి బతుకుకు భరోసా లేకుండా ఏకంగా ఔషధాల ధరలను ఏప్రిల్ ఒకటి నుంచి 12 శాతానికిపైగా పెంచుతున్నది. డ్రగ్స్(ప్రైస్ కంట్రోల్) ఆర్డర్ 2013 ప్రకారం హోల్‌సేల్ ప్రైస్



ఇండెక్స్ సరళిని బట్టి ఈ ధరలు నిర్ణయించినట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు మందుల ధరలు దాదాపు 60శాతం వరకు పెరిగాయి. హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్, ఇతరత్రా కారణాలపేరిట కేంద్రం మందులధరలను యేటేటాపెంచుకుంటూ వస్తుంది. కరోనా సంక్షోభంలో మందులకు డిమాండ్ పెరిగిందని, ఉచిత వ్యాక్సినేషన్ కోసం ప్రభుత్వ నిధులు ఖర్చయ్యాయన్న సాకుచెప్పి కిందటేడాది మందుల ధరలను 10.76శాతం పెంచిన కేంద్రం ఈసారి ఏకంగా 12.12 శాతం వడ్డించింది. జాతీయ ఔషధ ధరల నిర్ణాయక మండలి చరిత్రలో ఔషధ ధరలపై ఈ స్థాయిలో పెంపుదల ఇదే మొదటిసారి. జ్వరం మందులు, యాంటిబయోటిక్స్, అంటువ్యాధులు, గుండె సంబంధితవ్యాధులు, రక్తపోటు, డయాబెటిస్, చర్మవ్యాధులు, ఇన్‌ఫెక్షన్లు, రక్తహీనత, రక్తప్రసరణ సంబంధిత జబ్బులు, క్షయ, వివిధ రకాల కేన్సర్లు, మినరల్, విటమిన్ తదితర గోళీలు మరో 800రకాలఅత్యవసర ఔషధాలు, మెడికల్ డివైజ్‌లున్నాయి. దేశ జనాభా 140కోట్లల్లో ఏదోవిధంగా మందులు వాడుతున్నవారు 126కోట్లు కుటుంబానికి ఐదుగురు చొప్పున లెక్కేసుకొంటే మొత్తం ఫ్యామిలీలు 25 కోట్లు. ఒక్కోకుటుంబం సగటున నెలకు మందులకోసంవెచ్చిస్తున్న మొత్తం 4000. దేశంలోని మొత్తం కుటుంబాలు మందుల కోసం నెలకు సగటు చేస్తున్న ఖర్చు రూ.లక్షకోట్లు. మందుల ధర12.12శాతం పెరగడంతో కుటుంబాలపై అదనంగాపడనున్న భారం12,120 కోట్లు. కార్పొరేట్ రుణాలనుఎడాపెడారద్దుచేస్తారు. ప్రజల సొమ్మును దోచుకునే వారికి అండగా ఉంటారు. సామాన్యుడి జీవితాన్ని ప్రభావితం చేసే దైనందిన అవసరాలైన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, నిత్యావసరాలు, మందుల ధరలను ఎడాపెడాపెంచుతారు. అసలు సామాన్యుడు బతుకు ఈ దేశంలో దుర్భరంగా తయారయింది. మెడికల్ షాప్ నిర్వాహకులకు పెనుభారమే. ఆన్‌లైన్ లో మెడిసిన్ లభ్యమవుతుండటంతో ఇప్పటికే మెడికల్ షాపులగిరాకీ దెబ్బతిన్నది. ఆన్‌లైన్‌లోని మర్చంట్స్ షాప్ కిరాయి, సిబ్బంది ఖర్చు ఉండదు. అందుకే వాళ్లు డిస్కౌంట్లు ఇస్తారు. షాపులకు అలా కుదరదు. అయినప్పటికీ కస్టమర్లను ఆకట్టుకొనేందుకుకొంత మొత్తంలో డిస్కౌంట్ ఇస్తుంటారు. ఇప్పుడు ప్రభుత్వం మందులధరలను ఎడాపెడా పెంచితే కస్టమర్లతో పాటు మెడికల్ షాపులకు కూడా ఇబ్బందే. ఎందుకంటేవాళ్లు ఎక్కువ మొత్తంలో డిస్కౌంట్ అడిగే అవకాశమున్నది. ●

# నీటి సంరక్షణతోనే మానవజాతి మనుగడ

**డాక్టర్ పి.ఎస్.చారి**

మానవ మనుగడకు ఆర్థికాభివృద్ధికి, పర్యావరణానికి నీరు కీలకం. నీరు ఎండిపోయినప్పుడు, ప్రజలు తాగడానికి, కడగడానికి, లేదా పంటలకు ఆహారం ఇవ్వడానికి తగినంతగా పొందలేరు. ఆర్థిక క్షీణత సంభవించవచ్చు. సురక్షితం కాని నీరు ప్రాణాంతకం కావచ్చు. ముఖ్యంగా పేదలకు తగినంత నీరు పారిశుధ్యం సరఫరా చేయడంలో తగినంత పురోగతి లేదు. రెండు బిలియన్లకుపైగా ప్రజలు నీటిఒత్తిడి ఉన్నదేశాలలో నివసిస్తున్నారు. ఇది వాతావరణ మార్పు, జనాభా పెరుగుదల ఫలితంగా కొన్ని ప్రాంతాలలో తీవ్రతరం అవుతుందని భావిస్తున్నారు. 2050 నాటికి ఐదు బిలియన్ల ప్రజలులేదా ప్రపంచ జనాభాలో మూడింట రెండువంతుల మంది కనీసం ఒకనెల నీటి కొరతను ఎదుర్కొంటారు. సముద్రాలు, సరస్సులు, నదులు, ప్రవాహాలు, రిజర్వాయర్‌లు, హిమానీనదాలు, పోలార్ఐస్‌క్యాప్స్, భూగర్భజలాలు వంటివి అన్నిరకాల నీటి వనరులను కలిగి ఉంటాయి. మహాసముద్రాలు భూమి మొత్తం ఉపరితలంలో దాదాపు 70.8 శాతాన్ని ఆక్రమించాయని, హైడ్రోస్పియర్‌లో 97 శాతం ఉంటుందని అంచనా వేయబడింది. సముద్రపు నీటిలో లవణీయత ఉంది. కాబట్టి ఇది మానవ వినియోగానికి చాలా తక్కువ. దాదాపు రెండు శాతం నీటి వనరులు పోలార్ ఐస్ క్యాప్స్, హిమానీనదాల రూపంలో మిగిలి ఉన్నాయి. అందువల్ల మొత్తం నీటి వనరులలో ఒక శాతం మాత్రమే మానవ వినియోగానికి, ఇతర అవసరాలకు మంచినీరుగా అందుబాటులో ఉంది. భౌతిక రూపంలో ఇది నీటి ద్రవ (సాధారణ నీరు), నీరు ఘన (మంచు) నీటి వాయువు( నీటి ఆవిరి) అనే మూడు వేర్వేరు రూపాల్లో ఉంటుంది. మూడు భౌతిక స్థితులు ఇంటర్ కన్వర్టిబుల్, ఉష్ణోగ్రతలపై ఆధారపడి ఉంటాయి. భారతదేశం ప్రపంచ జనాభాలో 18 శాతం మందిని కలిగి ఉంది. కానీ నీటి వనరులలో కేవలం నాలుగుశాతం మాత్రమే ఉంది. ఇది ప్రపంచంలోనే అత్యంత నీటి ఒత్తిడికి లోనవుతోంది. 1947లో స్వాతంత్ర్యం సిద్ధించే నాటికి కేవలం 34 కోట్లుగా ఉన్న దేశ జనాభా నేడు 140 కోట్లకు చేరుకొని ప్రపంచంలోనే అత్యధిక జనాభా గల దేశంగా మారింది. దేశ జనాభా పెరుగుదలతో నీటి వినియోగం కూడా అనూహ్యంగా పెరిగింది. ఒకపక్క అధిక జనాభా, మారుతున్న జీవనశైలి, శాస్త్ర సాంకేతిక రంగాల పురోగతి, పట్టణీకరణ, పారిశ్రామికాభివృద్ధి వలన భారీ పరిణామంలో నీటి వినియోగం అవుతుండగా, యధేచ్ఛగా అడవుల నరికివేత, అంతరిస్తున్న జీవ వైవిధ్యం, పర్యావరణ అసమౌతుల్యం, వాహన కాలుష్యం, మరోపక్క నటి ఎద్దడి కారణమవుతున్నాయి. 2020 నాటికి 700 కోట్లుగా ఉన్న ప్రపంచ జనాభా 2050 నాటికి 900 కోట్లకు పెరుగుతుందన్న అంచనానే తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. భారతదేశం వ్యవసాయాధారిత అయినందున దేశ నీటి నిల్వలో అత్యధికంగా వినియోగిస్తు



న్నది. ఒక అంచనా ప్రకారం గృహ అవసరాలకు 4.9, పరిశ్రమలకు ఐదు శాతం, నీటిపారుదలకు 78 శాతం, విద్యుత్ ఉత్పత్తికి 4.1 శాతం ఇతరాలకు 8 శాతం నీటి వినియోగం కలదు. ప్రపంచ వర్షపాతంలో భారతదేశం దాదాపు నాలుగు శాతాన్ని అందుకుంటుంది. ప్రతి వ్యక్తికి సంవత్సరానికి నీటి లభ్యతపరంగా ప్రపంచంలో 133వస్థానంలో ఉంది. భారతదేశం మొత్తం పునరుత్పాదక నీటి వనరులు సంవత్సరానికి 1,897 చ.కి.మీలుగా అంచనా వేయబడ్డాయి. 1961లో వార్షిక తలసరి మంచినీటి లభ్యత 5,177 క్యూబిక్ మీటర్లు. ఇది 2001లో 1,869 క్యూబిక్ మీటర్లకు తగ్గింది. ఇది 2025లో 1,341 క్యూబిక్ మీటర్లకు మరింత పడిపోయే అవకాశం ఉంది. అది 1,140 క్యూబిక్ మీటర్లు. తలసరి స్థాయి వెయ్యి క్యూబిక్ మీటర్లకు మరింత పడిపోయే అవకాశం ఉంది. అది మొత్తం దేశం ఆరోగ్యం, ఆర్థిక కార్యకలాపాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుందని సాధారణంగా ఊహించబడింది. ఈ స్థాయిలో భారతదేశం 25 శాతం భౌగోళిక ప్రాంతంలో నీటి సంక్షోభం కనిపిస్తుంది. ఇది మొత్తం జనాభాలో 21 శాతం మందిని ప్రభావితం చేస్తుంది. ఇప్పటికే దేశం భౌగోళిక ప్రాంతంలో 5.5 శాతం, జనాభాలో 7.6శాతం మంది నీటి నిల్వలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. లభ్యత 500 క్యూబిక్ మీటర్ల కంటే తక్కువ ఉంది. భారతదేశంలో వ్యవసాయంపై జాతీయ కమిషన్ ప్రకారం సగటు వర్షపాతం 400మిలియన్ హెక్టార్ మీటర్లు. అందులో 70 శాతం ఆవిరైపోతుంది. గృహ, పారిశ్రామిక అవసరాలకు నీటిపారుదల, నీటిని సద్వినియోగం చేసుకోవాలంటే ప్రాజెక్టులు నిర్మించాలి. 1951 నుండి 65 ప్రాజెక్టులు మాత్రమే పూర్తయ్యాయి. 181 ప్రాజెక్టుల నిర్మాణాలు నెమ్మదిగా జరుగుతున్నాయి. ఇదికాకుండా నీటి వనరులు మరింత లభ్యత కోసం భారతదేశంలో ప్రాజెక్టుల ఆధునీకరణ కూడా అవసరం. నీటి చట్టాన్ని సక్రమంగా అమలు చేయడం, నీటి కాలుష్యాన్ని నియంత్రించడానికి రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించాలి. చెట్ల పెంపకం నీటి వనరులను నిల్వ చేయడానికి ఉపయోగపడుతుంది. వాటర్‌షెడ్ నిర్వహణ కార్యక్రమాన్ని క్రమపద్ధతిలో నిర్వహించాలి. నీటి వినియోగంపై రైతుల్లో చైతన్యం తీసుకురావడం ప్రభుత్వ కర్తవ్యం. నీటి వనరులను శుద్ధి చేసే వినియోగం కోసం తిరిగి వినియోగించాలి. పర్యావరణ సమస్యలను సృష్టించకుండా ఆనకట్టల నిర్మాణం, తగిన నీటి విధానాన్ని అమలు చేయాలి. వాతావరణ మార్పులకు అనుగుణంగా అనువైన మార్పులు చేయాలి. నీటి వనరులను కాపాడేందుకు నదుల అనుసంధానం అవసరం. నీటి వనరుల కార్యక్రమం అమలుఒ స్వచ్ఛంద సంస్థలు ప్రాధాన్యత ఇవ్వాలి. రాష్ట్రాలు, దేశాల మధ్య నీటి వనరుల వివాదాలు నీటి వనరుల సమాన సక్రమ వినియోగం కోసం సద్వినియోగం చేసుకోవాలి. భవిష్యత్ తరాలకు నీటి ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి భారీ ప్రకటనలు ఇవ్వాలి. ఈ భూమిపై నీరు అనివార్యమైన సహజ వనరు. కాబట్టి నీటి వనరులను నిలబెట్టుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. జనాభా పెరుగుదల కారణంగా నీటి వనరుల వినియోగం కూడా పెరుగుతుంది. నీటి డిమాండ్‌ను తీర్చడానికి అందుబాటులో ఉన్న అన్ని నీటి వనరులను క్రమపద్ధతిలో ఉపయోగించుకోవాలి. పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వాలు సరైన చట్టాలను రూపొందించాలి. తగిన నీటి విధానాన్ని అనుసరించడం ద్వారా సుస్థిరత నీరు సాధ్యమవుతుంది. ●

# పాకిస్థాన్‌లో దారుణ పరిస్థితులు ‘ ఫ్రీ’ పిండి కోసం తొక్కిసలాట

## పండుగ పూట 11 మంది మృత్యువాత

**ఇస్లామాబాద్, మార్చి 30:** దాయాది దేశం పాకిస్తాన్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో మునిగిపోయింది. తినడానికి తిండి లేక పాకిస్తాన్ ప్రజలు ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. ఇక ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న పిండిని తీసుకోవడానికి జనం ఒక్కసారిగా ఎగబడడంతో తొక్కిసలాట జరిగి ఓ మహిళ సహా 11 మంది మృత్యువాతపడ్డారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వివరాల ప్రకారం, ఆర్థిక సంక్షోభం కారణంగా



ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగిపోవడంతో పాకిస్తాన్ ప్రజల పరిస్థితి దారుణంగా తయారైంది. సామాన్యులు తమ కనీస అవసరాలు తీర్చుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో పంజాబ్ ప్రావిన్స్‌లో ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న పిండిని తీసుకోవడానికి జనం ఒక్కసారిగా ఎగబడ్డారు. ఉచితంగా గోధుమ పిండిని సరఫరా చేసేందుకు వస్తున్న ఓ ట్రక్కుపైకి జనాలు ఎగబడ్డారు. రద్దీలో ఉన్న ట్రక్కుపైకి ఎక్కి బస్తాల కోసం తీవ్ర ప్రయత్నం చేశారు. దీంతో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఈ కారణంగా 11 మంది ప్రాణాలు కోల్పోయారు. పంజాబ్‌లోని సహివాల్, బహవల్పూర్, ముజఫర్‌గఢ్, ఒఖారా ప్రాంతాలతో పాటు, ఫైసలాబాద్, జెహానియాన్, ముల్తాన్ జిల్లాల్లో తొక్కిసలాట ఘటనలు చోటు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. మొత్తం 60 మందికిపైగా గాయపడ్డారని వెల్లడించారు. ఇదిలా ఉండగా, పాకిస్తాన్‌లో ద్రవ్యోల్బణం 50 యేళ్ల రికార్డుస్థాయికి చేరింది. దీంతో నిత్యావసరాల ధరలు చుక్కలను అంటుతున్నాయి. అయితే పవిత్ర రంజాన్ మాసం కావడంతో ప్రజలు తమకు కావాల్సిన వస్తువులను కొనకుండా ఉండలేని పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో ప్రజలకు ధరాభావం నుంచి కొద్దిగానైనా ఉపశమనం కల్పించేందుకు ప్రభుత్వం ఉచితంగా గోధుమ పిండిని సరఫరా చేస్తున్నది. దీంతో ఇలా తొక్కిసలాట జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోయారు.

# అంతర్గత వ్యవహారాల్లో విదేశీ శక్తులను ఆహ్వానిస్తున్న కాంగ్రెస్



## అదానీ అంశం పక్కదారిపట్టించేందుకే బిజెపి తప్పుడు ఆరోపణలు

## జర్మనీ విదేశాంగప్రతినిధి వ్యాఖ్యలపై కాంగ్రెస్, బిజెపి ట్వీట్ల వార్

**న్యూఢిల్లీ, మార్చి 30:** క్రిమినల్‌పరువునష్టంకేసులో రాహుల్‌గాంధీకి రెండేళ్ల జైలు,వెనువెంటనే లోక్‌సభ సభ్యత్వంపై అనర్హత వేటు అంశాలపై జర్మనీ విదేశాంగ చేసిన వ్యాఖ్యలపై ఇపుడు బిజెపి, కాంగ్రెస్‌లలో పోరాటంనడుస్తోంది. కాంగ్రెస్ పార్టీ విదేశీ శక్తులను భారత్‌లోజోక్యంకోసం ఆహ్వానిస్తోందంటూ అధికార పార్టీనేతలు ఆరోపిస్తే ప్రధాన అంశాలను పక్కదోవ పట్టించేందుకు అర్థరహితమైన ఆరోపణలుచేస్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీ ఘాటుగా కౌంటర్ ఇస్తోంది. సీనియర్ కాంగ్రెస్ నేత మాజీ సిఎం దిగ్విజయసింగ్ తన ట్వీట్‌లో జర్మనీ విదేశాంగశాఖకు, డిడబ్ల్యు పత్రిక ప్రధాన అంతర్జాతీయవ్యవహారాల సంపాదకునికి ధన్యవాదాలు తెలుపుతూ ట్వీట్‌చేసారు. రాహుల్‌గాంధీపై అనర్హత వేటు విషయంలో భారత్‌లోప్రజాస్వామ్యం రాజీపడుతోందన్న సందేహాలు ఉత్పన్నం అవుతున్నాయని, వాకర్ అందులో ట్వీట్‌చేసారు. అలాగే జర్మనీ విదేశాంగశాఖప్రతినిధి కూడా గాంధీ అనర్హతవేటుపై స్పందించిన వీడియోను తన ట్వీట్‌కు జతచేసారు. ఈ ట్వీట్‌ను దిగ్విజయ్ రీట్వీట్‌చేసి స్పందించారు. భారత ప్రతిపక్ష రాజకీయ నాయకుడు రాహుల్‌గాంధీపై మొదటిసారి విధించిన తీర్పును పరిశీలించామని, అలాగే ఆయన పార్లమెంటు సభ్యత్వంపై వేసిన అనర్హత వేటును కూడా పరిగణనలోనికి తీసుకున్నట్లు వ్యాఖ్యలుచేసారు. మాకుతెలిసినంత మేరకు గాంధీకి అప్పీలుచేసే అవకాశం ఉంది. తీర్పుపై అప్పీలుచేస్తున్నట్లు కూడా వెల్లడి అయింది. ఈ తీర్పు నిలబడుతుందా లేదా అన్నది అప్పీలులో తేలుస్తుంది. ఆ తర్వాత ఈ సస్పెన్షన్ ఉత్తర్వులకు ఎలాంటి ఆధారాలు ఉండవని ఆయన చెపుతున్న ట్వీట్‌ను కూడా పొందుపరిచారు. భారత్‌లో రాహుల్ గాంధీపై చర్యలకు న్యాయవ్యవస్థ స్వతంత్రత, ప్రాథమిక ప్రజాస్వామ్య మౌలిక సూత్రాలు సమానంగా వర్తిస్తాయని ఈ విదేశాంగప్రతినిధి పేర్కొన్నారు. ఈ ట్వీట్లపై బిజెపి నేతలు కాంగ్రెస్‌పార్టీ, దిగ్విజయసింగ్‌లపై నిప్పులు చెరిగారు. పార్టీ విదేశీ జోక్యాన్ని ఆహ్వానిస్తోందని, అంతర్గత వ్యవహారాల్లో విదేశీ జోక్యం సహించేదిలేదని ప్రకటించారు. కేంద్ర న్యాయశాఖమంత్రి కిరెన్‌రిజిజు దిగ్విజయ్‌ట్వీట్‌కు స్క్రీన్‌షాట్‌పెడుతూ విదేశీ శక్తులను భారత్ అంతర్గత వ్యవహారాల్లోకి జోక్యంకోసం ఆహ్వానించినందుకు రాహుల్‌గాంధీకి ధన్యవాదాలు అంటూ ట్వీట్‌చేసారు. విదేశీ శక్తు ప్రమేయంతో న్యాయవ్యవస్థ ప్రభావితం కాబోదని, విదేశీ ప్రమేయం ఎంతమాత్రం భారత్ సహించదంటూ ట్వీట్‌చేసారు. రిజిజు ట్వీట్‌పై కాంగ్రెస్ మీడియా అధినేత పవన్‌ఖేరా మరో ఘాటయిన కౌంటర్ ఇచ్చారు. ప్రధాన అంశంనుంచి పక్కదారిపట్టిస్తారెందుకని ప్రశ్నించారు. ప్రధాని మోడీజీ రాహుల్‌గాంధీ అదానీపై వేసిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేకపోతున్నారని, పైగా ఈ అంశంనుంచి ప్రజలను తప్పుదారిపట్టించేందుకు అనవసర రాద్ధాంతంచేస్తున్నారని చెపుతూ ముందు ఆప్రశ్నలకు సమాధానం చెప్పండని ఖేరా పేర్కొన్నారు. బిజెపి ఐటి చీఫ్ అమిత్ మాలవీయ కూడా ఇదేవిధంగా స్పందించారు. అంతర్గత వ్యవహారాల్లో విదేశీ శక్తులను ఆహ్వానిస్తున్నారంటూ దుయ్యబట్టారు. రాహుల్‌గాంధీ జటిలమైనవాటిలో, అమెరికా జోక్యం కోరారని, ఇపుడు దిగ్విజయసింగ్ జర్మనీని ఆహ్వానిస్తున్నారంటూ ఎద్దేవాచేసారు. బిజెపి ప్రతినిధి షెహజాద్‌పూనావాలా కూడా కాంగ్రెస్‌నేతల వ్యాఖ్యలు, ట్వీట్లపై ధ్వజమెత్తారు. భారత ఓటర్లు తిరస్కరిస్తే ఇపుడు విదేశీ శక్తుల ప్రమేయం ఆహ్వానిస్తున్న కాంగ్రెస్ వాస్తవ చిత్రం ఏమిటోప్రజలు గ్రహించాలన్నారు. అంతకుముందు అమెరికా విదేశాంగప్రతినిధి కూడా రాహుల్‌గాంధీ కోర్టు కేసును అమెరికా నిశితంగాపరిశీలిస్తున్నదని అన్నారు.



# పెరుగు ప్యాకెట్లపై హిందీ పేరు నిర్ణయంపై వెనక్కి తగ్గిన ఎఫ్ఎస్ఎస్ఎఐ

## తమిళనాట తీవ్ర ఆగ్రహంతో దారికొచ్చిన కేంద్ర సంస్థ

**చెన్నై, మార్చి 30:** పెరుగు ప్యాకెట్లపై హిందీ భాషను తప్పనిసరిగా వాడాలన్న నిర్ణయంపై భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఎఐ) వెనక్కి తగ్గింది. తమిళనాడులో ఈ అంశంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం కావడంతో ఎఫ్ఎస్ఎస్ఎఐ తన నిర్ణయాన్ని మార్చుకుంది. ఎఫ్ఎస్ఎస్ఎఐ ఇటీవల తమిళనాడు మిల్క్ ప్రొడ్యూసర్స్ ఫెడరేషన్‌కు పెరుగు ప్యాకెట్ల విషయంలో కొన్ని ఆదేశాలు జారీ చేసింది. పెరుగు ప్యాకెట్లపై ఇంగ్లీష్‌లో ఉన్న కర్డ్, తమిళంలో ఉన్న ‘తయిర్’ పేర్లను తొలగించి, హిందీ పేరు ‘దహీ’ ఉపయోగించాలని ఆదేశించింది. ఒక్క పెరుగు విషయంలోనేగాక, నెయ్యి, చీజ్‌లాంటి డైరీ ఉత్పత్తుల పేర్లను కూడా ఇలాగే హిందీలోకి మార్చాలని ఎఫ్ఎస్ఎస్ఎఐ ఆదేశించింది. ఎఫ్ఎస్ఎస్ఎఐ ఆదేశాలపై తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌సహా పలువురి నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. ‘హిందీని బలవంతంగా మాపై రుద్దాలనే వారి పట్టుదల మరింత పెరుగుతోంది. చివరకు పెరుగు ప్యాకెట్‌పైనా మా సొంత భాషలో ఉన్న పేరును మార్చేసి హిందీలో రాయమని చెబుతున్నారు. మాతృభాషల పట్ల ఇలాంటి నిర్లక్ష్యం తగదు. దీనికి బాధ్యులైనవారిని దక్షిణాది శాశ్వతంగా బహిష్కరిస్తుంది’ అని స్టాలిన్ మండిపడ్డారు. తమిళనాడు బిజెపి అధ్యక్షుడు అన్నామలై కూడా ఎఫ్ఎస్ఎస్ఎఐ నిర్ణయాన్ని వ్యతిరేకించారు. ప్రాంతీయ భాషలను ప్రోత్సహించాలన్న ప్రధాని మోడీ విధానాలకు ఇది విరుద్ధంగా ఉంది. ఈ ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాల్సి అని అన్నామలై డిమాండ్ చేశారు. మరోవైపు తాము ‘దహీ’ అనే హిందీ పేరును వినియోగించమని తమిళనాడు పాల ఉత్పత్తిదారుల సమాఖ్య స్పష్టం చేసింది.

# అబూదాబి యువరాజుగా షేక్ ఖాలేద్



**దుబాయి, మార్చి 30:** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు తన వారసుడిని ప్రకటించారు. అబూదాబి క్రౌన్‌ప్రిన్స్‌గా తన కుమారుడు షేక్ ఖాలేద్‌ను అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జాయేద్ అల్‌నహ్యాన్ ప్రకటించారు. ఎమిరేట్స్ రాజధాని అబూదాబిలో ఎమిరేట్స్ అధ్యక్షుడు పలు కీలక పదవుల్లో నియామకాలు కూడా వెల్లడించారు. ఎంబిజడ్‌గా పిలువబడే షేక్ మహ్మద్ అబూదాబి పాలకునిగా కూడా కొనసాగుతున్నారు. ఆయన సోదరుడు షేక్ మన్సూర్ బిన్ జాయేద్ అల్ నహ్యాన్‌ను యుఎఇకి ఉపాధ్యక్షుడిగాప్రకటించారు. అలాగే దుబాయి పరిపాలనకుడు షేక్ మహ్మద్‌బిన్ రషీద్ ఆల్‌మఖ్తూమ్‌కు కూడా పదోన్నతి కల్పించారు. అధ్యక్షుడి ఇద్దరు సోదరులు షేక్ తనహూమ్ బిన్ జాయేద్ అల్ నహ్యాన్, హాజ్జాబిన్ జాయాద్ అల్‌నహ్యాన్‌లను అబూదాబి డిప్యూటీ రూలర్లుగా ప్రకటించారు. అబూదాబి రూలర్‌గా ఉన్న ఎంబిజడ్ తర్వాత యుఎఇ అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. యుఎఇ సమాఖ్యలోని ఏడుగురు పరిపాలకులు ఈగ్రూప్‌లో ఉంటారు. గత ఏడాదిమేనెలలోనే ఆయన సోదరుడు షేక్ ఖలీఫా బిన్ జాయేద్ మరణం తర్వాత ఎంబిజడ్ రూలర్, అధ్యక్షుడిగా వెలుగులోకి వచ్చారు. తెరవెనుక పాలన వ్యవహారాలన్నీ గతంలో ఆయనే చూసేవారు. మధ్యప్రాచ్యం పునఃసమన్వయానికి కీలకపాత్రపోషించారు. ఇజ్రాయిల్‌తో కొత్త యాంటి ఇరాన్ సమీకరణాలుకూడా అప్పుడే సృష్టించబడ్డాయి. అబూదాబి అనేక సావరిన్ వెల్త్‌ఫండ్స్ కూడా పర్యవేక్షిస్తోంది. ప్రపంచంలోనే అత్యంత సంపన్నులైన ఇన్వెస్టర్లు ఇక్కడ ఉన్నారు. అంతేకాకుండా రెండు అతిపెద్ద ప్రభుత్వ ఫండ్స్‌ను ప్రక్షాళనచేసింది. యుఎఇ జాతీయ భద్రతా సలహాదారు షేక్ తనహూంమ్ సెక్యూరిటీ వ్యవహారాలతోపాటు మొత్తం వాణిజ్యసామ్రాజ్యంకూడా పర్యవేక్షిస్తారు. అబూదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా ఆయన్ను అధ్యక్షుడు ఎంబిజడ్ నియమించారు. అంతేకాకుండా ఎమిరేట్స్‌లోని మూడో అతిపెద్ద ఫండ్‌కు ఆయన ఛైర్మన్‌గాకూడా కొనసాగుతారు. అలాగే మాంచెస్టర్ సిటీ ఫుట్‌బాల్‌క్లబ్ యజమానిగా షేక్ మన్సూర్‌స్థానంలో ఇపుడు ఎంబిజడ్ వచ్చారు. అబూదాబి రెండో అతిపెద్ద ప్రభుత్వ ఫండ్ ముబాదాలాకు ఛైర్మన్‌గాకూడా కొనసాగుతారు.


# భారత్, పాక్ సరిహద్దుల్లో భారీ పేలుడు గాలింపుల్లో గ్రెనేడ్ స్వాధీనం

**కతువా(జమ్ము), మార్చి 30:** జమ్ముకాశ్మీర్‌లోని కతువాజిల్లాలో ఉన్న భారత్ పాకిస్థాన్ సరిహద్దువద్ద శక్తివంతమైన పేలుడు సంభవించడంతో సరిహద్దు అధికారులు అప్రమత్తం అయ్యారు. హీరానగర్‌లో జరిగిన ఈ పేలుడుతో చుట్టుపక్కల మొత్తం గాలించిన బల గాలకు ఒక గ్రేనేడును కూడా స్వాధీనంచే సున్నారు. కేవలం స్థానికులను భయకంపితులు చేసేందుకే ఈ భారీ పేలుడునుసృష్టించారని అధికారులు పేర్కొంటున్నారు. జమ్ము అదనపుడిజిపి ముఖేష్ సింగ్ మాట్లాడుతూ పేలుడు తరహా భారీ శబ్దం బిపిపి సన్యాల్‌ప్రాంతంలో వినిపించడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారన్నారు. హీరానగర్‌లోని అంతర్జాతీయ సరిహద్దు వద్దనే ఈ పేలుడు జరిగిందన్నారు. సమాచారం అందిన వెంటనే ఎస్ఎస్‌పి శివదీప్ సింగ్ జామ్వాల్ ప్రాంతానికి వెళ్లారని, తనిఖీలుప్రారంభించారన్నారు. ఆప్రాంతంలోనే ఒక శక్తివంతమైన గ్రేనేడ్‌ను స్వాధీనం చేసుకున్నామని,గాలింపు కొనసాగుతోందన్నారు. రాత్రి వేళ 9.30 గంటలప్రాంతంలో భారీ పేలుడు వచ్చిందని, బాంబ్‌స్క్వాడ్ టీమ్ ఆప్రాంతంలో నమూనాలు సేకరించి పరీక్షలకు పంపించిందని ఎస్ఎస్‌పి తెలిపారు. సెక్యూరిటీ దళాల ఉనికిని గుర్తించేందుకే ఈగ్రేనేడును ఈప్రాంతంలో వదిలి వెళ్లినట్లు భావిస్తున్నామని ఎస్ఎస్‌పి తెలిపారు. పోలీస్‌పోస్టుకు సమీపంలో ఈపేలుడు జరిగిందని, పోస్టు లక్ష్యంగా పేలుడు జరిగినట్లు అనుమానిస్తున్నట్లు తెలిపారు. ముందురోజు మా బలగాలు ఈప్రాంతంలో గాలించాయని, అందువల్లనే ఒక గ్రేనేడ్‌ను వదిలి ఉంటారని భావిస్తున్నట్లు తెలిపారు. ఆ తర్వాతనే శక్తివంతమైన పేలుడు జరిగిందన్నారు. ఇప్పటివరకూ ఎలాంటిగాయాలు లేవని, గాలింపును మరింత ముమ్మరంచేసామన్నారు. సరిహద్దుల్లో చొరబాట్లకోసమే ఈ పేలుడు జరిగి



ఉంటుందన్న కోణంలోకూడా దర్యాప్తు చేస్తున్నామన్నారు. సనియాల్‌గ్రామ నివాసి, బిడిసి ఛైర్మన్ రామ్‌లాల్ కాలియా మాట్లాడుతూ బోర్డర్‌పోస్టుకు 300 మీటర్ల దూరంలోని వ్యవసాయ క్షేత్రంలో ఈపేలుడు సంభవించిందని సమాచారం పోలీస్‌పోస్టుకు తెలిపినట్లు చెప్పారు. గంటనర్నకే ఆప్రాంతానికి చేరుకుని దర్యాప్తుచేస్తే వ్యవసాయ క్షేత్రంలో పెద్ద గుంత పడినట్లు గుర్తించామని ఎస్ఎస్‌పి తెలిపారు.

# హెచ్‌వన్‌బి వీసాదారులకు గుడ్‌న్యూస్ జీవిత భాగస్వాములు ఉద్యోగం చేయొచ్చు!




**వాషింగ్టన్, మార్చి 30:** అమెరికాలో హెచ్‌వన్‌బి వీసాతో ఉద్యోగం చేస్తున్న వారికి గుడ్‌న్యూస్. ఈ వీసాదారుల భాగస్వాములు కూడా అమెరికాలో ఉద్యోగం చేయొచ్చని అక్కడి న్యాయస్థానం తీర్పు వెలువరించింది. దీంతో అమెరికాలో ఉద్యోగం చేస్తున్న వేలాదిమంది భారతీయులకు ప్రయోజనం కలుగనుంది. భారతీయులతో పాటు అమెరికాలో పనిచేస్తున్న విదేశీయులు అందరికీ ఈ తీర్పు మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. అమెరికాలో పనిచేసే విదేశీ నిపుణులకు ఇచ్చే వీసానే హెచ్‌వన్‌బి ఈ వీసాతో అమెరికాలో అడుగుపెట్టే ఉద్యోగస్తులు తమ భాగస్వాములను కూడా తీసుకెళ్లొచ్చు. వారికి అమెరికా ప్రభుత్వం హెచ్ 4 వీసా ఇస్తుంది. ఈ హెచ్4 వీసాతో అమెరికాలో ఉంటున్నవారు నిబంధనల ప్రకారం, ఉద్యోగం చేయడానికి అవకాశం లేదు. అయితే బరాక్ ఒబామా హయాంలో ఈ రూల్స్‌కు సవరణలు చేశారు. దీంతో వేలాది మంది హెచ్‌ఒ వీసాదారులు ఉద్యోగం చేసే వీలు కలిగింది. ఒబామా సర్కారు నిర్ణయాన్ని ‘సేవ్ జాబ్స్ యుఎస్ఎ’ సంస్థ కోర్టులో సవాల్ చేసింది. హెచ్ 4 వీసాదారులకు ఉద్యోగం చేసే అవకాశం కల్పించడం వల్ల అమెరికా పౌరులు నష్టపోతున్నారని, వారి ఉద్యోగాలను ఈ హెచ్ 4 వీసాదారులు లాక్కుంటున్నారని వాదించింది. దీనిపై అమెజాన్, ఆపిల్, గూగుల్, మైక్రోసాఫ్ట్ తదితర అంతర్జాతీయ కంపెనీలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. కోర్టులో ప్రతివాదులుగా తమ వాదనలు వినిపిస్తూ, హెచ్4 వీసాదారులకు

# ఒక్కరోజులో కరోనా కేసులు 3008, మృతి ఆరుగురు - దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,47,12,692

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్30:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 3008 కేసులు నమోదయ్యాయి. మృతి ఆరుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,12,692కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,68,321 మంది కోలుకోగా 13,509 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,862కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.79 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,42,992కి చేరగా,79,92,045 మంది వరకు కోలుకున్నారు.1,48,441మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,35,264కి చేరింది.అందులో 67,60,258మంది కోలుకున్నారు.71,617మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,76,815కి చేరింది.
అందులో 40,35,586 మంది కోలుకున్నారు.40,322మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,96,528కి చేరింది.అందులో 35,57,789 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

# రాహుల్ గాంధీపై దావా వేస్తా: లలిత్ మోడీ



**న్యూఢిల్లీ, మార్చి 30:** మోడీ ఇంటిపేరుపై చేసిన వ్యాఖ్యల కారణంగా తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. ఇలాంటి సమయంలో ఐపిఎల్ సృష్టికర్త, మాజీ ఛైర్మన్ లలిత్ మోడీ రాహుల్‌పై తీవ్రంగా మండిపడ్డారు. మనీలాండరింగ్ వ్యవహారంలో తనపై అసత్య, నిరాధార ఆరోపణలు చేస్తున్నందుకు గానూ, కాంగ్రెస్ నేతపై పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. ఈ మేరకు వరుస ట్వీట్లలో రాహుల్, కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. ‘నేను న్యాయప్రక్రియ నుంచి పారిపోయానని గాంధీ మద్దతుదారులు, ప్రతి ఒక్కరూ ఆరోపణలు చేస్తున్నారు. ఎందుకు? ఎలా? రాహుల్ గాంధీ మాదిరిగా, ఇప్పటి వరకు నేను ఏ కేసులోనైనా దోషిగా తేలానా? ప్రతిపక్ష నేతలు ఏమీ చేయలేక ఇలా అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని ఇప్పుడు సామాన్య పౌరుడు కూడా అర్థం చేసుకోగలడు. ఈ తప్పుడు ఆరోపణలకుగానూ రాహుల్‌కు వ్యతిరేకంగా నేను యూకే కోర్టుకు వెళ్లాలని నిర్ణయించుకున్నా. అప్పుడైనా ఒక బలమైన ఆధారాలతో రావాల్సి ఉంటుంది. అవి దొరక్క ఆయన ఫూల్ అవడం నేను చూస్తాను. గాంధీ కుటుంబానికి సన్నిహితులైన చాలా మంది కాంగ్రెస్ నేతలకు విదేశాల్లో ఆస్తులున్నాయి. మీ అసత్య ఆరోపణలతో ప్రజలను తెలివితక్కువ వారిని చేయలేరు. తాము మాత్రమే ఈ దేశాన్ని పాలించేందుకు అర్హులమని గాంధీ కుటుంబం భావిస్తోంది” అని లలిత్ మోడీ ఘాటు విమర్శలు చేశారు. గత 15 యేళ్లలోనే నేను ఒక్క రూపాయి కూడా అక్రమంగా దోచుకున్నట్లు ఇప్పటి వరకు నిరూపణ కాలేదు. అయితే నిజమేంటంటే, దాదాపు 100 బిలియన్ డాలర్లను సంపాదించి పెట్టిన ప్రపంచంలోనే అత్యంత గొప్ప క్రీడా టోర్నీని నేను నిర్వహించాను. 1950 నుంచి కాంగ్రెస్ ఈ దేశం కోసం చేసిన దానికంటే ఎక్కువగా, వారి ఊహలకు మించి మోడీ కుటుంబం ఈ దేశానికి సేవ చేసింది. నేను కూడా ఎక్కువే చేశాను.

# నిర్మలాజీ.. మీరు గ్రేట్! - పాప కోసం రూ.7లక్షలు వదిలేశారు: శశిథరూర్



**న్యూఢిల్లీ, మార్చి 30:** కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ ట్విట్టర్ వేదికగా ఒక గుడ్‌న్యూస్‌ను పంచుకున్నారు. అలాగే ఆ మంచికి కారణమైన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలియచేశారు. అరుదైన కేన్సర్‌తో బాధపడుతోన్న ఒక చిన్నారికి మంత్రి అందించిన తోడ్పాటే థరూర్ స్పందనకు కారణమైంది. అది ఏంటంటే.. కొద్దిరోజుల క్రితం నావద్దకు ఒక యువజంట వచ్చింది. వారి కుమార్తె నిహారిక అరుదైన కేన్సర్‌తో బాధపడుతున్నట్లు చెప్పారు. ఆమె చికిత్సకు వాడే ఒక ఇంజెక్షన్ ఖరీదు రూ.65 లక్షలు. ఆ మొత్తాన్ని క్రౌడ్ ఫండింగ్, దాతల సహాయంతో ఎలాగోలా సమకూర్చుకున్నారు. అయితే దిగుమతి చేసుకున్న ఆ ఇంజెక్షన్‌కు అదనంగా రూ.ఏడు లక్షల జీఎస్‌టి పడుతుందని చెప్పారు. అంతమొత్తాన్ని తాము భరించలేమని ఆవేదన వ్యక్తం చేస్తూ నా సహాయం కోరారు. ఈ విషయంపై నేను వెంటనే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాశాను. మానవతా సాయం కింద మినహాయింపు ఇవ్వాలని అందులో కోరాను అని థరూర్ తెలిపారు. అయితే నాకు మంత్రి నుంచి ఎలాంటి సమాధానం రాలేదు. దాంతో ఆమెకు ఫోన్ చేసి, ఆ ఔషధం కస్టమ్స్ కస్టడీ నుంచి త్వరగా విడిపించాల్సిన ఆవశ్యకతను, ఆలస్యమైతే ఆ మందు పాడవుతుందని చెప్పాలని నిర్ణయించుకున్నాను. ఈ క్రమంలో మరోసారి ఆ లేఖను పంపగా, అరగంటలో సమాధానం వచ్చింది. ఆమె సెక్రటరీ నాకు ఫోన్ చేశారు. మంత్రి సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇండైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ కస్టమ్స్ ఛైర్మన్‌తో మాట్లాడారని చెప్పారు. ఆ వెంటనే మార్చి 28 రాత్రి ఏడుగంటలకు వారికి జిఎస్‌టి మినహాయింపు లభించింది. ఈ చర్యతో ప్రజలకు ప్రభుత్వం, రాజకీయాలు, మానవత్వంపై ఉన్న నమ్మకాన్ని నిలిపిఉంచారు అంటూ మంత్రికి కృతజ్ఞతలు తెలియచేశారు. ఇక చిన్నారి మోములో చిరునవ్వు కోసం కేంద్ర ఆర్థిక శాఖ రూ.7లక్షలు వదులుకుందని చెప్పారు. అలాగే గుడ్‌న్యూస్ స్టోరీ అంటూ ఈ వివరాలను వెల్లడించారు.

# ప్రపంచదేశాల్లో 63.36 కోట్లకుపెరిగిన కేసులు 68.29 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మార్చి 30:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. వివిధ రకాల వేరియంట్ల వైరస్‌తోపాటు ఇన్‌ఫ్లుయేంజా కేసులు కూడా భారీ సంఖ్యలో నమోదవుతుండటంతోప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. గురువారం నాటికి ప్రపంచంలో మొత్తం 63.36 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 68.29 లక్షలమంది చనిపోయారు. మరో 39,966 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 65.66 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.02 కోట్లమందివరకూ ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 24.77 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 20.29 లక్షలమందిచనిపోయారు. మరో 6457 మందిపరిస్థిఇ ఆందోళనగా ఉంది. రికవరీలు 24.33 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.21 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.56 కోట్లకుపైగా కేసులు వెలుగులోకి రాగా వారిలో 16.21 లక్షలమంది చనిపోయారు. మరో 7174 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.11 కోట్లవరకూ కోలుకోగా మరో 28.30 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.52కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.40 లక్షలమంది చనిపోయారు. మరో 15,568 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.98 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.83 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 13.52 లక్షల మంది చనిపోయారు. మరో 10,156 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 6.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,72,898 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,662 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,70,944 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# ఫోన్‌లో అశ్లీల దృశ్యాలు చూస్తున్న - బిజెపి ఎమ్మెల్యే వీడియో వైరల్

**అగర్తలా, మార్చి 30:** అసెంబ్లీలో కూర్చొని అశ్లీల దృశ్యాలను స్మార్ట్‌ఫోన్‌లో చూస్తూ బిజెపి ఎమ్మెల్యే ఒకరు దొరికిపోయారు. ఆయన వ్యవహారాన్ని చిత్రీకరించిన తోటి ఎమ్మెల్యే ఎవరో ఆ వీడియోను సోషల్ మీడియాలో పెట్టడంతో వైరల్ అయింది. ప్రజా సమస్యలపై చర్చించాల్సినచోట ఆ ఎమ్మెల్యే వ్యవహరిస్తున్న



తీరుపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. త్రిపురలోని బాగ్‌బస్సా నియోజకవర్గం నుంచి ఎన్నికైన ఆ ఎమ్మెల్యే పేరు జాదవ్‌లాల్‌నాథ్. సభా కార్యకలాపాలు జరుగుతున్న సమయంలో ఆ ఎమ్మెల్యే అశ్లీల వీడియోలు చూడటం గమనార్హం. ఆయన వెనకాల కూర్చున్న ఎవరో ఆ దృశ్యాలను చిత్రీకరించినట్లు అర్థమవుతోంది. దీనిపై ఆ ఎమ్మెల్యే నుంచి వివరణ కోరినట్లు బిజెపి వర్గాలు తెలిపాయి. దీనిపై ఆ ఎమ్మెల్యే ఏం సమాధానం చెబుతారో చూడాలి. ఇలాంటివారు ఇతర రాష్ట్రాల్లోనూ గతంలో దొరికిపోయారు. 2012లో కర్నాటక అసెంబ్లీలో బిజెపికి చెందిన ఇద్దరు మంత్రులు అశ్లీల వీడియోలు చూస్తూ దొరికారు. దాంతో, వారిద్దరూ ఆ తర్వాత పదవులకు రాజీనామా చేయాల్సి వచ్చింది. అయితే, ఆ తర్వాత జరిగిన విచారణలో వారు ఎలాంటి తప్పూ చేయలేదని తేల్చారు.



# ఫిలిప్పైన్స్ నౌకలో అగ్నిప్రమాదం 31మంది మృతి

**మనీలా, మార్చి 30:** ఫిలిప్పైన్స్‌లో విషాదం చోటుచేసుకుంది. స్థానిక దీవుల మధ్య ప్రయాణించే ఓ నౌకలో అగ్ని ప్రమాదం జరగడంతో 31మంది మృతి చెందారు. మృతుల్లో ఆరు నెలల చిన్నారి కూడా ఉంది. దక్షిణ ఫిలిప్పైన్స్‌లోని బసిలాన్ ద్వీపం వద్ద బుధవారం రాత్రి ఎంవీ లేడీమేరీ జాయ్ 3 అనే ప్రయాణీకుల నౌకలో మంటలు చెలరేగాయి. ఆ సమయంలో ప్రయాణీకుల్లో చాలామంది ఫెర్రీలోని కింది డెక్‌లో ఎసి క్యాబిన్స్‌లో నిద్రలో ఉన్నారు. అగ్ని ప్రమాదం జరిగిందని తెలియగానే..తప్పించుకునే క్రమంలో నీళ్లలోకి దూకారు. వారిలో 10మంది మృతి చెందారు. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని గురువారం తెల్లవారుజామువరకల్లా మంటల్ని అదుపులోకి తెచ్చారు. నౌకలో పరిశీలించగా కాలిపోయినస్థితిలో 21 మృతదేహాలు లభించాయని కోస్ట్‌గార్డ్ అధికారులు తెలిపారు. ఈ ప్రమాదం నుంచి 35మంది సిబ్బందిసహా మొత్తం 230మంది ప్రాణాలతో బయటపడ్డారు.

# డికె శివకుమార్‌తో విభేదాలు లేవు సిఎం రేసులో నేనే ఉన్నా :సిద్ధరామయ్య



**బెంగళూరు, మార్చి 30:** కర్ణాటక అసెంబ్లీకి షెడ్యూల్ విడులయింది. మే 10న ఎన్నికలు జరుగనుండగా మే 13న ఫలితాలు వెలువడనున్నాయి. అధికార బిజెపి, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీల మధ్య హోరాహోరీ పోటీ జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కెపిసిసి అధ్యక్షుడు డికెశివకుమార్ సిఎం రేసులో ఉన్నారు. తాజాగా మీడియాతో సిద్ధరామయ్య మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి పదవి కోసం తనతోపోటీ పడుతున్న డికె శివకుమార్‌తో తనకు ఎలాంటి విభేదాలు లేవని చెప్పారు. తాను వందశాతం సిఎం అభ్యర్థినేనని అయితే ముఖ్యమంత్రి పదవి కోసం శివకుమార్ పోటీ పడుతున్నారని అన్నారు. సిఎం పదవికోసం తనతో పోటీ పడే వారితో తనకు ఎలాంటి సమస్యలు లేవని చెప్పారు. డికెతో తనకు మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. ఎన్నికలు ముగిసిన తర్వాత శాసనసభా పక్ష నేతను పార్టీ ఎమ్మెల్యేలు ఎన్నుకుంటారని చెప్పారు. ముఖ్యమంత్రి అభ్యర్థిని కాంగ్రెస్ ఎప్పుడూ ముందుగా ప్రకటించలేదన్నారు.

# ఎన్టీఆర్ విజయవాడ జిల్లా పోలీసు కమీషనరేట్ పరిధిలో ఏప్రిల్1 నుంచి 144సెక్షన్ అమలు

**విజయవాడ,మార్చి30,ప్రభాత వార్త ప్రతినిధి:** శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా, ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా ఎన్టీఆర్ విజయవాడ జిల్లా పోలీసు కమీషనరేట్ పరిధిలో 144 సెక్షన్ విధించారు. పోలీస్ కమీషనర్, మెట్రోపాలిటిన్ ప్రాంత అదనపు జిల్లా మేజిస్ట్రేట్ కాంతి రాణా టాటా తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి మే 20 వరకు మొత్తం 50 రోజుల పాటు 144 సెక్షన్‌ను విధిస్తున్నామని వెల్లడించారు. వన్ టౌన్, కొత్తపేట, గవర్నర్‌పేట, సూర్యారావుపేట, సత్యనారాయణపురం, కృష్ణలంక, మాచవరం, పటమట, గుణదల, అజిత్‌సింగ్‌నగర్, నున్న, భవానీపురం, ఇబ్రహింపట్టణం తదితర పోలీస్‌స్టేషన్ పరిధిలో నలుగురు అంతకు మించి జనం గూమికూడరాదని స్పష్టం చేసారు. కర్రలు, రాళ్ళు, ఇతర మారణాయుధాలు పట్టుకుని తిరగరాదని స్పష్టం చేసారు. నిషేదాజ్ఞలను అతిక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణోత్సవం
## పట్టు వస్త్రాలను సమర్పించిన మంత్రి బొత్స


పట్టు వస్త్రాలను తీసుకువస్తున్న మాజీ మంత్రి బొత్సదంపతులు - సీతారాముల కళ్యాణోత్సవం

**నెల్లిమర్ల, మార్చి 30 ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం విజయనగరం జిల్లా రామతీర్థం రామస్వామి వారి దేవస్థానం వద్ద గురువారం నాడు శ్రీరామ నవమి వేడుకలు అత్యంత వైభవోపేతంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా దేవస్థానం వెనుక వైపు ఉన్న ఖాళీ స్థలంలో ప్రత్యేకంగా పూలతో అలంకరించినవేదికపై వేలాది మంది భక్తుల సమక్షంలో సీతారాముల కల్యాణోత్సవం ఘనంగా జరిగింది. ఈ కళ్యాణోత్సవాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. విశ్వక్షేణపూజతో ప్రారంభించి తలంబ్రాలు వరకు సుమారు మూడున్నర గంటల పాటు అర్చకులు నిర్వహించిన కళ్యాణోత్సవాన్ని భక్తులు కనులార్పకుండా తిలకించి తరించారు. సుమారు 10.30 గంటల సమయంలో ప్రారంభమయిన కళ్యాణోత్సవం 2.30 వరకు కొనసాగింది. ప్రధానంగా జీలకర్ర బెల్లం, మంగళసూత్ర ధారణ, ముత్యాల తలంబ్రాలు చల్లుకునే ప్రక్రియలను చూసి భక్తులు ఆనంద పరవశులయ్యారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను , ముత్యాలను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, సీనియర్ ఎంఎల్‌ఎ బొత్స సత్యనారాయణ, ఝాన్సీలక్ష్మి దంపతులు అర్చకులకు అందజేశారు. బొత్స దంపతులతో పాటు పలువురు జిల్లా ప్రముఖులు కళ్యాణోత్సవం పూర్తయిన వరకు ఉండి తిలకించారు. అలాగే ఎంఎల్‌ఎ బడ్డుకొండ అప్పలనాయుడు దంపతులు కూడా పట్టువస్త్రాలను సమర్పించారు. రాష్ట్ర సాధుపరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద స్వామి కూడా స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ వేడుకలకు జిల్లా నలుమూలల నుంచి సుమారు 25 వేల మంది వరకు వచ్చారని అంచనా. వీరికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా టెంట్ హౌస్ ఏర్పాట్లు చేశారు. టెంట్‌లో కుర్చీలు వేశారు.
రామనామ స్మరణంతో ఆ ప్రాంతం మార్మోగింది. ఈ వేడుకలు దేవస్థానం ఇఓ బిహెచ్‌ఎస్ఎన్ కిషోర్‌కుమార్ పర్యవేక్షణలో అర్చకులు ఖండవిల్లి సాయిరామాచార్యులు, గొడవర్తి నరసింహాచార్యులు, పాణంగిపల్లి ప్రసాద్, పవన్‌కుమార్, రామ్‌గోపాల్ తదితరులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వంశపార ంపర్య ధర్మకర్త పూసపాటి అశోక్‌గజపతిరాజు హాజరు కాలేదు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావడంతో ప్రధాన ఆలయంలో దర్శనాల సమయంలో రద్దీ ఏర్పడింది. తలంబ్రాల కోసం భక్తులు ఎగబడ్డారు. క్యూలైన్ వద్ద తోపులాట జరిగింది. పలు స్వచ్ఛంద సంస్థలు భక్తులకు భోజనాలు, పులిహోర ప్యాకెట్లు , మజ్జిగ ప్యాకెట్లు ఉచితంగా పంపిణీ చేశారు.
ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఇన్‌చార్జ్ సిఐ లక్ష్మణరావు ఆద్వర్యంలో నెల్లిమర్ల ఎస్‌ఐ నారాయణరావు గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు. రామతీర్థంలో గురువారం జరిగిన శ్రీరామ నవమి వేడుకలతో పాటు సీతారాముల కళ్యాణోత్సవాలను తిలకించేందుకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఝాన్సీలక్ష్మి దంపతులతో పాటు ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, నెల్లిమర్ల ఎంఎల్‌ఎ బడ్డుకొండ అప్పలనాయుడు, ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు), జెసి మయూర్ అశోక్, ఎంపీపీ అంబళ్ల సుధారాణి, దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, మత్స సత్యనారాయణ, విజయ, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, ట్రస్టు బోర్డు డైరెక్టర్లు, విజయనగరం ఆర్‌డిఓ సూర్యకుమారి, తహసీల్దార్ రమణరాజు, నగర పంచాయితీ కమీషనర్ బాలాజీ ప్రసాద్, ఎంపీడీఓ గిరిబాల, ఇఓపిఆర్‌డి భానోజీరావు, నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు తదితరులు హాజరయ్యారు. సాయంత్రం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, పుష్పాంజలి దంపతులు
సీతారాములను దర్శించుకున్నారు, అలాగే ఉదయం టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు, నెల్లిమర్ల మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, పార్టీ నాయకులు కంది చంద్రశేఖర్, గేదెల రాజారావు, లెంక అప్పలనాయుడు, లెంక హైమావతి తదితరులు సీతారాములను దర్శించుకున్నారు.

# రాజధాని విషయంలో సిఎం జగన్ మంకుపట్టు వీడాలి
## సిపిఐ రాష్ట్ర సమితి కార్యదర్శి కె.రామకృష్ణ

**విజయవాడ,మార్చి30,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా ఆమోదం లేకున్నా సీఎం జగన్‌కు విశాఖలో కార్యనిర్వాహక రాజధాని ఏర్పాటుకు చేస్తున్న ఆలోచన మానుకోవాలని సీపీఐ రాష్ట్ర సమితి కార్యదర్శి కె.రామకృష్ణ హితవు తెలిపారు. ఆయన అమరావతిని రాజధానిగా కొనసాగించాలంటూ రైతుల చేపట్టిన ఉద్యమం 1200ల రోజులకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉగాది తరువాత నుంచి విశాఖ నుంచి కార్య నిర్వహణ చేపడతానని సీఎం జగన్ ప్రకటించినప్పటికి, పట్టభద్రుల ఎంఎల్‌సీ ఎన్నికల్లో అనుకూల ఫలితాలు రాలేదన్నారు. తాడేపల్లి సొంత ఇంటిని కట్టుకున్న సీఎం జగన్ అమరావతి మద్దతన్నట్లుగా గత ఎన్నికలకు ముందు వ్యవహరించారన్నారు. తీరా అధికారంలోకి వచ్చిన తరువాత పరిపాలనా వికేంద్రీకరణ పేరిట మూడు రాజధానులంటున్నారన్నారు. అమరావతినే రాజధానిగా అభివృద్ధి పరచాలని హైకోర్టు చెప్పినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం లెక్కచేయకుండా సుప్రీం కోర్టును ఆశ్రయించిందన్నారు. ఆ కోర్టు కేసును విచారిస్తున్నా, హైకోర్టు తీర్పుపై స్టే ఇవ్వాలేదన్నారు. సీఎం జగన్ మూడు రాజధానుల విషయంలో ప్రజల మద్దతులేదన్న విషయాన్ని విజ్ఞతతో ఆలోచించి విరమించుకోవాలన్నారు. అమరావతి రాజధాని అంశానికి మద్దుతు విషయంలో సీపీఐ మాటకు కట్టుబడి ఉందన్నారు. అమరావతి రాజధాని విషయంలో సుప్రీం కోర్టు తీర్పు రైతులకే అనుకూలరీతిలో ఉంటుందన్నారు.


నారాలోకేష్‌కు స్వాగతం పలుకుతున్న పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్

# నారా లోకేష్‌కి ఘనంగా స్వాగతం పలికిన మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్

**అనంతపురం, మార్చి 30 ప్రభాతవార్త బ్యూరో** టిడిపి రాష్ట్ర యువనేత నారా లోకేష్ పాదయాత్ర యువగళం గురువారం సాయంత్రం రాప్తాడు నియోజకవర్గంలో ప్రవేశించింది. మాజీ మంత్రి పరిటాల సునీత, యువనేత పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో టిడిపి నేతలు, కార్యకర్తలు నారా లోకేష్‌కి ఘనంగా పలికారు. మహిళలు ప్రత్యేక ఆకర్షనగా నిలిచారు. టిడిపి శ్రేణులు ఉత్సాహం చూసి నారా లోకేష్ ఆనందానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారధి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా
# శ్రీరామనవమి వేడుకలు

**విజయవాడ,మార్చి30,ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీరామనవమి వేడుకలు ఏపీలో గురువారం ఘనంగా జరిగాయి, దాదాపు అన్ని చోట్ల సందడిగా, ఆనందంగా ఈ ఉత్సవాలు జరిగాయి. తణుకు మండలం దువ్వ వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలోని శ్రీరామనవమి ఉత్సవ పందిరి అగ్ని ప్రమాదానికి గురైంది. ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ వివిధ శ్రీరామాలయాల్లో. నవమి ఉత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఒంటిమిట్ట శ్రీకోదండ రామస్వామి ఆలయంలో ఆరంభమైన నవమి, స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో మంత్రి అంబటి రాంబాబు పట్టు వస్త్రాలు సమర్పించారు.
విజయనగరం జిల్లా శ్రీరామతీర్థంలోని రామాలయంలో విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ పట్టువస్త్రాలు సమర్పించి, కల్యాణోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి కాకాణిగోవర్ధన్‌రెడ్డి శ్రీపాదక్షేత్రం రామాలయంలో జరిగిన శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవాల్లో పాల్గొన్నారు.

# శ్రీగురుధామ్‌లో కన్నుల పండువగా శ్రీసీతారాముల కళ్యాణం
## గెంటేల వెంకటరమణ అనుగ్రహ భాషణం

**జగ్గయ్యపేట, మార్చి 30, ప్రభాతవార్త :** ఆధ్యాత్మిక ప్రస్థానంలో జ్ఞాన సాధనకు శరణాగతి చెందిన ధర్మజీవనం ఉత్తమ సోపానమని, దేహం నేననే భావం నుండి విడివడటమే ముక్తి ప్రముఖ తాత్వికులు, ధర్మప్రచారకులు, డాక్టర్ ఏపిజె అబ్దుల్‌కలాం ఇంటర్నేషనల్ అవార్డు గ్రహీత శ్రీగెంటేల వెంకటరమణ ప్రవచించారు. రామాయణం ధర్మజీవనాన్ని ప్రతిబింబిస్తుందని ఉద్బోధించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బలుసుపాడు శ్రీగురుధామ్‌లో ప్రముఖ తత్వదర్శి శ్రీగెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి గురు దంపతుల పర్యవేక్షణలో గురువారం సద్గురు శ్రీశివానందుల సన్నిధానంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తుల నడుమ శ్రీసీతారాముల కళ్యాణం శాస్త్రోక్తంగా, కన్నుల పండువగా జరిగింది. ఈసందర్భంగా వెంకటరమణ అనుగ్రహభాషణచేస్తూ సర్వసాక్షిగావున్న ఈశ్వరుడు ప్రతి ఒక్కరిలో గమనింపుగా కొలువుతీరాడని, గమనింపే మన నిజస్వరూపమన్నారు. శ్రీరామ చరిత్ర, జ్ఞానుల బోధలను గమనిస్తే పరతత్వం ఒక్కటేనని, ఏపూజ చేసినా పరమాత్మ స్వీకరిస్తాడని అన్నారు. వినయంతో కూడిన పరమాత్మభావన జ్ఞానహేతువు అవుతుందన్నారు. జ్ఞానం అనేది కొత్తగా చూసేది కాదని, చూస్తున్నదే జ్ఞానమని విశ్లేషించారు. నమస్కారం అంటే నేనే లేదనుకోవటం, అంతటా ఉన్నదే అనుకోవటమని, జీవించి ఉండగా పరమాత్మను తెలుసుకోవాలంటే తృప్తిని గమనించాలన్నారు. మనని మనం మర్చిపోవటం, కృతజ్ఞతతో కూడిన భావన తృప్తిలో భాగమేనన్నారు. శరీరాన్ని మరిచేట్లు



ప్రేమ చేస్తుందని, విధిని అర్థం చేసుకోవటం ద్వారా ప్రేమ-తృప్తి కలుగుతాయని విశదీకరించారు. వేడుకలో పాల్గొన్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), ప్రవచన పాంచ జన్య డాక్టర్ వడ్డేపల్లి శ్రీనివాసరావులను వెంకట రమణ గురు దంపతులు ఘనంగా సత్కరించారు. శ్రీశివానంద గురు కల్చరల్, ఎడ్యుకేషనల్ ట్రస్టు ప్రతినిధి వెంకటేశ్వరరావు-మాధవి దంపతులు, హైకోర్టు సీనియర్‌న్యాయవాది గెంటేల అశోకచక్రవర్తి, పలు గ్రామాల నుండి భారీసంఖ్యలో భక్తులు వేడుకలో పాల్గొన్నారు. కాగా శ్రీసీతారాముల కళ్యాణం అనంతరం తీర్థప్రసాద వితరణ, అన్నప్రసాదాలను భక్తులకు అందజేశారు.

# గ్రామాల్లో ఇక డిజిటల్ లైబ్రరీలు

## పల్లెవిద్యార్థులకు సాంకేతక, వైజ్ఞానిక అంశలపై అవగాహన
## జగనన్న కాలనీల్లోని ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సదుపాయం
## విశాఖ, తిరుపతి, బెంగళూరు ఐటి కాన్సెప్ట్ సిటీలు : సిఎం జగన్

**విజయవాడ. మార్చి30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అనుగుణంగా ప్రతి గ్రామ సచివాలయంలో వైఎస్సార్ డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేస్తున్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ డిజిటల్‌లైబ్రరీలుంటాయి. అత్యంత ఆధునీక వైజ్ఞానిక, సాంకేతికంశాలపై గ్రామీణ విద్యార్థులకు ఇవి అవగాహన కల్పించే రీతిలో ఉంటాయి. అన్ని గ్రామాలకు ఇంటర్నెట్ సదుపాయం కల్పించే దిశలో ఏపీ ప్రభుత్వం ఈ విషయమే



కార్యచరణను వేగవంతంగా చేసింది. ఇప్పటికే రాష్ట్ర, జిల్లా స్థాయి గ్రంథాలకు అత్యంత ఆధునీక సదుపాయాలు కల్పించింది. అత్యాధునీకంగా అందుబాటులోకి వచ్చిన అన్ని అంశాలతో ఈ ఇంటర్నెట్ వ్యవస్థ ఉండనున్నది, ఇందుకు గ్రామాల్లో ఉండే విద్యావంతులైన యువకులకు అన్ని విధాలుగా ఉపయోగపడేరీతిలో ఇంటర్నెట్ సదుపాయం ఉంటుంది. గ్రామాల్లో త్వరలో అన్ని గ్రామాల్లోను ఇంటర్నెట్‌ను ఏర్పాటు పనులు పూర్తి చేయాలన్న ప్రభుత్వ నిర్దేశిత వ్యవధిలో దృష్టిలో ఉంచుకోవాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. రానున్న మరో మూడేళ్ళల్లో రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు ఇంటర్నెట్ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. రాష్ట్రాన్ని పారిశ్రామీకరణ పరంగా అభివృద్ధి చేసే దిశలో ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందన్నారు. ఐటీ కాన్సెప్ట్ సిటీల్లో మౌలిక సదుపాయాలు అత్యున్నత ప్రమాణాలతో ఉండాలన్నారు. నిర్మాణంలో ఆర్కిటెక్చర్ యూనిక్‌గా ఉండాలన్నారు, ప్రతి కాన్సెప్ట్ సిటీకి సంబంధించి ప్రత్యేకమైన మాస్టర్ ప్లాన్ ఉండాలన్నారు. పాలసీలో ప్రతి అంశం పారదర్శకంగా ఉండాలన్నారు. ఐటీ పాలసీ ప్రగతికి దోహదపడాలన్నారు, రాష్ట్రాభివృద్ధికి సహాయపడాలన్నారు. అన్ని అంశాలపై ఆలోచనలు చేసి మంచి పాలసీని మనం తీసుకుని రావాలన్నారు ఐటీ రంగానికి ప్రభుత్వం వైపు నుంచి సహకారం అందించాలో పరిశీలన చేయాలని అధికారులు అధ్యయనం చేయాలన్నారు. సంబంధిత అంశాలు ఐటీ పాలసీలో ప్రవేశ పెట్టాలో నిర్ణయిస్తామన్నారు. వీలైనన్ని పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకుని వచ్చే దిశలో ప్రణాళికయుతమైన కృషి అవసరమన్నారు. రాష్ట్రం పారిశ్రామీకంగా అభివృద్ధి చెందితే ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. అందుకే రాష్ట్రంలో నూతనంగా పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చేవారికి అన్ని విధాలుగా సహకారమందిస్తున్నామన్నారు. నూతన పరిశ్రమలో 75శాతం అవకాశాలు స్థానికులకు కల్పిస్తున్నారఆయా సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో పనిచేసే గ్రామీణ యువకులు ఇంట్లోనే ఉండి, వర్క్ ఫ్రమ్ హోమ్ చేసుకోవడానికి ఇంటర్నెట్ సదుపాయం ఉండాలని సీఎం జగన్ అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసారు. గ్రామ సచివాలయాలు ఉన్న ప్రతిచోటా వైఎస్సార్ విలేజి డిజిటల్ లైబ్రరీల సదుపాయం ఉంటుందన్నారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం గ్రామీణ లైబ్రరీల నిర్మాణం జరగాలన్నారు. అవి పూర్తయ్యే సమయానికి అవసరమైన కంప్యూటర్లు కుడా సిద్ధం చేయాలన్నారు. వై ఎస్సార్ విలేజ్ డిజిటల్ లైబ్రరీలో న్యూస్ పేపరు స్టాండ్‌కుడా ఏర్పాటు చేయాలన్నారు. ఒక్కో లైబ్రరీలో ఆరు సిస్టమ్స్ ఏర్పాటు ప్రొవిజన్ ఉండాలన్నారు. అవసరం మేరకు నాలుగు లేదా ఆరు కంప్యూటర్లు ఏర్పాటు చేసుకోవచ్చునన్నారు. గ్రామ స్థాయిలో వర్క్‌ఫ్రమ్ హోమ్‌కు అవసరమైన ఇంటర్నెట్ స్పీడు ఉండాలన్నారు. రాష్ట్రంలో ఐటి రంగంలోను, ఎలక్ట్రానిక్స్ రంగంలోను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చెందాల్సివుందన్నారు. మన రాష్ట్రం నుంచి ఐటీ నిపుణులను, ఎలక్ట్రానిక్స్‌లో నిష్ణాతులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కార్పోరేట్ రంగాలు గుర్తించే రీతిలో తీర్చిదిద్దాల్సివుందన్నారు. దీంతో పాటుగా రాష్ట్రీయ మార్కెటింగ్ పెరగాలన్నారు. తద్వారా రాష్ట్రం ఆర్థికంగా పరిపుష్టి చెందడం జరుగుతుందన్నారు. మన యువతకు అనుహ్యాంగా ఉపాధిరంగంలో గుర్తింపు లభిస్తోందన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు సైతం ఇంటర్నెట్ విస్తృతి చెందాలన్నారు. అందుకు అనుగుణంగా ప్రతి గ్రామంలో ఇంటర్నెట్ సదుపాయం అందుబాటులోకి రావాలన్నారు. గ్రామాల్లో ఇంటర్నెట్ లైబ్రరీ, కొత్తగా వస్తున్న ఐటీ, ఇతర టెక్నాలజీ అంశాల్లో నైపుణ్యాన్ని మెరుగుపర్చుకునే విధంగా దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ యువత ఐటిరంగంలో నిపుణతను సాధించే దిశలో ఏర్పాట్లు జరగాలన్నారు. ఐటీ పాలసీపైన స్పష్టమైన కార్యచరణలో కూడిన ప్రణాళికను అమలు చేయాలన్నారు. గ్రామంలోని సచివాలయాలు, ఆర్బీకెలు అన్ని కుడా ఇంటర్నెట్‌తో అనుసంధానం కావాలన్నారు. దీంతో పాటు అవసరమైన గృహాలకు ఇంటర్నెట్ కనెక్షన్ ఇవ్వాలన్నారు. గ్రామాల్లో ఇంటర్నెట్ వ్యవస్థను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకుని వస్తామని చెప్పాము కాబటి పెట్టామనే దిశలో ఉండకూడదన్నారు. అత్యంత ఉపయుక్తంగా గ్రామాల్లో ఇంటర్నెట్ నెట్‌వర్కు ఉండాలన్నారు. జగనన్న కాలనీలో నిర్మించే 31లక్షల ఇళ్ళకు ఇంటర్నెట్ సదుపాయం అందుబాటులో ఉండాలన్నారు. హెచ్‌టి లైన్ నుంచి సబ్‌స్టేషన్ వరకు .సబ్‌స్టేషన్ నుంచి పంచాయతీల వరకు అండర్ గ్రౌండ్ కెబుల్ తీసుకుని వెళ్ళే విధంగా ఆలోచన చేసి. ముందుకు సాగాలన్నారు. గ్రామ పంచాయతీవరకు ఆన్‌లిమిటెడ్ నెట్‌వర్కును తీసుకుని వెళ్ళాలన్నారు. వినియోగదారుడు ఏ సామర్థ్యం కనెక్షన్ ఇవ్వాలని అడిగినా అందివ్వాలన్నారు. పంచాయతీ నుంచి గ్రామంలోని ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్ ఇవ్వడానికి ఒక సరైన వ్యవస్థను ఏర్పాటు చేయాలనా న్నారు, దీనిపై నిర్దిష్టమైన కార్యచరణను సిద్ధం చేయాలన్నారు. గ్రామాల్లో నెట్‌వర్కు పాయింట్ వద్ద వైఎస్సార్ డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేసే ఆలోచనను చేయాలన్నారు. దీని వల్ల సొంత గ్రామాల్లోనే ఉంటూ వర్క్ ఫ్రం హోమ్ చేయటానికి అవకాశం ఉంటుందన్నారు. మానవ జీవన విధానాల్లో ఇప్పుడు అత్యంత అవశ్యకంశమైనందున ఆ దిశలోనే గ్రామాల్లోను సంబంధింత వ్యవస్థ ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతాలు ఆధునీక సాంకేతికంశాలకు అనుగుణంగా అభివృద్ధి చెందడం వలన వ్యవసాయరంగానికి అత్యంత ప్రయోజనం లభిస్తోందన్నారు.

# ఎపిలో హిందూ చైతన్య భావన
## - రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజు


శోభాయాత్ర సందర్భంగా మీడియాతో మాట్లాడుతున్న ఎపి సోము వీర్రాజు తదితరులు

**గుంటూరు, మార్చి 30, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హిందూ చైతన్య భావన వ్యక్తం అవుతోందని రాష్ట్ర భాజాపా అధ్యక్షుడు సోము వీర్రాజు పేర్కొన్నారు. శ్రీరామ నవమి సందర్భంగా గురువారం గుంటూరు నగరంలో శ్రీరామ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీరామ నవమి శోభాయాత్రం భారీ బైక్ ర్యాలీకి శంకర్‌విలాస్ సెంటర్‌లో ఆయన ఘన స్వాగతం పలికారు.. ఈ కార్యక్రమంలో సోము వీర్రాజుతోపాటు హిందూ చైతన్య వేదిక శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈసందర్భంగా సోము వీర్రాజు మాట్లాడారు.. రాష్ట్రంలో హిందూ చైతన్య భావన వ్యక్తమవుతోందని అన్నారు. రాజకీయాలకు అతీతంగా సమాజాన్ని కలిపే విధంగా శోభాయాత్ర జరుగుతోందని పేర్కొన్నారు.. శ్రీరామ నవమి సందర్భంగా శోభాయాత్ర చేయటం అనందంగా ఉందన్నారు. పార్టీలకు అతీతంగా శోభాయాత్ర జరగటం విశేషం అన్నారు.. వేలాది మంది శోభాయాత్రలో పాల్గొనటంలో హిందువులు ప్రధాన పాత్ర పోషించారాన్నారు.. రాష్ట్రంలో హిందూ సంప్రదాయాలను పాటిస్తూ చైతన్యవంతంగా సాగుతున్నారని పేర్కొన్నారు.. ఎవరికి వారే స్వచ్ఛందంగా పాల్గొనటం చూస్తుంటే గర్వంగా ఉందన్నారు. భారతీయ సంస్కృతిలో హిందూ సంస్కృతికి ప్రత్యేకస్థానం ఉందన్నారు. నేడు భారత్ దేశవ్యాప్తంగా పెద్దదిక్కుగా ఉందన్నారు.. గత కొన్నేళ్లుగా హిందూ సంప్రదాయాలను అణగదొక్కటానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. కాగా శోభాయాత్రం శంకర్ విలాస్ సెంటర్‌కు చేరుకోగానే.. స్వాగతం పలికిన వారిలో భాపాజా జిల్లా అధ్యక్షుడు పాటిబండ్ల రామకృష్ణ, జూపూడి రంగరాజు, చందు సాంబశివరావు, తోట రామకృష్ణ, పాలపాటి రవికుమార్, శనక్కాయల ఉదయ శంకర్, అప్పిరెడ్డి రంగా, ఈమని మాధవరెడ్డి, వనమా నరేంద్ర, యామిని శర్మ, వెలగలేటి గంగాధర్, తోట శ్రీనివాసరావు, ప్రదీప్ జైన్, లజరంగ్ రామకృష్ణ, రమణమూర్తి పెద్దఎత్తున భాజాపా శ్రేణులు, హిందూ చైతన్య వేదిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 8న సికింద్రాబాద్-తిరుపతి వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించనున్న ప్రధాని మోడీ
## - 09 నుంచి రెగ్యులర్ సర్వీసులు


**గుంతకల్లు రైల్వే, మార్చి 30 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న సికింద్రాబాద్-తిరుపతి-సికింద్రాబాద్‌ల మధ్య తిరిగే వందేభారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఎట్టకేలకు వచ్చేశాయి. ఏప్రిల్ 8న శనివారం ప్రధాన మంత్రి నరేంద్రమోదీ న్యూ ఢిల్లీలో జరిగే వర్చువల్ ప్రత్యేక కార్యక్రమం ద్వారా సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లి వందేభారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలును లాంఛనంగా ప్రారంభిస్తారని రైల్వే వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లే ప్రారంభోత్సవ ప్రత్యేక రైలు సికింద్రాబాద్ నుంచి ఉదయం 11:30 గంటలకు బయల్దేరి నల్గొండ మధ్య 1:05/10, మిర్యాలగూడ 1:40/45, పిడుగురాళ్ల 2:30/35, గుంటూరు 03:35/45, తెనాలి సాయంత్రం 4:15/20, బాపట్ల 04:50/55, చీరాల 05:10/15, ఒంగోలు 05:50/55, నెల్లూరు 06:30/35, గూడూరు 7:35/40, తిరుపతికి రాత్రి 9:00 గంటలకు చేరుకుంటుంది.



సికింద్రాబాద్-తిరుపతి-సికింద్రాబాద్ వందే భారత్ రెగ్యులర్ సర్వీసు వేళలు..
ఏప్రిల్ 09 ఆదివారం నుంచి తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 20702 వందే భారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ (మంగళవారం మినహా, వారానికి ఆరు రోజులు మాత్రమే తిరిగే) సర్వీసు తిరుపతి నుంచి మధ్యాహ్నం 3:15 గంటలకు బయల్దేరి, నెల్లూరు సాయంత్రం 5:20/21, ఒంగోలు 6:30/31, గుంటూరు 07:45/50, నల్గొండ 10:10/11, సికింద్రాబాద్‌కు రాత్రి 11:45 గంటలకు చేరుకుంటుంది. సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 20701 వందేభారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ (మంగళవారం మినహా, వారానికి ఆరు రోజులు తిరిగే )ఏప్రిల్ 10 సోమవారం నుంచి ప్రతి రోజు ఉదయం 6:00 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి, నల్గొండ 7:19/20, గుంటూరు 9:45/50, ఒంగోలు 11:09/10, నెల్లూరు 12:29/30, తిరుపతికు మధ్యాహ్నం 2:20 గంటలకు చేరుకుంటుంది.

# ఇంద్రకీలాద్రిపై శ్రీరామనవమి వేడుకలు
## - కనకాంబరాలు, గులాబీలతో దుర్గమ్మకు పుష్పార్చనలు

**ఇంద్రకీలాద్రి, మార్చి 30, ప్రభాతువార్త' :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో గురువారం దుర్గమ్మ సాక్షిగా మహారాజ మండపం ఎదురు ధర్మపదం వేదికపై అభిజిత్ లగ్నంలో కళ్యాణ విశిష్టతను వివరిస్తూ' శ్రీ సీతారాముల వారి కళ్యాణం' అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ ఘట్టంలో ఆలయ చైర్మన్ దంపతులు, ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, పాలకమండలి సభ్యులు కట్టా సత్తయ్య, బుద్దా రాంబాబు, బచ్చు మాధవీ కృష్ణ పాల్గొన్నారు. దేవస్థానం తరపున ఆలయ చైర్మన్, ఈవో శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామివార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు. కళ్యాణం అనంతరం ఆలయ చైర్మన్, ఈవో పానకం పంపిణీ చేశారు. ఆక్రమంలో శుక్రవారం రామపట్టాబిషేకం నిర్వహించబడుతుందని, ఆలయ ఈవో తెలిపారు. అలాగే ఉపాలయమైన సీతానగరం, తాడేపల్లి మండలం శ్రీ సీతారామ స్వామివార్ల దేవస్థానంలో ఇంద్రకీలాద్రి



చైర్మన్ కర్నాటి రాంబాబు దంపతులు, ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, ఎస్‌ఐటిఎ డైరెక్టర్ డి.రామచంద్రరావు పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం వీరు స్వయముగా అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. అనంతరం దత్తత దేవాలయమైన కొలనుకొండ శ్రీ పట్టాబిరామ స్వామివారి ఆలయంలో శ్రీ స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సంలో ఈవో దర్భముళ్ల భ్రమరాంబ పాల్గొని ఆలయ పునర్నిర్మాణ పనులు పరిశీలించారు. ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో గురువారం వసంత నవరాత్రుల్లో తొమ్మిదవ రోజు సందర్భంగా చిన్న రాజగోపురం శ్రీ లక్ష్మీ గణపతి స్వామివార్ల మందిరం ఎదురుగా శ్రీశ్రీశ్రీ అమ్మవారికి కనకాంబరాలు ఎర్ర గులాబీలతో అమ్మవారికి ప్రత్యేక పుష్పార్చనలు ఆలయ వైదిక సిబ్బంది ఆధ్వర్యములో శాస్త్రోక్తముగా అర్చకస్వాములు నిర్వహించారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనార్థం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఏవి రవీంద్రబాబు దంపతులు రాగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతించగా, శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేసి ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు.

# కన్నుల పండువగా భద్రాద్రి సీతారాముల కల్యాణం

**ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించిన తెలంగాణ మంత్రి ఇంద్రకరణ్**

**తండోపతండాలుగా హాజరైన భక్తులు**

**నేడు పుష్కర పట్టాభిషేకానికి హాజరుకానున్న గవర్నర్ తమిళిసై**

**భద్రాచలం, మార్చి 30, ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో దక్షిణఅయోధ్యగా ప్రసిద్ధి గాంచిన భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి శ్రీరామనవమి సందర్భంగా గురువారం జరిగిన శ్రీసీతారాముల కల్యాణం వైకుంఠాన్ని తలపించింది. భక్తుల జయజయ ధ్వానాల మధ్య మిథిలా స్టేడియం నందు ఏకశిల్పకళాశోభిత మండపంలో జగదాభిరాముని కల్యాణ మహోత్సవం అంగరంగవైభవంగా జరిగింది. ఉదయం 6 గంటలకు స్వామివారికి తిరువారాధన, సేవాకాలం, తీర్థగోష్టి, 7 గంటలకు శ్రీరామయణ క్రతువు, హవనములు, 8.30 నిమిషాలకు పూర్ణాహుతి కార్యక్రమాలు అంగరంగవైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవ మూర్తులను మేళతాళాలు, వేదపండితుల మంత్రోచ్ఛరణాలు, భక్తుల కోలాహలం నడుమ ఊరేగింపుగా ఆలయం నుండి ప్రత్యేక పల్లకీలో ఆశీనులై బయలుదేరి 10 గంటలకు శ్రీస్వామివారి వివాహ వేదికైన మిథిలా స్టేడియంలోని ఏకశిల్పకల శోభిత మండపానికి వేంచేసారు. శ్రీసీతారాముల వివాహ మహోత్సవం ఆద్యంతం భక్తులు కనురెప్ప వాల్చకుండా వీక్షించి తరించారు. పునర్వసు నక్షత్రం అభిజిత్‌లగ్నంలో జానకీరాముల కల్యాణ క్రతువు కమనీయంగా జరిగింది.

పెండ్లికూతురుగా ముస్తాబైన సీతమ్మ తల్లి మేడలో రాములోరు మంగళసూత్రధారణ చేశారు. ఆ దివ్య క్షణాలను కన్నులారా వీక్షించి భక్తులు తన్మయనంతో మునిగిపోయారు. అఖండ కోటి బ్రహ్మాండనాయకుడి కళ్యాణ వైభవాన్ని కన్నులారా చూసేందుకు భద్రాద్రికి భక్తులు పోటెత్తారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశ నలుమూలల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. కనివిని ఎరుగని భక్తజనంతో భద్రాద్రి భక్తజనసంద్రంగా మారింది. అదేవిధంగా వేదపండితుల మంత్రోచ్ఛరణాలు, త్రిదండి చినజీయర్‌స్వామి వారి శ్రీరామభక్తి ప్రవచనాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వేదపండితులు మాట్లాడుతూ .. ఈ రోజు నిర్వహించిన మహోత్సవానికి ఒక ప్రత్యేకత ఉందని, ఈ మహోత్సవం 12 సంవత్సరాలకు ఒక్కసారి వచ్చేదని, అందుకే ఈ మహోత్సవాన్ని వసంతపక్ష పుష్కరోత్సవములుగా పిలువబడుతుందని, అంతేకాకుండా సీతమ్మ తల్లి కూడా త్రేతాయుగంలో ఇదే రోజు జన్మించారని భక్తజనులకు వివరించారు.

**పట్టువస్త్రసాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి**

ప్రభుత్వం తరఫున శ్రీసీతారామస్వామి కల్యాణమహోత్సవానికి దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. అదేవిధంగా కేంద్ర మాజీ మంత్రి, ప్రస్తుత హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. భక్తరామదాసు 10వ తరానికి చెందిన వంశస్తులు, తూము నర్సింహదాసు వంశస్తులు స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. భక్తులు జైశ్రీరామ్ నినాదాలతో భద్రగిరి మారుమోగింది. భద్రాద్రి శ్రీసీతారాముల ఆలయ ప్రాంగణంలో పాటు భద్రాచల పురవీధులు అన్ని భక్తులకు కిక్కిరిసిపోయింది. భక్తులకు పంపిణీ చేసేందుకు 2 లక్షల ప్యాకెట్ల శ్రీస్వామి వారి తలంబ్రాలను సిద్ధం చేసి 70 ప్రత్యేక కౌంటర్‌లలో పంపిణీ చేశారు. వివిధ ప్రాంతాల నుంచి శ్రీరామనవమి వేడుకను కన్నులారా వీక్షించడానికి వచ్చిన భక్తులకు వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు, వ్యాపార సంఘాలు,మహిళా సంఘాలు భద్రాచలం ప్రధాన కూడళ్లలో ఉచిత భోజన వసతి, మజ్జిగ ప్యాకెట్లు, పానకం, పులిహోర, దద్దోజనం, మంచినీళ్ల బాటిళ్లను పంపిణీ చేశారు. ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటుచేసి భక్తులకుసేవలు అందజేశారు. పోలీసు శాఖ తిరు కళ్యాణ మహోత్సవం జరిగే విధంగా పటిష్టబందోబస్తును ఏర్పాటు చేశారు. భద్రాచలం శాసనసభ్యుడు పొదెం వీరయ్య, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత, ఎమ్మెల్సీ తాత మధు, వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, హైకోర్టు, జిల్లా న్యాయమూర్తులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, దేవాదాయ శాఖ కమీషనర్ అనిల్‌కుమార్, జిల్లా ఎస్పీ వినీత్ .జీ, దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆర్.రమాదేవీ, భద్రాద్రి ఇంచార్జ్ సబ్‌కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏఎస్పీ పరితోష్ పంకజ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.




కళ్యాణ మండపానికి విచ్చేస్తున్న శ్రీస్వామివారు, పాల్గొన్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

**మరోసారి భద్రాద్రి కల్యాణానికి ముఖం చాటేసిన సిఎం కెసిఆర్**

తొమ్మిది సంవత్సరాల తరువాత శ్రీసీతారాముల కల్యాణానికి సీఎం కేసీఆర్ వస్తున్నారనే వార్తలతో దేవాదాయ శాఖ, జిల్లా అధికారులు విస్తృత ఏర్పాట్లను చేశారు. భద్రాద్రి అభివృద్ధికి గతంలో ప్రకటించిన రూ.100 కోట్ల నిధులు సీఎం పర్యటనతో విడుదల అవుతాయని, భద్రాద్రి అభివృద్ధి చెందుతుందని భద్రాద్రి వాసులు వెయ్యి కళ్లతో ఎదురుచూశారు. వారి ఆశలను నిరాశలు చేస్తూ సిఎం శ్రీస్వామి వారి కల్యాణానికి రాకపోవడంతో అంతా తీవ్ర నిరాశకు, నిస్పృహకు లోనయ్యారు.

భద్రాద్రి కలిగి ఉన్న రాష్ట్రాన్ని పాలించే ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు భద్రాద్రిపై వివక్షత చూపించడం తగదని రామభక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నేడు సామ్రాజ్యమహాపుష్కరపట్టాభిషేకం..**

**హాజరుకానున్న గవర్నర్ తమిళిసై**

నేడు శ్రీరామచంద్రుని సామ్రాజ్య పుష్కర మహాపట్టాభిషేకం అంగరంగవైభవంగా జరగనుంది. ప్రతి యేటా శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం జరిగిన మరుసటిరోజు శ్రీస్వామి వారి పట్టాభిషేకం నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. కానీ 12 సంవత్సరాలకు ఒక్కసారి నిర్వహించే పుష్కర పట్టాభిషేకం ఈ సంవత్సరం జరగడం మరింత ప్రాముఖ్యతను సంతరించుకుంది.

ఈ పుష్కర మహాపట్టాభిషేక మహోత్సవానికి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ హాజరుకానున్నారు. పుష్కర మహాపట్టాభిషేక మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వ హించడానికి అధికారులు సకల ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మహోత్సవం అనంతరం గవర్నర్ తమిళిసై దుమ్ముగూడెం మండలం పర్ణశాలలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానాన్ని సందర్శించనున్నారు.

# లోకేష్ మనసులో మాట

**పెనుకొండ, మార్చి 30 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సత్యసాయి జిల్లా, పెనుకొండ నియోజకవర్గంలో 55వ రోజు 700 కిలోమీటర్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా లోకేష్ తమ పాదయాత్రలో గమనించిన అంశాలపై తన మనసులో మాటను విలేకర్లుతో పంచుకున్నారు. ఆ విషయాలు ఇలా ఉన్నాయి..

ప్రశ్న : పాదయాత్రకు ముందు లోకేష్‌కి.. పాదయాత్ర చేస్తున్న లోకేష్‌కి తేడా ఏంటి..?

లోకేష్ : టిడిపి ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలు ఎలా అమలయ్యాయి, ప్రజలు వాటి పట్ల ఆనందంగా ఉన్నారా, లేదా..? అనేది ప్రస్తుతం నేను గమనిస్తున్నాను. ఉదాహరణకు మేము రజకులకు వాషింగ్ మెషిన్లు ఇచ్చాం.. కానీ వాళ్ల కరెంటు బిల్లు ఎక్కువగా వచ్చి ఇబ్బంది పడుతున్నారనే విషయం మాకు గతంలో తెలియదు. ప్రస్తుతం వాళ్ల కరెంటు బిల్లు ఎక్కువగా రావడంతో ఇబ్బందిపడుతున్నారని తెలిసింది. దీన్ని బట్టి రజకులకు 500 యూనిట్లు వరకు విద్యుత్ బిల్లులో సబ్సిడి ఇవ్వాలని నిర్ణయించాం. ఇలా ప్రతి పథకంలో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారాలను తెలుసుకుంటూ పాదయాత్ర కొనసాగిస్తున్నాను.



కియా కంపెనీ వద్దమాట్లాడుతున్న నారా లోకేష్

ప్రశ్న : పాదయాత్రలో మీ మనసును కలిచివేసిన ఘటన ఏంటి..?

జవాబు : ప్రధానంగా రెండు ఘటనలు నన్ను తీవ్రంగా కలిచివేశాయి. మ ఒదటిది సత్యవేడు నియోజకవర్గం దాటుతూ ఉండగా చివరి 200 మీటర్లలో ఓ మహిళ బోండాలు తయారు చేసి అమ్ముఓతంది. ఆమె వద్దకు వెళ్లి మన ప్రభుత్వం వచ్చాక ఏం కావాలని కోరుకుంటుందో అడిగాను. ఆమె మాట్లాడుతూ.. నేను చిన్న హోటల్ నడుపుతూ నా కొడుకులు ఇద్దర్ని చదివించాను. వాళ్లకు నేడు ఉద్యోగాలు లేవు. వాళ్లకు మీరు ప్రభుత్వంలోకి వచ్చాక ఉద్యోగాలిప్పించండి అని కోరింది. రెండవ ఘటన పలమనేరులో మిస్బ ఆత్మహత్య. వైసీపీ నాయకులు అధికారాన్ని అడ్డుపెట్టుకుని అరాచకాలు సాగిస్తున్నారు. వైసీపీ నాయకులు సుధాకర్ కూతురికి రెండవ ర్యాంకు, మిస్బకు మొదటి ర్యాంకు వస్తోందనే కారణంతో మిస్బకు బలవంతంగా టిసి ఇచ్చి పంపేయడంతో ఆ చెల్లి ఆత్మహత్య చేసుకుంది. తాను బాగా చదువుకోవాలని, డాక్టర్ కావాలని తన డ్రాయింగ్ పుస్తకంలో రాసుకున్న విషయాన్ని తెలుసుకున్న తర్వాత చాలా బాధపడ్డాను.

ప్రశ్న: రాష్ట్రంలో నిరుద్యోగం ప్రధాన సమస్య. దీన్ని పరిష్కరించడానికి మీ ప్రణాళిక ఏంటి..?

లోకేష్ : నిరుద్యోగ సమస్యను మూడు రకాలుగా పరిష్కరించాలి. ప్రైవేటు రంగంలో పెట్టుబడులు తెచ్చి యువతకు ఉద్యోగాలు కల్పించాలి. గతంలో టీడీపీ పాలనలో 40వేల పరిశ్రమలు తెచ్చి వాటిలో 6 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని వైసీపీ ప్రభుత్వమే ఒప్పుకుంది. భవిష్యత్తులో కూడా పెట్టుబడులు తెచ్చేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయి. వాటిని తూచా తప్పకుండా చేస్తాం. రెండవది ప్రభుత్వ రంగంలోకి ఖాళీలన్ని భర్తీ చ ఏయాలి. వైసీపీ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వలేదు. మేం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఖాళీలన్ని జాబ్ క్యాలెండర్ ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తాం. మూడవది స్వయం ఉపాధి ద్వారా యువతకు జీవనోపాధి, ఉద్యోగావకాశాలు కల్పిస్తాం. అంతేకాకుండా వ్యాపార రంగంలో ఆసక్తి ఉన్న యువతకు ప్రభుత్వం అండగా నిలిచి వారిని పారిశ్రామిక వేత్తలుగా తీర్చి దిద్దుతాం.

ప్రశ్న : ప్రత్యక్షంగా 25వేల మందికి నేరుగా ఉద్యోగాలు ఇచ్చిన కియా కంపెనీ ప్రసుత్తం మీ ముందు ఉంది. ఈ కంపెనీ కోసం చాలా రాష్ట్రాలు పోటీ పడ్డాయి. కానీ ఏపికే ఎలా తీసుకువచ్చారు..? అది ఎలా సాధ్యమైంది..?

లోకేష్ : చంద్రబాబు అంటే ఒక బ్రాండ్. విజనరీకి మారుపేరు చంద్రబాబు అని గూగుల్‌లో వస్తుంది. చంద్రబాబు క్యాబినెట్ కూర్పులో చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. సమర్థులకే ఆయన మంత్రి పదవులు కట్టబెడతారు. ఉమ్మడి అనంతపురం జిల్లాను మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్‌గా తీర్చి దిద్దాలనేది మా ఉద్దేశ్యం. అలాగే కడపకు ఉక్కు ఫ్యాక్టరీ. కర్నూలుకు సిమెంట్ ఫ్యాక్టరీ, చిత్తూరుకు ఎలక్ట్రానిక్స్ ఫ్యాక్టరీ, ప్రకాశం జిల్లాకు పేపర్ మిల్, గుంటూరు, కృష్ణాకు రాజధాని ఉంది. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు ఫిషరీస్, ఫార్మా, డిఫెన్స్ డెవలప్‌మెంట్, ఉత్తరాంధ్రకు ఐటి, ఇలా అన్ని జిల్లాలకు ప్రాధాన్యతనిచ్చి అభివృద్ధి వికేంద్రీకరణ చేసిన ఘనత చంద్రబాబుది. రాజధాని ఒక్కటే ఉండాలి.. అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలనేది మా నినాదం. కియా, టిసిఎల్, ఫాక్స్ కాన్, డిక్సన్, సెల్‌కాన్, అదానీ డేటా సెంటర్, డిఫెన్స్ అకాడమీ, అదానీ డేటా సెంటర్ ఏదీ రాజధానిలో లేవు, చంద్రబాబు మరోసారి వెంటనే సీఎం అయి ఉంటే మరో 5 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చే విధంగా కంపెనీలు వచ్చేవి. కియా పరిశ్రమ వల్ల ఉమ్మడి అనంతపురం జిల్లా తలసరి ఆదాయం రూ.30వేలు పెరిగింది. ఇంకా ఎన్నాళ్లు ఉపాధి, ఉద్యోగాలు కోసం కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ వైపు మనంచూడాలి..? మనం ఎందుకు నంబర్ వన్ కాకూడదు..? ఇది చంద్రబాబు నినాదం, అందుకే కియాను ఏపికి తెచ్చి చూపించారు.

ప్రశ్న : టీడీపీ ప్రభుత్వం ఏ పార్టీతో పొత్తు పెట్టుకోబోతోంది..?

లోకేష్ : టీడీపీ పొత్తు ప్రజలతోనే ఉంటుంది. ప్రజల సమస్యలను టీడీపీ తెలుసుకుంటోంది. వారి సమస్యలపై పోరాడుతోంది. ఎన్నికలు సమీపించే సమయంలో పొత్తులపై అధిష్టానం నిర్ణయం తీసుకుంటుంది.

ప్రశ్న: ముందస్తు ఎన్నికలు వస్తాయనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దానికి టీడీపీ సిద్ధంగా ఉందా..?

లోకేష్ : ఎన్నికలు ఎప్పుడొచ్చినా టీడీపీ సిద్ధంగా ఉంది. జగన్‌రెడ్డి 2019 ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్ని నెరవేర్చిన తర్వాత మాత్రమే ప్రజల వద్దకు వెళ్లి ఓటు అడగాలని, ప్రజలు కూడా జగన్‌రెడ్డిని లదీయాలని కోరుతున్నాం.

ప్రశ్న :టీడీపీ పాలనలో రూ.6 లక్షల కోట్ల అవినీతి జరిగింది. పింక్ డైమండ్‌ను లోకేష్ దోచుకున్నాడు. అనే ఆరోపణలు ఉన్నాయి. ఆ డబ్బంతా ఎక్కడ దాచారు..?

లోకేష్ : దోపిడి సొమ్ము అంతా జగన్‌రెడ్డి ఇంట్లో ఉంటుంది. టీడీపీ పాలనలో అవినీతి జరిగిందని, వై0సీపీ నాయకులు ఆరోపణలు చేస్తున్నారే తప్ప, నిరూపించలేక పోయారు. అంటే మేం అవినీతికి పాల్పడలేదనిరాష్ట్ర ప్రజలకు అర్థమైంది. జగన్‌రెడ్డి దోచుకున్న డబ్బుతో బుల్లెట్‌ప్రూఫ్ కారుల్లో తిరుగుతున్నారు.

ప్రశ్న : వైఎస్ వివేకానందరెడ్డి చంద్రబాబు, లోకేష్ చంపించారని వైసీపీ నాయకులు నేటికీ ఆరోపిస్తున్నారు. దీనిపై మీ స్పందన ఏంటి..?

లోకేష్ : ఒక అబద్దాన్ని వెయ్యి సార్లు చెబితే ప్రజలు నమ్ముతారనేది వైసీపీ నమ్ముకున్న సిద్ధాంతం. సొంత బాబాయ్‌ని చంపిన జగన్‌రెడ్డి మాపై ఆరోపణలు చేస్తున్నాడు. అధికారంలోకి రాకముందు సీబిఐ విచారణ కావాలని కోరి, అధికారంలోకి వచ్చాక సిబిఐ విచారణను విరమించుకున్న వ్యక్తి జగన్‌రెడ్డి. నేడు సిబిఐ విచారణలో జగన్‌రెడ్డి, భారతీరెడ్డిల సహాయకులు, అధికారులు కూడా హాజరయ్యారు.

# టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు ఆఫర్ల గురించి లేటుగా చెబుతున్న ఎమ్మెల్యేలు

## రాజకీయ వ్యూహమా?- విధేయతను నిరూపించుకోవడమా?

**విశాఖపట్నం, మార్చి 30 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసి వారం అవుతోంది. అయితే వైఎస్సార్‌సీపీకి మద్ధతుగా ఉన్న ఎమ్మెల్యేలు.. ఆ పార్టీ ఎమ్మెల్యేలు కూడా ఒక్కొక్కరు.. ఒక్కో రోజు బయటకు వచ్చి తమకు టీడీపీ ఆఫర్ ఇచ్చిందని ఆరోపణలు చేయడం ప్రారంభించారు. నైతిక విలువలకు ప్రాధాన్యం ఇచ్చి ఆఫర్ వదిలేశామని... ఎలాంటి పరిస్థితుల్లో అయినా జగన్ వెంటే ఉంటామని చెప్పుకొస్తున్నారు. అసలు వీరందరికి ఆఫర్లు వస్తే ముందే చెప్పకుండా ఎన్నికలైపోయిన వారానికి ఒక్కొక్కరిగా ఎందుకు బయటకు వస్తున్నారన్నది అంతు చిక్కని విషయంగా మారింది. ఇలా ఆఫర్లు వచ్చాయని చెప్పిన వారిలో ఇద్దరు ఇతర పార్టీల్లో గెలిచి వైసీపీకి మద్దతు ఇస్తున్నారు. వారు కూడా తమకు నైతిక విలువలు ఉన్నాయని చెబుతున్నారు. మొదటి జనసేన తరపున గెలిచి వైసీపీకి ఓటేసిన రాపాక వచ్చారు. తర్వాత టీడీపీ నుంచి గెలిచి వైసీపీకి ఓటేసిన మద్దాలి గిరి వచ్చారు. ఇప్పుడు వైసీపీ నుంచే గెలిచిన ఎమ్మెల్యే ఆర్థర్ ఆరోపణలు చేస్తున్నారు. దీంతో వీరు అసలు ఎందుకు ఇలా ఒక్కొక్కరుగా బయటకు వచ్చి ఆరోపణలు చేస్తున్నారన్నది సస్పెన్స్‌గా మారింది.

అధికార పార్టీగా ఉండి ఎమ్మెల్యేలకు ప్రలోభాలు పెడుతూంటే కనిపెట్టలేకపోయారా?

అధికార పార్టీకి ఎంతో అడ్వాంటేజ్ ఉంటుంది. అధికార పార్టీ చేతిలో ఇంటలిజెన్స్ ఉంటుంది. చీమ చిటుక్కుమన్నా కనిపెట్టేస్తుంది. చంద్రబాబు ఎమ్మెల్సీగా అనూరాధను పోటీ పెట్టాలని నిర్ణయించుకున్నప్పుడే ఏదో వ్యూహం ఉంటుందని వైఎస్సార్‌సీపీ పెద్దలు ఊహించి ఉంటారు. అందుకే ఎక్కడా నిర్లక్ష్యం ప్రదర్శించకుండా పూర్తిస్థాయిలో ఇంటలిజెన్స్‌ను ఉపయోగించాలని చెబుతున్నారు. అనుమానం ఉన్న ఎమ్మెల్యేలందరిపై పూర్తిస్థాయి నిఘా పెట్టడమే కాదు. సీఎం జగన్ స్వయంగా పిలిచి మాట్లాడారని చెబుతున్నారు. అప్పటికే ముందు రోజే క్యాంపులు ఏర్పాటు చేసి అందర్నీ బ్యాచ్‌ల వారీగా తీసుకెళ్లి ఓట్లు వేయించారు. అయినప్పటికీ జరగాల్సిన నష్టం జరిగిపోయింది. క్రాస్ ఓటింగ్ చేశారంటూ నలుగుర్ని సస్పెండ్ చేశారు. అందులోఇద్దరు ఓట్లను వైఎస్సార్‌సీపీ ముందుగానే పరిగణలోకి తీసుకోలేకపోయింది. మరో ఇద్దరు ఉదయగిరి, తాడికొండ ఎమ్మెల్యేలని చెప్పి సస్పెండ్ చేశారు. అయితే ఇంతా అడ్వాంటేజ్ ఉన్నా... వారి క్రాస్ ఓటింగ్ చేస్తారని ఊహించలేకపోయారు. వారికి ఎలాంటి అనుమానం రాలేదు. ఇప్పుడు తమకు ఆఫర్లు వచ్చాయని చెబుతున్నవారు కూడా అప్పుడు ఎలాంటి ఆరోపణలు చేయలేదు.

విచారణ చేయించే వ్యూహంతో వైఎస్సార్‌సీపీ హైకమాండ్ ఆరోపణలు చేయిస్తోందా....?

అయితే టీడీపీ నుంచి క్రాస్ ఓటింగ్ చేసినట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలకు డబ్బులు అందాయని వైఎఆస్సర్‌సీపీ ఆరోపిస్తోంది. ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఈ ఆరోపణలు నేరుగానే చేశారు. అయితే ఓటింగ్ కంటే ముందే వైఎస్సార్‌సీపీకి కోటంరెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి దూరమయ్యారు. వారి ఓట్లను లెక్కలోకి తీసుకోలేదు. ఫలానా వారికి ఓటు వేయాలని కూడా వైఎఆస్సర్‌సీపీ చెప్పలేదు. ఇక మేకపాటి ధనవంతుడైన రాజకీయ నేత, పైగా సీఎం జగన్ కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చినప్పటి నుంచి ఆయన వెంటే ఉన్నారు. ఆయన డబ్బులు తీసుకుని ఓటు వేస్తారని ఎవరూ అనుకోలేరు. ఉండవల్లి శ్రీదేవి జగన్ పట్ల ఎంత విధేయంగా ఉంటారో అసెంబ్లీలోనే నిరూపించుకున్నారు. ఆమె కూడా డబ్బులకు ఓటేస్తారని అనుకోరు. కానీ సజ్జల రామకృష్ణారెడ్డి అవే ఆరోపణలు తీవ్రంగా చేస్తున్నారు. ఇతర ఎమ్మెల్యేలతో ఆఫర్లు వచ్చినట్లుగా ఆరోపణలు చేయించడం ద్వారా విచారణకు ఆదేశాలిచ్చేలా చూసుకోవాలన్న వ్యూహం వైసీపీ అమలు చేస్తోందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

ఎమ్మెల్యేలు తమ విధేయతను ప్రదర్శించాలనుకుంటున్నారా?

మరో వైపు టీడీపీ తమకు ఎవరి ఓట్లు పడలేదని, తమ ఎమ్మెల్యేల ఓట్లు మాత్రమే పడ్డాయని చెబుతోంది. కానీ తమతో నలభై మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని అంటోంది. అదే సమయంలో చాలా మంది ఎమ్మెల్యేలు అసంతృప్తిగా ఉన్నారన్న అనుమానం ఆ పార్టీలో ఉంది. ఇలా అనుమానం ఉన్న వాళ్లే తమ విధేయతను నిరూపించుకోవడానికి తమకు ఆఫర్ వచ్చింది కానీ జగన్‌పై నమ్మకంతోనే తిరస్కరించామని ప్రకటించుకుంటున్నారని భావిస్తున్నారు. టీడీపీ పిలిచినా వెళ్లలేదు కాబట్టి వచ్చే ఎన్నికల్లో తప్పకుండా టిక్కెట్ ఇస్తారన్నది వారు ఆలోచన కావొచ్చని అంటున్నారు. అందుకే అంతా అయిపోయిన తర్వాత ఒకరి తర్వాత ఒకరు తెరపైకి వస్తున్నారని అంటున్నారు. మొత్తంగా ఈ ఆరోపణల రాజకీయం మాత్రం రోజురోజుకు పెరుగుతోంది.

# తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే పలు రైళ్లకు అదనపు బోగీలు

**గుంతకల్లు రైల్వే, మార్చి 30 ప్రభాతవార్త** ఉభయ తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే పలు రైళ్లకు, ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం పలు రైళ్లకు అదనపు బోగీలను ఏర్పాటు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. భువనేశ్వర్-చెన్నై-భువనేశ్వర్‌ల మధ్య తిరిగే నెంబర్ 12830/29 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు అదనంగా మరో ఏసి-3వ తరగతి బోగీని ఏప్రిల్ 28 వరకు ఏర్పాటు చేశారు. భువనేశ్వర్-రామేశ్వరం-భువనేశ్వర్‌ల మధ్య తిరిగే నెంబర్ 20896/95 వీక్లీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు అదనంగా మరో ఏసి-3వ తరగతి బోగీని ఏప్రిల్ 30 వరకు, భువనేశ్వర్-బెంగుళూరు-భువనేశ్వర్‌ల మధ్య తిరిగే నెంబర్ 12845/46 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు అదనంగా మరో ఏసి-3వ తరగతి బోగీని, మే 01 వరకు, భువనేశ్వర్-పాండిచ్చేరి-భువనేశ్వర్‌ల మధ్య తిరిగే నెంబర్ 12898/97 సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు అదనంగా మరో ఏసి-3వ తరగతి బోగీని, ఏప్రిల్ 26 వరకు, భువనేశ్వర్-పూణే-భువనేశ్వర్‌ల మధ్య తిరిగే నెంబర్ 22882/81 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు అదనంగా మరో ఏసి -3వ తరగతి బోగీని , భువనేశ్వర్-తిరుపతి-భువనేశ్వర్‌ల మధ్య తిరిగే నెంబర్ 22871/72సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు అదనంగా మరో ఏసి-3 బోగీని, మే 1 వరకు, పూరి-యశ్వంతపూర్-పూరిల మధ్య తిరిగే నెంబర్ 22883/84 గరీబ్ ధర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు అదనంగా మరో ఏసి-3 తరగతి బోగీని ఏప్రిల్ 29 వరకు, పూరి-చెన్నై-పూరిల మధ్య తిరిగే నెంబర్ 22859/60 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు అదనంగా మరో ఏసి-3 తరగతి బోగీని మే 1 వరకు, సాంభల్‌పూర్-నాందేడ్-సాంభల్పూర్‌ల మధ్య తిరిగే నెంబర్ 20809/10 నాగావళి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు అదనంగా మరో స్లీపర్ క్లాస్ బోగీతో పాటు మరో ఏసి-3వ, తరగతి బోగీలను, మే 1 వరకు, విశాఖపట్నం-గాంధీధామ్-విశాఖపట్నంల మధ్య తిరిగే నెంబర్ 20803/04 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు అదనంగా మరొక స్లీపర్ క్లాస్ బోగీను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# పేపర్ లీకేజి కేసు.. పాస్‌వర్డ్ చోరీపై మరోసారి సిట్ ఆరా!

## శంకరలక్ష్మిని మళ్లీ ప్రశ్నిస్తున్న సిట్ అధికారులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 30:** టిఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజె కేసులో సిట్ దర్యాప్తు ముమ్మరం చేసింది. ఇప్పటికే ప్రశ్నాపత్రాల లీకేజీ కేసులో పలువురిని అరెస్ట్ చేశారు. ఇక తాజాగా ఈ కేసులో నిందితులు అయినటువంటి షమీమ్, రమేశ్,సురేష్ ఇళ్లల్లో సిట్ అధికారులు సోదాలు చేశారు. రెండో రోజు కస్టడీలో భాగంగా ముగ్గురిని అధికారులు హిమాయత్‌నగర్‌లోని కార్యాలయంలో ప్రశ్నించారు. ఆ తర్వాత ముగ్గురిని ఇంటికి తీసుకెళ్లి సోదాలు చేశారు. షమీమ్,రమేశ్‌కి ప్రవీణ్,సురేష్,ప్రశాంత్‌రెడ్డికి... రాజశేఖర్‌రెడి గ్రూప్-1 ప్రిలిమ్స్ ప్రశ్నాపత్రాలిచ్చినట్లు దర్యాప్తులో తేలింది. వారు చెప్పిన వివరాల ఆధారంగా... ఇళ్లలో సోదాలు చేస్తున్నారు. టిఎస్‌పీఎస్సీ కాన్ఫిడెన్షియల్ సెక్షన్ అధికారి శంకరలక్ష్మిని మరోసారి కార్యాలయానికి సిట్ అధికారులు పిలిపించారు. ముగ్గురు నిందితులు చెప్పిన విషయాలపై వివరాలు తెలుసుకున్నారు. టిఎస్‌పీఎస్సీ కార్యాలయంలో షమీమ్,రమేశ్ చేసే పని ఇతర వివరాలపై శంకర లక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. శంకర లక్ష్మిని ఇప్పటికే సిట్ అధికారులు రెండుసార్లు ప్రశ్నించి ఆమె నుంచి వాంగ్మూలం తీసుకున్నారు. ఆమె చెప్పిన వివరాల ఆధారంగా ప్రశ్నాపత్రాల లీకేజీ కేసులో సాక్షిగా చేర్చారు. శంకరలక్ష్మీ తన డైరీలో రాసుకున్న లాగిన్ పాస్‌వర్డ్‌ని దొంగిలించిన ప్రవీణ్ రాజశేఖర్‌రెడ్డి సాయంతో కంప్యూటర్‌లోకి చొరబడినట్లు దర్యాప్తులో తేలింది. ప్రశ్నా పత్రాలను కాపీ చేసుకొని పెన్‌డ్రైవ్‌లో వేసుకున్నట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఇక గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో షమీమ్‌కు 126 మార్కులు,రమేశ్‌కు 122,సురేష్‌కు 100కు పైగా మార్కులొచ్చాయని అధికారులు గుర్తించిన విషయం తెలిసిందే. రాజశేఖర్‌రెడ్డి, ప్రవీణ్‌ల ద్వారా ప్రిలిమ్స్ ప్రశ్నాపత్రాన్ని ముగ్గురు నిందితులు తీసుకున్నట్లు ఇప్పటికే తేల్చారు. వీరి ద్వారా ఇంకెవరికైనా ప్రశ్నాపత్రం వెళ్లిందా అనే కోణంలో సిట్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ మేరకు ముగ్గురిని వేర్వేరుగా ప్రశ్నిస్తున్నారు. ఇక ఈ లీకేజీ కేసులో ఇప్పటి వరకు పోలీసులు 15 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సల్కర్‌పేటకు చెందిన తిరుపతయ్య ఉపాధి హామీ పథకం పర్యవేక్షకుడిగా విధులు నిర్వహిస్తున్నారు. డాక్యానాయక్‌తో అతడికి పరిచయాలు ఉన్నాయి. ఈ క్రమంలోనే డాక్యానాయక్ తన వద్ద ఏఈ ప్రశ్నాపత్రం ఉందని, తిరుపతయ్యకు తెలిపాడు. దీన్ని సొమ్ము చేసుకునేందుకు ఫరూక్‌నగర్ మండలం నేరెళ్లపల్లికి చెందిన రాజేందర్ కుమార్‌తో రూ.10లక్షలకు ఒప్పందం కుదుర్చుకుని...రూ.5లక్షల తీసుకొని ప్రశ్నాపత్రం చేతికిచ్చేందుకు తిరుపతయ్య దళారిగా వ్యవహరించినట్లు నిర్ధారణ కావడంతో అతన్ని అరెస్ట్ చేశారు. టిఎస్‌పీఎస్సీ పేపర్ లీక్ కేసులో ఉద్దేశపూర్వకంగానే టెక్నికల్ సర్వీస్ నుంచి టిఎస్‌పీఎస్సీకి డిప్యూటేషన్‌పై వచ్చిన రాజశేఖర్‌రెడ్డి,సిస్టమ్ అడ్మినిస్ట్రేటర్‌గా పనిచేస్తున్న ప్రవీణ్,మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలానికి చెందిన ఉపాధ్యాయురాలు రేణుకను నిందితులుగా సిట్ అధికారులు ఇప్పటికే నిర్ధారించారు. మరోవైపు ఎల్బీనగర్‌లోని షమీమ్ నివాసంలో సిట్ సోదాలు ముగిశాయి. షమీమ్ ఇంట్లో సిట్ అధికారులు గంట పాటు సోదాలు చేశారు.

# బిజెపి పాలనలో సామాన్యుడు సచ్చే దిన్

## కేంద్రం మందుల ధరల పెంపుపై మంత్రి హరీశ్‌రావు ధ్వజం

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** దేశ ప్రజల ప్రాణాలు కాపాడే ఔషధాల ధరలు 12 శాతం పెంచాలని కేంద్రం నిర్ణయించడం దారుణమని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఇది పేద, మధ్యతరగతి ప్రజలను వైద్యాన్ని దూరం చేసే చర్య అన్నారు. జ్వరం, ఇన్ఫెక్షన్, బీపీ, చర్మ వ్యాధులు, ఎనీమియా తదితర చికిత్సల్లో వినియోగించే మందులతో పాటు పెయిన్ కిల్లర్లు, యాంటీ బయటిక్స్, యాంటీ ఇన్ఫెక్టివ్స్ వంటి 800కిపైగా నిత్యవసర మందుల ధరలు పెంచితే అది పేద, మధ్యతరగతి ప్రజలకి భారం అవుతుందని మంత్రి మండిపడ్డారు. సామాన్యుడిని ఇబ్బంది పెట్టడమే బీజేపీ ప్రభుత్వం పనిగా పెట్టుకున్నదని మండిపడ్డారు. అవకాశం దొరికిన ప్రతిసారీ పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం చివరకు జబ్బుచేస్తే ప్రాణాలు కాపాడే మందుల ధరలు కూడా పెంచేందుకు సిద్ధమైందని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు.

# సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టిన యువకునిపై కేసు నమోదు

## రిమాండ్ తిరస్కరించిన న్యాయమూర్తి

**గన్నవరం(కృష్ణా), మార్చి 30, ప్రభాతవార్త :** సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిని అరెస్ట్ చేయవద్దంటూ కోర్టులు చెప్పినా పోలీసుల వైఖరి మాత్రం మారటంలేదు. తాజాగా గన్నవరంలో ఓయువకుడిని పోలీసులు అరెస్ట్ చేసారు. గన్నవరం రామ్‌నగర్‌కు చెందిన పొందూరు అంజన్(34) బుధవారం రాత్రి ఇంట్లో ఉండగా గన్నవరం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇతని వద్ద నుండి సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్‌లను స్వాదీనం చేసుకున్నారు. తమ కుమారుడిని పోలీసులు ఎందుకు అదుపులోకి తీసుకున్నారో స్పష్టమైన కారణాలు చెప్పకుండా రాత్రంతా ఆయువకుడిని తమ అదుపులోనే ఉంచుకున్నారని అంజన్ తల్లిదండ్రులు ఆరోపించారు. గురువారం ఉదయం ఈవిషయం తెలిసిన టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు సైతం ట్విటర్‌లో పోలీసుల వైఖరిని ఖండించారు. దీంతో గురువారం సాయంత్రం పోలీసులు హడావుడిగా అంజన్‌ను గన్నవరం కోర్టులో హాజరు పరచాగా న్యాయమూర్తి శిరీష రిమాండ్ తిరస్కరించి స్టేషన్ బెయిల్ ఇవ్వాలని పోలీసులను అదేశించారు. అంజన్ అరెస్ట్ వివరాలను వెల్లడిస్తూ గురువారం సాయంత్రం గన్నవరం డిఎస్పీ విజయపాల్ పేరుతో పోలీసులు పత్రికా ప్రకటన విడుదల చేసారు. దీనిలోని సారంశం ప్రకారం అంజన్ ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాం, ట్విట్టర్‌లలో యువగళం అనే పేరుతో అకౌంట్ నిర్వహిస్తున్నాడని, ఇతను తన అకౌంట్ ద్వారా ప్రముఖ వ్యక్తులుపైన విద్వేషపూరిత పోస్టులు పెట్టడంతోపాటు సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టెలా పోస్టులు పెడుతున్నాడని వీటిపై గన్నవరంకు చెందిన ప్రశాంత్ అనే యువకుడు ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇంకా అతని వ్యక్తిగత ప్రవర్తనపై సైతం పోలీసులు తీవ్ర ఆరోపణలు చేయటమే కాకుండా సదరు ప్రకటనలో నేరగాడు అంటూ సంబోదించటం ఈసందర్భంగా గమనార్హం. ఇతనిపై బుల్లీషీట్ తెరచి నిరంతరం నిఘూ ఉంచుతున్నట్లు తెలిపిన పోలీసులు అంజన్ ఏంపోస్టులు పెట్టాడు, ఎవరిపై అసభ్యకరమైన పోస్టులు పెట్టాడో చెప్పలేదు.



## నేటి నుంచి ఫైట్ సీక్వెన్స్!

స్టార్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వంలో యంగ్‌టైగర్ ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కుతున్న పాన్ ఇండియా మూవీ ఎన్టీఆర్ 30.. ఈచిత్రానికి ఇంకా టైటిల్‌ను ఖరారు చేయాల్సి ఉంది.. ఇటీవల పూజాకార్యక్రమాలతో గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది.. హీరో ఎన్టీఆర్, డైరెక్టర్ కొరటాల శివ కాంబినేషన్‌లో జనతా గ్యారేజ్ తర్వాత వస్తున్న చిత్రమిది.. దీంతో భారీ అంచనాలు నెలకొన్నా యి..ఈచిత్రంలో స్టంట్స్, మరియు విజువల్ ఎఫెక్ట్స్ నిర్వహించటానికి హాలీవుడ్ నుంచి కొంత మంది ప్రముఖ సాంకేతిక నిపుణులను టీం తీసుకుంది.. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా ఫైట్ సీక్వెన్స్‌తో శుక్రవారం షూటింగ్ ప్రారంభం కానుందని తెలిసింది.. బాలీవుడ్ యంగ్ బ్యూటీ జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ పతాకాపలై హరికృష్ణ, మిక్కిలినేని సుధాకర్ నిర్మిస్తున్నారు. నందమూరి కళ్యాణ్‌రామ్ సమర్పిస్తున్నారు. అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.

## మణిరత్నం 'పొన్నియిన్ సెల్వన్2'

ఇండియన్ ఏస్ డైరెక్టర్ మణిరత్నం దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థలు లైకా ప్రొడక్షన్స్, మద్రాస్ టాకీస్ బ్యానర్లపై సుభాస్కరన్, మణిరత్నం నిర్మిస్తున్న భారీ బడ్జెట్ పాన్‌ఇండియా మూవీ పొన్నియిన్ సెల్వన్2.. గతంలో వచ్చిన పొన్నియిన్ సెల్వన్1కి ఇది కొనసాగింపు.. చోళుల గురించి తెలియజేసే సినిమా ఇది.. అత్యద్భుతమైన విజువల్స్‌తో రూపొందింది.. భారీ తారాగణం నటిస్తోంది.. ఏప్రిల్ 28న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానుంది.. తెలుగు, తమిళ,



హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల కానుంది.. ఈచిత్రంపై ఉన్న అంచనాలను పెంచేలా తాజాగా ట్రైలర్‌ను శుక్రవారం గురువారం విడుదల చేశారు.. ఇందులో ఐశ్వర్యరాయ్ బచ్చన్, విక్రమ్, జయం రవి, కార్తి, త్రిష, ప్రధాన పాత్రధారులుగా నటిస్తున్నారు. ఈచిత్రంలో శరత్‌కుమార్, ప్రభు, లాల్, కిశోర్, అశ్విన్ కాకమాను,. ఐశ్వర్యలక్ష్మి ఇతర పాత్రల్లో నటిస్తున్నారు.. చెన్నైలో ట్రైలర్‌తోపాటు ఆడియో లాంచ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నటీనటులు సహా యూనిట్ మొత్తం పాల్గొన్నారు.. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఏప్రిల్ 28న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది..

## 'నారాయణ అండ్ కో' టీజర్



యంగ్ హీరో సుధాకర్ కోమాకుల హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ నారాయణ అండ్ కో.. ఇటీవలే విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది.. చిన్న పాపిశెట్టి దర్శకత్వం వహి స్తున్నారు. పాపిశెట్టి ఫిల్మ్ ప్రొడక్షన్స్, సుఖ మీడియా బ్యానర్లపై పాపిశెట్టి బ్రదర్స్ తో కలిసి సుధాకర్ కూడా ఈచిత్రా న్ని నిర్మిస్తున్నారు. తాజాగా టీజర్‌ను ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల విడుదల చేశారు. టీజర్ నారాయణ, అతని తిక్కల్ ఫ్యామిలీని పరిచయం చేస్తుంది.. నారాయణ ఒక సాధారణ మధ్య తరగతి వ్యక్తి.. అతని భార్య ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతుంది.. అతని పెద్దకొడుకు బెట్టింగ్‌పై ఆసక్తి చూపుతుండగా, అతని చిన్న కొడుకు ఫొటోగ్రాఫర్ కావాలను కుంటున్నాడు.. ఒక యువకుడు ఒక స్థానిక డాన్, రాజకీయ నాయకుడు కావాలని అనుకుంటారు. కొందరు బక్రాల కోసం వెదుకు తుండగా నారాయణ కుటుంబాన్ని ట్రాప్ చేస్తారు. ఇది కామెడీ ఆఫ్ ఎంట్రీని జనరేట్ చేస్తుంది.. సుధాకర్ కోమాకుల మాట్లాడుతూ, ఈచిత్రంలో ఒక నిర్మాతగా ఉన్నానని అన్నారు.. దర్శకుడు చాలా మంచి కథతో వచ్చారన్నారు. దేవీ ప్రసాద్, ఆమనిగార్లు అద్భుతంగా నటించారన్నారు. కార్యక్రమంలో ఆమని, సురేష్ బొబ్బిలి, చిన్నా పాపిశెట్టి మాట్లాడారు

# చంద్రబోస్‌పై 'మెగా' ఆసక్తికర పోస్ట్

ఆస్కార్ అవార్డు గ్రహీత సినీ గేయరచయిత చంద్రబోస్‌పై మెగాస్టార్ చిరంజీవి ఆసక్తికర పోస్ట్ ఇపుడు వైరల్‌గా మారింది.. ఆర్ఆర్ఆర్ చిత్రంలో రాసిన నాటు నాటు పాటకు గాను చంద్రబోస్ ఆస్కార్ అవార్డు అందుకున్న సంగతి విదితమే.. 95 ఏళ్లలో ఆస్కార్ అవార్డు వేదికపై తెలుగు పదాలతో మీరు అందించిన అద్భుతమైన అనుభూతి.. మీ ద్వారా ఆ క్షణాలను పొందటం ఆనందంగా ఉంది.. ఆస్కార్‌కు 95కి విజయవంతమైన మార్చ్ తర్వాత ఇంటికి స్వాగతం పలుకుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు.






## 'ఏజెంట్ నరసింహా 117'



నవ్యసాయి ఫిల్మ్స్ బ్యానర్‌పై బి.నరసింహారెడ్డి నిర్మించిన చిత్రం ఏజెంట్ నరసింహా 117, తాజాగా తెలుగు ఫిల్మ్‌ఛాంబర్‌లో ప్రీరిలీజ్ ట్రైలర్‌ను తెలుగు ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు బసి రెడ్డి లాంచ్ చేశారు. అనంతరం సినిమా గురించి మాట్లాడారు.. నరసింహారెడ్డి వ్యయ ప్రయా సలకోర్చి చాలా అద్భుతంగా నిర్మించారని అన్నారు. ఈచిత్రం ఘన విజయం సాధించాలని కోరు కుంటున్నానని అన్నారు. ఆ తర్వాత టి. ప్రసన్నకుమార్‌రెడ్డి, హీరో కీర్తి కృష్ణ, హిరిహిన్ నిఖిత, మధుబాల మాట్లాడారు. ఈనెల 31న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నామని మేకర్స్ తెలిపారు..

## 'మధురం' ఫస్ట్‌లుక్ రిలీజ్



శ్రీ వెంకటేశ్వర ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ఉదయ్, వైష్ణవి హీరోహీరోయిన్లుగా ప్రొడ్యూసర్ బంగార్రాజు అలాగే రాజేష్ చికిలే డైరెక్టు చేసిన చిత్రం మధురం.. ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను ప్రముఖ నటుడు విశ్వక్‌సేన్ విడుదల చేశారు. యూనిట్‌కు ఆల్‌దిబెస్ట్ తెలిపారు. పోస్టర్ చూడటానికి చాలా ప్రామిసింగ్‌గా ఉందన్నారు. ఈచిత్రాన్ని చూడాలని ఆశగా ఎదురుచూస్తున్నానని అన్నారు. మంచి విజయం సాధించాలని కోరుకుంటు న్నానని అన్నారు. దర్శకుడురాజేష్ మాట్లాడుతూ, ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు. నిర్మాత బంగార్రాజు మాట్లాడుతూ, మా చిన్న ప్రయత్నాన్ని చాలా పెద్దమనసుతో అడగ్గా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసిన విశ్వక్‌సేన్‌కు ధన్యవాదాలు అని అన్నారు.

**నాచురల్‌స్టార్ నాని మాసియస్ట్ పాన్‌ఇండియా ఎంటర్‌టైనర్ దసరా.. దేశవ్యాప్తంగా అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఒకటి.. నూతన దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహించారు కీర్తిసురేష్ హీరోయిన్‌గా నటించింది...శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి భారీఎత్తున నిర్మించారు. ఈనెల 30 ఈచిత్రం విడుదలైంది.. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల మాట్లాడారు.**



## నిజాయితీగా తీసిన సినిమా

**దసరా కథ ఆలోచన ఎపుడు వచ్చింది?**

దసరా నేను చిన్నప్పటి నుంచి విన్న కథ.. నిజజీవితంలో జరిగిన ఒక సంఘటనని ఆధారంగా చేసుకుని ఈ కథను రాసుకున్నా. తర్వాత నాని అన్న వచ్చారు. దసరాలో కన్పించే వీర్లపల్లి మా నానమ్మ గారి ఊరు.. నాబాల్యం అక్కడే గడిచింది.. సెలవుల్లో అక్కడే గడిపేవాడిని, ఆ ఊరి ప్రభావం నాపై చాలా ఉంది.. అక్కడ జరిగిన ఓ సంఘటన ఆధారంగా ఆల్లుకున్న కథ ఇది.. నేను సుధాకర్‌గారికి చెప్పా. అయితే నాని అన్నకు చెప్పమ న్నారు. అలా దసరా కాంబినేషన్ కుదిరింది.

**ఈచిత్రం తెలంగాణ నేపథ్యం. కీర్తి సురేష్‌తో ఆ యాస చెప్పించటం కష్టంగా అన్పించలేదా?**

లేదు.. కీర్తి సురేష్ గారిది సూపర్ బ్రెయిన్ పవర్.. ఏదైనా చెబితే ఐదు నిముషాల్లో పట్టేస్తుంది.. పెద్ద ఒత్తిడి కూడ తీసుకోదు.. ఇంత త్వరగా నేర్చుకుంటుంటే నేనే షాక్ అయ్యా. డబ్బింగ్ కూడ అద్భుతంగా చెప్పింది.

**నాని గెటప్‌కి అల్లు అర్జున్ పుష్ప పాత్ర స్ఫూర్తి ఏమైనా ఉందా?**

లేదండి..2018 దసరా రోజు నాని అన్నకు ఈ కథ చెప్పాను.. అపుడే ఈసినిమా టైటిల్ దసరా అని చెప్పాను.. అప్పటికీ పుష్ప ఫస్ట్‌లుక్ బయటికి రాలేదు.. సుకుమార్‌గారు ఏం చేస్తున్నారో నాకు తెలీదు..లాంగ్ హెయిర్, గెడ్డం పెంచమని నాని అన్నకు చెప్పాను. పుష్ప వచ్చినపుడు ధరణి లుక్‌ని మనం ముందే అనుకున్నాం కదా అని భావించాను. ఈ రెండింటికీ పోటీ పెడతారని మాత్రం అనుకోలేదు.

**మీ గురువు సుకుమార్‌కు సినిమా చూపించారా?**

ఇంకా లేదండి.. ట్రైలర్, టీజర్ చూశారు. ఆయనకి చాలా నచ్చింది

**కొత్త ప్రాజెక్టులు గురించి?**

కొన్ని కథలు ఉన్నాయి. అయితే ప్రస్తుతం దృష్టి అంతా దసరాపైనే ఉంది.

## దూసుకొస్తున్న 'రామబాణం'

లక్ష్యం, లౌక్యం వంటి సూపర్‌హిట్ సినిమాల తర్వాత మాచోస్టార్ గోపీచంద్, టాలెంటెడ్ దర్శకుడు శ్రీవాస్ కాంబినేషన్‌లో రూపొందుతున్నచిత్రం రామబాణం... ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల భారీస్థాయిలోనిర్మిస్తున్నారు. . ఇందులో గోపీచంద్ సరసన డింపుల్ హయతి నటిస్తున్నారు. ఈచిత్రంలో జగపతిబాబు, ఖుష్బూ ప్రధానపాత్రల్లో కన్పించనున్నారు. మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్నారు. హిట్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావటంతో రామబాణంపై ప్రేక్షకులుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ఫస్ట్‌లుక్



పోస్టర్, గ్లింప్స్‌కు మంచి స్పందన వచ్చింది.. శ్రీరామనవమి సందర్భంగా పండుగ శుభాకాంక్షలు చెబుతూ,ఓ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. పండుగ వాతావరణాన్ని ప్రతిభింబిం చేలా గుడి ఆవరణలో పంచెకట్లు, నుదుటన బొట్టుతోగోపీచంద్, జగపతిబాబు కన్పించారు.. తెలుగు దనం ఉట్టిపడేలా ఎంతో అందంగా ఉంది.. ఈసందర్భంగా ప్రత్యేక వీడియోను కూడ యూనిట్ విడుదల చేసింది.. ఫ్యామిలీ ఎమోషన్స్‌తోపాటు సామాజిక సందేశం కూడ మిళితమైన బలమైన కథాంశం ఉన్న చిత్రంగా తెలుస్తోంది.. గోపీచంద్‌కు ఇది 30వ సినిమా.. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

## విశ్వక్‌సేన్ బర్త్‌డే కానుకగా కొత్త చిత్రం

యువ సంచలనం, మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ హీరోగా ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం21గా ఒక చిత్రం రూపొంద నుంది. ప్రసిద్ధ నిర్మాణ సంస్థ సితార ఎంటం్‌టైన్‌మెంట్స్, శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్‌తో కలిసి ఈచిత్రాన్ని నిర్మించనుంది.. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయు క్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి వెంకట్, గోపీ సహనిర్మాతలు. ప్రతిభ గల దర్శకుడు కృష్ణచైతన్య ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు.. హీరోగా విశ్వక్‌సేన్‌కు ఇది 11 వ చిత్రం. తాజాగా ఆయన పుట్టినరోజు సందర్భంగా ఈచిత్రాన్ని అధికారి కంగా ప్రకటించారు.. ఈసందర్భంగా అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను విడుదల చేశారు.. ఈచిత్రం రాజ మంద్రి పరిసరాల్లోని చీకటి సామ్రాజ్యం నేపథ్యంలో రూపొందనున్న పీరియాడిక్ ఫిల్మ్ అని తెలుస్తోంది..పవర్‌ఫుల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కబోతున్న ఈ చిత్రం మరో ఘన విజయాన్ని అందుకో వటం ఖాయమని మేకర్స్ నమ్మకంగా చెబుతున్నారు. కాగా విశ్వక్‌సేన్‌కు యువతలో మంచి క్రేజ్ ఉందనే సంగతి తెలిసిందే. ఇపుడు అగ్రనిర్మాణ సంస్థ బ్యానర్‌లో ఆయన అవకాశం దక్కించు కున్నారు. త్వరలో ఈచిత్రం షూటింగ్



## సుమన్‌చే 'రంగస్వామి' ట్రైలర్

నరసింహాచారి డాక్టర్ సకారం మారుతి, భాస్కరెడ్డి, చిత్రం శ్రీను, మీనాక్షి రెడ్డిన, పల్సర్ బైక్ ఝాన్సీ కీలక పాత్రల్లో నటిస్తున్న చిత్రం రంగస్వామి. డ్రీమ్ సినిమా పతాకంపై స్వీయ దర్శక,నిర్మాణంలో నరసింహాచారి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఇటీవల ఈచిత్రాన్ని సీనియర్‌నటుడు సుమన్ వీక్షించారు.. అనంతరం ఆయన మాట్లాడారు. యువత డ్రగ్స్ ఉపయోగించినపుడు ఎంత



ఆనందిస్తున్నారో ఆ తర్వాత ఎంతగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో ఇందులో చక్కగా చూపించారని అన్నారు.. యువతకు చక్కటి సందేశాన్ని ఇస్తుందన్నారు. చాలా రోజుల తర్వాత చక్కటి సందేశంతో కూడిన థ్రిల్లర్ చూసిన భావన కల్గిందన్నారు. మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. ఇలాంటి కథలు రావటం ఈ సమాజానికి చాలా అవసరం అన్నారు. కార్యక్రమంలో సకారం మారుతి మాట్లాడుతూ, దర్శకుడు చెప్పింది తాము చేశామని, మా నుంచి

# సహజంగానే సౌందర్యం !

చర్మసౌందర్యాన్ని కేశ సంపదను కాపాడుకోవడానికి మార్కెట్లో దొరికే పలు రకాల ఉత్పత్తులను వాడటానికి నేటి యువత అధిక ప్రాధాన్యమిస్తోంది. కానీ వీటివల్ల ఒక్కోసారి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి రావచ్చు. కాబట్టి ఇలా కాకుండా మన పూర్వీకులు ఉపయోగించిన కొన్ని సహజసిద్ధమైన సౌందర్య ఉత్పత్తులను వినియోగిస్తే అపురూప సౌందర్య రాశిగా మెరిసిపోవచ్చు. అలాంటి కొన్ని పదార్థాలు, అవి కలిగించే ప్రయోజనాలు.. మొదలైన అంశాల గురించి తెలుసుకుందాం..



**పసుపు....** పసుపు మేనిఛాయను పెంచడంతో పాటు అవాంఛిత రోమాలను సైతం తగ్గిస్తుంది. ఇది చర్మంపై ముడతలను నివారిస్తుంది. దీనికోసం కొద్దిగా బియ్యప్పిండిలో పచ్చిపాలు, టొమాటో రసం కలిపి మిశ్రమంగా చేసుకోవాలి. దీనికి కొద్దిగా పసుపుని కూడా జత చేయాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకొని పూర్తిగా అరిన తర్వాత శుభ్రం చేసుకుంటే సరిపోతుంది.



**తులసి....** అటు ఆధ్యాత్మిక పరంగా.. ఇటు ఆరోగ్యపరంగా భారతీయులు తులసికిచ్చే ప్రాధాన్యం అంతా ఇంతా కాదు. ఇది అందం విషయంలోనూ ఎంతో మేలు చేస్తుంది. దీనిలోని ఔషధ గుణాలు మొటిమలను నివారించి చర్మాన్ని మృదువుగా, సున్నితంగా మారేలా చేస్తాయి. కొన్ని తులసి ఆకులను తీసుకొని మెత్తగా చేసుకోవాలి. దీనికి కొద్దిగా పాలు కలిపి ముఖానికి అప్లై చేసుకొని ఆరిన తర్వాత శుభ్రం చేసుకోవాలి. ఇది మెటిమలను నివారించి చర్మ సంరక్షణకు తోడ్పడుతుంది.



**ఉసిరి....** విటమిన్ 'సి' ఎక్కువగా ఉండే ఉసిరి చర్మంపై చేరిన బ్యాక్టీరియాను నశింపచేస్తుంది. ప్రత్యేకించి కేశసంరక్షణ విషయంలో దాని ప్రాధాన్యం ఎనలేనిది. ఇది కుదుళ్లను దృఢంగా చేసి పొడవుగా అయ్యేలా చేస్తుంది. అంతేకాకుండా తెల్ల జుట్టు రాకుండా నివారిస్తుంది. రెండు చెంచాల ఉసిరి రసాన్ని తీసుకొని అంతే మోతాదులో నిమ్మరసానికి జతచేయాలి. ఈ మిశ్రమాన్ని మాడుకు అప్లై చేసి పూర్తిగా అరనివ్వాలి. ఆ తర్వాత వేడినీళ్లతో తలస్నానం చేస్తే సరిపోతుంది.



**కుంకుమ పువ్వు ...** ప్రాచీన కాలం నుంచి భారతీయులు పాటించే సౌందర్య చిట్కాల్లో కుంకుమ పువ్వుకి విశిష్టమైన స్థానం ఉంది.

- రాత్రిపూట పాలల్లో కుంకుమ పువ్వును నానబెట్టి మరుసటి రోజు మెత్తగా చేసి ట్యాన్ ఉన్నచోట రాసుకుంటే మంచి ఫలితం కనిపిస్తుంది.
- పాలల్లో కొద్దిగా కుంకుమ పువ్వు వేసి ముప్పై నిమిషాల పాటు నాననిచ్చి దానిలో రెండు చెంచాల గంధం పొటిని కలపాలి. దాన్ని ముఖానికి అప్లై చేసుకొని ఇరవై నిమిషాల తర్వాత కడిగేస్తే మెరిసే చర్మం సొంతమవుతుంది. అయితే ఇవన్నీ సహజసిద్ధమైన పదార్థాలే అయినప్పటికీ ఒక్కోసారి కొంతమందికి పడకపోవచ్చు. ఈ క్రమంలో వీటిని ఉపయోగించే ముందు చర్మతత్వాన్ని బట్టి అవసరమైతే వ్యక్తిగత సౌందర్య నిపుణులను సంప్రదించడం మంచిది. ❑

# మెదడు పనితీరు మెరుగ్గా ..

**తానెంతగానో ప్రేమించే తండ్రి చివరి రోజుల్లో కుటుంబంలో ఎవరినీ గుర్తుపట్టకుండా మరణించడం ఆమెను కదిలించింది. ఈ పరిస్థితికి కారణం అల్జీమర్స్. తన తండ్రిలా మరెవరూ కాకూడదనుకొంది. ఈ పరిస్థితికి కారణం అల్జీమర్స్ తన తండ్రిలా మరెవరూ కాకూడదనుకొంది. అందరిలో ఈ వ్యాధిపట్ల అవగాహనతోపాటు మెదడు పనితీరును మెరుగ్గా ఉంచుకొనే విధానాలను నేర్పుతున్నారు జ్యోతి గాంధీ.**



డిమెన్షియా, అల్జీమర్స్ వంటి వ్యాధులు మెదడరు పనితీరును క్షీణింపచేస్తాయి. ఈ సమస్యలున్న వారికి తమ ఎదుట ఏం జరుగుతోందనేది అవగాహన ఉండదు. జ్ఞాపకశక్తి దూరమవుతుంది. అత్యంత సన్నిహితులనూ మర్చిపోతుంటారు. ఏళ్ల తరబడి ఉన్న జ్ఞాపకాలు దూరమవుతాయి. ప్రస్తుతం 44 లక్షలమంది ఈ సమస్యకు గురైనవారిలో ఉండగా, మరో 28 సంవత్సరాలకు ఈ సంఖ్య రెట్టింపయ్యే అవకాశం ఉంది. ఈ అంశాలే జ్యోతిని కలవరపరిచాయి.

**బ్రెయిన్ జిమ్..** మానసికారోగ్యంపై చాలామందికి అవగాహన లేకపోవడంతో ఈ తరహా అనారోగ్యాలు మరింత వేగంగా పెరుగుతున్నాయంటారు జ్యోతి. మెదడుకు నిత్యం ఉత్తేజ పరిచే వ్యాయామాలివ్వాలి. లేదంటే దాని పనితీరు క్రమేపీ కుంటుపడుతుంది. దీన్నొక సాధనగా అందరూ పాటించాలి. ఈ రకమైన అనారోగ్యాలపై అందరిలో అవగాహన కల్పించాలి. మెదడుకు వ్యాయామాలు నేర్పించాలి. ఈ రెండు అంశాలే నా లక్ష్యాలు. నాన్న అల్జీమర్‌కు గురై, మా అందరినీ మర్చిపోయారు. ఆయన మెదడు నుంచి తుడిచిపెట్టినట్లు అన్నీ పోయాయి. ఆ తర్వాత తను మాకు శాశ్వతంగా దూరమయ్యారు. తట్టుకోలేకపోయా. ఈ తరహా సమస్యను ముందుగానే గుర్తించలేకపోతున్నారు. అసలెందుకిలా జరుగుతోంది. ఎలా జరుగుతోందనేదానికి కారణాలు. తెలుసుకోవాలనిపించింది. అల్జీమర్స్ పై పరిశోధన ప్రారంభించా. దీనికి సంబంధించిన కొన్ని కోర్సులను పూర్తి చేసిన తర్వాత ఈ వ్యాధి గురించి అవగాహన వచ్చింది. నేను తెలుసుకున్న వివరాలను అందరికీ చెప్పాలనుకున్నా. అలా 2019లో 'బ్రెయిన్ జిమ్' ప్రారంభించా. వెబినార్స్, కన్సల్టేషన్ల ద్వారా అందరికీ అల్జీమర్ గురించి వివరిస్తున్నా. ఇప్పటివరకు దాదాపు 45వేలమందికి దీని గురించి పాఠాలు చెప్పగలిగా. కొన్నిచోట్ల నేను మాట్లాడే అంశానికి ప్రాముఖ్యతనిచ్చేవారు కాదు. దీని గురించి మాట్లాడటానికి ఆసక్తి చూపేవారు కాదు. మరికొందరైతే తమకెటువంటి చెడు అలవాట్లు లేవు. మెరుగైన జీవనశైలి అనుసరిస్తున్నాం. కాబట్టీ అల్జీమర్స్ వంటివి తమకు రావనే అపోహాలో ఉండేవారు. శారీరకారోగ్యానికి సంబంధించిది కాదు. మానసికారోగ్యానికి సంబధించింది. ఆందోళన, ఒత్తిడి ఎక్కువైనప్పుడు ఎప్పుడైనా ఈ వ్యాధి వచ్చే అవకాశాలెక్కువగా ఉంటాయి' అంటారామె.

**సవాళ్లు.....** కార్పొరేట్ కార్యాలయాలకు, పాఠశాలలకెళ్లి అల్జీమర్స్ పై అవగాహన కలిగించి, మెదడుకు సంబంధించిన వ్యాయామాలను వివరించేవారీమె. మానిసికంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్పేవారు. అయితే కొవిడ్ తర్వాత అన్నీ మూతబడటంతో ఈ అవగాహనా కార్యక్రమాల నిర్వహణ వీలుకాలేదు. అంతేకాదు. కొవిడ్ చాలామందిలో మానసికాందోళన పెంచింది. దాంతో గూగుల్ మీట్‌ను వేదికగా చేసుకొని ఆన్‌లైన్‌లో అవగాహన కల్పించారు. ప్రస్తుతం పాఠశాలలు, కార్యాలయాల్లో బ్రెయిన్ జిమ్ తరగతులు నిర్వహిస్తూనే, మరోవైపు 'టీచ్ ది ట్రైనర్స్' పేరుతో కోర్సు ప్రారంభించారు. ప్రపంచవ్యాప్తంగా దీనిద్వారా ఒక అతిపెద్ద బృందాన్ని తయారుచేస్తున్నారీమె మానసికారోగ్యం ప్రాముఖ్యతపై ఈ బృందసభ్యులంతా బ్లాగర్స్, యూట్యూబర్స్‌గా అందరిలోనూ అవగాహన కలిగించడానికి కృషి చేస్తున్నారు. ❑

# మ్యాగీ వడ..

**మ్యాగీ అంటే ఇష్టపడని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. రెగ్యులర్‌గా న్యూడుల్స్ కాకుండా మ్యాగీతో వడ ఎలా చేసుకోవాలో తెలుసుకుందాం..**

**కావాల్సినవి :** మ్యాగీ–3 (రెండున్నర స్లైస్‌లను ముందుగానే ఉడికించి, నీళ్లు వడకట్టి పక్కన పెట్టుకోవాలి. మిగిలింది చిన్న చిన్న ముక్కల్లా చేసుకుని పక్కన పెట్టుకోవాలి) క్యారెట్ తురుము, బీట్‌రూట్ తురుము–పావు కప్పు చొప్పున, పచ్చిమిర్చి ముక్కలు, కొత్తిమీర తురుము, ఉల్లిపాయ ముక్కలు–కొన్ని చొప్పున. కారం, పసుపు, గరం మసాలా–1 టీస్పూచొప్పున, పెరుగు – ఒక టేబుల్ స్పూన్, మొక్కజొన్న పిండి–2 టేబుల్ స్పూన్లు, మైదాపిండి– 4 లేదా 5 టేబుల్ స్పూన్లు (నీళ్లపోసి.. తోపులా చేసుకోవాలి'), నూనె– డీప్ ఫ్రైకి సరిపడా.



**తయారీ :** ముందుగా ఒక బౌల్ తీసుకోవాలి. అందులో ఉడికిన మ్యాగీ (చల్లారిన తర్వాత), క్యారెట్ తురుము, బీట్‌రూట్ తురుము, పచ్చిమిర్చి ముక్కలు, మొక్కజొన్న పిండి, కొత్తిమీర తురుము, ఉల్లిపాయ, ముక్కలు కారం, పసుపు, గరం మసాలా, పెరుగు అన్నీ జోడించి బాగా కలిపి ముద్దలా చేసుకోవాలి. మైదా తోపులో ముంచి, మ్యాగీ ముక్కల్లో దొర్లించి నూనెలో దోరగా వేయించుకోవాలి. ❑

# కార్పొరేట్ నైపుణ్యాలు పెంచుకోవాలి..

విద్యార్థి దశ నుంచి ఒక్కసారే కార్పొరేట్ ప్రపంచంలోకి అడుగుపెట్టడమంటే కొంత బడుదొడుకులెదురవుతాయి. కార్పొరేట్ సంస్థలో బాధ్యతలు చేపట్టాలంటే కొన్నిరకాల నైపుణ్యాలు తెలుసి ఉండాలి. వీటినే కార్పొరేట్ సర్వైవల్ స్కిల్స్ అంటున్నారు నిపుణులు. కెరియర్‌లోకి అడుగుపెట్టేటప్పుడు తెలియనివారు. గతంలో పరిచయం లేరంటూ ఎదుటపడిన వ్యక్తిలను దాటి ముందుకెళ్లకూడదు. గతంలో ముఖపరిచయం లేని వ్యక్తులతో కూడా మాట కలపడం నేర్చుకోవాలి. ఓ పలకరింపు అవతలివారి గురించి తెలుసుకోవడానికి మార్గం అవుతుంది. తెలియనివారితోనూ సునాయసంగా మాటకలపడం కొత్త సామర్థ్యమే. ప్రాజెక్ట్‌కు సంబంధించి తెలియని వ్యక్తులతో ఏర్పాటు చేసే సమావేశాల్లో ఈ నైపుణ్యం ఉపయోగపడుతుంది. కార్పొరేట్ కార్యాలయంలో విధులు నిర్వహించాలంటే చేపట్టాల్సిన బాధ్యతలపై అవగాహన ఉంటే సరిపోదు. సహోద్యోగులతో మెలగడం, ఉన్నతాధికారితో మాట్లాడే విధానంలో మెలకువలు తెలిసుండాలి.

**అనుసంధానం...** ఆఫీస్‌లో సహబృందంతో పరస్పర అనుబంధం. ప్రాజెక్ట్ వివరించడం లాంటివి తేలిక చేస్తుంది. ఒకరినొకరికి పరిచయం చేయడానికి ముందుగా బృందంలో ప్రతి ఒక్కరూ తెలుసుండాలి. ఇలా జరగాలంటే వారితో విడివిడిగా మాట్లాడటానికి ప్రయత్నించాలి. దీంతో ముందుగానే అందరి గురించి వివరాలు తెలుస్తాయి. ఆ తర్వాత బృంద నేతృత్వంలో అందరి మధ్య అనుబంధాన్ని ఏర్పరిచి విజయవంతంగా ప్రాజెక్ట్ పూర్తి చేయించొచ్చు.



**వినాలి..** ఎదుటివారు చెప్పేది పూర్తిగా వినడానికి ప్రయత్నించాలి. అవసరమైతే చర్చించడానికి ఆసక్తి చూపించాలి. స్థాయి ఏదైనా.. విజయం చిన్నదైనా.. పెద్దదైనా.. దానికి కారణమైనవారిని గుర్తించి ప్రశంసించాలి. అవతలివారు అపజయంతో నిరుత్సాహంగా ఉన్నప్పుడు.. మరోసారి ప్రయత్నించమంటూ ప్రోత్సహించాలి. అవసరమైతే సలహా ఇవ్వాలి. అంతేకాదు, ప్రాజెక్ట్ సొంతదైనా.. అనుకున్న సమయానికి పూర్తి చేయలేకపోయినా, దానిపై సరైన అవగాహన లేకపోయినా సహాయం అడగడానికి వెనకాడొద్దు. ❑

# పిల్లలకు ఇవి చెబుతున్నారా ?

**నచ్చినవి చేసి పెట్టడం, అడగకుండానే అన్నీ సమకూర్చడం అంతెందుకు తప్పు చేసినప్పుడు వేసే దెబ్బ.. ప్రతిదీ మనం పిల్లలపై చూపే ప్రేమే! కానీ ఈ తరం చిన్నారులకు ఈ తరహా ప్రేమ అర్థమవుతుందా? అందుకే చూపడం కాదు.. మాటల్లో చెప్పమంటున్నారు నిపుణులు.**



- బోసినవ్వుల నుంచి వాళ్లు చెప్పే కబుర్ల వరకు ప్రతీదీ అపురూపంమే ! అది మన మనసులో అనుకుంటే సరిపోదు. ' నా జీవితంలో సంతోషం నింపావు. నా బంగారు కొండవి' అంటూ చెప్పేయండి వాళ్ల సంబరం మీకే అర్థమవుతుంది. అర్థం చేసుకునే వయసు లేకపోయినా 'అమ్మ ఆనందుగా' ఉన్నదైనా తెలుస్తుంది.
- మనం కోపంగా ఉన్నప్పుడు చుట్టేసుకోవడం. పనిలో సాయం చేయడం.. ఇవీ వాళ్ల ప్రేమను మీకు చేపే మార్గాలే. చెప్పిన మాట విన్నా.. బుద్ధిగా నడుచుకున్నా మెచ్చుకోండి. భవిష్యత్తులో మెప్పు కోసమైనా కొనసాగిస్తారు. స్నేహతులొచ్చినప్పుడు వాళ్ల పిల్లలను పొగడటం.. మనవాళ్ల తప్పులు ఎంచడం చేస్తుంటాం కదా! అలా చేయకుండా వాళ్ల నైపుణ్యాలు, అర్థం చేసుకునే తీరు వంటివి చెప్పండి. ఇవీ వాళ్లను మంచి మార్గంలో నడిచేలా చేసేవే.
- . మౌనంగా చేసుకుంటూ వెళ్లడం కాదు. 'చూడు.. నీకిది ఇష్టమని గుర్తుంచుకొని మరీ తెచ్చా. నువ్వుంటే నాకు చాలా ఇష్టం. అందుకే నీతోనే ఉండాలని ఆడుతోంటే చూడటానికి వచ్చా' అంటూ ప్రేమని మాటల్లో చెప్పండి. భద్రతే కాదు. అన్నీ మనసు విప్పి పంచుకోవడమూ అలవాటు చేసిన వారవుతారు.
- చిన్నగా ఉన్నప్పుడు బుగ్గలు గిల్లి ముద్దు చేయడం, ఆడటం లాంటివి చేస్తాం. పెద్దయ్యాక ప్రేమగా దగ్గర కూర్చోబెట్టుకొని మాట్లాడటమే మనేస్తాం. పెద్దవాడివయ్యావ్, ఇంకా చిన్నపిల్లవా అని మనం అన్నా.. చిన్నగా ఉన్నప్పుడే ప్రేమ, పెద్దయ్యాక అమ్మానాన్నలకు నచ్చం అనే అభిప్రాయానికి వస్తారట. రూపురేకలపైనా అసంతృప్తి ఏర్పడుతుందట అప్పుడప్పుడైనా మెచ్చుకుంటూ ఉండటం మరవొద్దు. ❑

## చెలి చిట్కా

బొద్దింకలు, పురుగులు తిరిగే చోట లవంగాలను ఉంచితే.. అవి దూరమవుతాయి.



# క్యాన్సర్లకు అవీ కారణమే !

క్యాన్సర్ రోగుల సంఖ్య రోజు రోజుకీ పెరుగుతూనే ఉంది. దీనికి ప్రధాన కారణం అల్ట్రా ప్రాసెస్ట్ ఫుడ్స్‌ను ఎక్కువగా తీసుకోవడమే అని ఇంపీరియల్ కాలేజ్ ఆప్ లండన్‌కు చెందిన పరిశోధకులు చెబుతున్నారు. ఇందుకోసం వీళ్లు లండన్‌లో రెండు లక్షల మందిని పరిశీలించినప్పుడు–వాళ్లు తీసుకునే ప్రాసెస్ట్ పదార్థాలకీ క్యాన్సర్‌కీ సంబంధం ఉన్నట్లు గుర్తించారు. ప్యాకింగ్ పదార్థాల్లో వాడే ప్రిజర్వేటివ్‌లూ రంగులూ ప్లేవర్లూ అన్నీ కలిసి క్యాన్సర్‌కి కారణమవుతున్నాయట. ముఖ్యంగా వీటిల్లో ఉప్పు, పంచదార, కొవ్వులు వంటివి ఎక్కువ ఉంటున్నాయట. అంతేకాదు, ప్యాకేజింగ్‌లోని మైక్రోప్లాస్టిక్ క్యాన్సర్ల సంఖ్య పెరుగుతున్నట్లు గుర్తించారు. అంతేకాదు. అధిక ఉష్ణోగ్రత వద్ద ఉడికించిన ఆహారపదార్థాల వల్ల కూడా అండాశయ, ఎండోమెట్రియల్ క్యాన్సర్లు వస్తున్నట్లు తేలింది. దీనికితోడు ఇవి ఎక్కువగా తినేవాళ్లు ఆరోగ్య కరమైన గింజలూ పండ్లూ పప్పు ధాన్యాలూ తక్కువగా తింటున్నారు. మొత్తంగా ప్రాసెస్డ్‌ఫుడ్స్ ఎంత ఎక్కువ తింటే క్యాన్సర్ వచ్చే ప్రమాదం అంతగా పెరుగుతుంది అంటున్నారు సదరు పరిశోధకులు. ❑




# సోదరుల అనుబంధం..



మనమంతా **అపురూపంగా** భావించే రామాయణంలో మూడు తెగల సోదరులు కనిపిస్తారు. శ్రీరామ సోదరులది ఆదర్శ అనుబంధం. తండ్రి ఆనతి మేరకు రాముడు ఆడవులకెళ్లాడు. తోడుగా లక్ష్మణుడు వస్తానంటే తల్లిదండ్రుల సేవచేస్తూ భరతుడికి రాజ్యపాలనలో సహకరించమన్నాడు. కానీ తానూ వెంట వెళ్లి అన్నావదినలను తల్లిదండ్రుల కంటే మిన్నగా ఆరాధించాడు సౌమిత్రి. అడవిలో సీతాపహారణం జరిగింది. ఆమె వదిలేసిన ఆభరణాలను హనుమంతుడు చూపించబోతే రాముడు వాటిని చూడలేక తమ్ముణ్ణి చూడమన్నాడు. లక్ష్మణుడు కాలి అందెలను మాత్రమే గుర్తించాడు. నిత్యం సీతమ్మకు పాదాభివందనం చేస్తాడు కనుక అవి మాత్రమే సుపరిచితం. రామ, భరతుల అనుబంధమూ స్ఫూర్తిదాయకమే. ఒకసారి భరతుడి విషయంలో లక్ష్మణుడు ఆవేశపడగా భరతుడి మంచితనాన్ని గుర్తుచేసి నచ్చజెప్పాడు. అది అపార సోదరప్రేమ. రామరావణ యుద్ధం ముగిసిన తర్వాత హనుమను ఆలింగనం చేసుకుని 'హనుమా! నా హృదయంలో భరతుడికి ఏ స్థానం ఉందో నీకూ అదే స్థానం ఉంది' అన్నాడు రాముడు. దీన్ని బట్టి రాముడు లక్ష్మణుడి కంటే భరతుణ్ణే ఎక్కువగా ప్రేమించాడని అర్థమౌతుంది. రామపాదుకలకు పట్టాభిషేకం చేసి వాటినే రాజుగా భావించి పాలన సాగించాడు భరతుడు. కలలో కూడా తాను రాజునని భావించలేదు. వాళ్లది ఆదర్శ భ్రాతృప్రేమ. వాలి సుగ్రీవులు దీనికి భిన్నమైన సోదరులు. సుగ్రీవుడి భార్యను అపహరించాడు వాలి. ఒకరినొకరు చంపుకోవాలన్నంత సోదరద్వేషం వీరిది. రావణ, విభీషణ, కుంభకర్ణులది శ్రేయాదాయక ప్రేమ. విభీషణుడు రావణుడి శ్రేయస్సు కోరి సీతను రాముడికి అప్పజెప్పమన్నాడు. అది రుచించక రాజ్యబహిష్కరణ చేశాడు. ధర్మరక్షణకై రావణుడి మరణ రహస్యం రాముడికి వెల్లడించాడు విభీషణుడు. రావణ సంహారం జరిగింది. ఇలా మూడు తెగల అన్నదమ్ముల అనుబంధాలను రామాయణంలో చూడవచ్చు. ❑

ఆధ్యాత్మికం

# మొక్కలనూ ప్రేమగా..

పిల్లలనే కాదు. **మొక్కలనూ** ప్రేమగా పెంచాలంటున్నారు నిపుణులు. ఆరోగ్యంతోపాటు మనసుకు సాంత్వన కలిగించే ఇండోర్ మొక్కలను పెంచడానికి ఇప్పుడు హగ్గింగ్ ప్లాంటర్స్ వస్తున్నాయి. అవేంటో చూద్దాం. మొక్కల పెంపకం మనసుకు హత్తుకొనే అభిరుచిలాంటిది. అందుకే గుండెలకు దగ్గరగా ఉండేలా తొట్టెల తయారీ ఈ ప్లాంటర్స్‌లో కనిపిస్తుంది. స్నేహానికి ప్రతీకగా ఉండే టెడ్డీబేర్ చేతుల్లో తొట్టె కలిసి ఉంటుంది. ఇందులో మట్టి నింపి ఇండోర్‌ప్లాంట్ పెంచాలి. చూడముచ్చటగా ఉండే ఈ తొట్టెను ఇంట్లో ఏ గదిలోనైనా టేబుల్‌పై ఉంచితే చాలు. ఆ గదంతా ప్రేమతో నిండినట్లు అనిపిస్తుంది. ఒకరికొకరుగా.. తల్లిదండ్రుల ప్రేమను ఆస్వాదిస్తూ పెరిగే పిల్లల్లా ఇరువురి చేతుల మధ్య గాజుతొట్టె అమర్చడం చూడటానికి ప్రత్యేకంగా ఉంటుంది. ఇందులో నీటిని నింపి మనీప్లాంట్ వంటి మొక్కను పెంచాలి. రీడింగ్ టేబుల్ లేదా పడకగదిలో కిటికీకెదురుగా ఎండపడేలా టీపాయిపై ఉంచితే చాలు. ఇరువురి చేతుల్లో ఈ మొక్క ప్రేమతో పెరిగే చిన్నారిలా అనిపించి మనసుకు ఆహ్లాదాన్ని అందిస్తుంది. సంతోషంతో.. లాఫింగ్‌బుద్ధను పోలి ఉండే ఈ బొమ్మ చేతుల్లో తొట్టె అపురూపంగా కనిపిస్తుంది. ఏదైనా ఇండోర్‌ప్లాంట్‌ను ఇందులో పెట్టి గది మధ్యలో టీపాయిపై ఉంచి చూడండి. ఇల్లంతా సంతోషంతోపాటు సానుకూలత నిండినట్లు ఉంటుంది. ❑



# వంటింట్లో జాగ్రత్తలు

- వంటింటి తలుపు, కిటికీలు వీలైనంత ఎక్కువసేపు తెరిచి ఉంచి గాలీ వెలుతురూ లోనికి ప్రసరించేట్లు చూడండి. లేదంటే బొద్దింకల్లాంటి జీవాలను అవాసమవుతుంది. చెడ పురుగు చేరే అవకాశమూ ఉంది.
- వంట నూనెల వల్ల ఏర్పడే జిడ్డు కారణంగా వంటింట్లో దుమ్ము పేరుకుపోతుంది. ఎప్పటికప్పుడు శుభ్రపరచకుంటే ఆనక ఆ మురికి వదిలించడం కష్టమే.
- సామను పెట్టే కప్‌బోర్డ్స్‌లో, వంట గట్టు కింది భాగంలో,సింక్ మూలల్లో తడి చేరకుండా, దుమ్మూ బూజూ పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయండి. లేదంటే క్రిమి కీటకాలూ చేరతాయి.
- సింక్ మూలల్లో, అరల్లో నీటి చెమ్మ ఉందేమో గమనించుకోండి. మూలల్లో సిలికా జెల్ ప్యాకెట్లు ఉంచండి. బొగ్గు ముక్కలను చిన్న మూటలా కట్టి ఉంచినా ఫలితం ఉంటుంది.
- ఖాళీ అయిన పాత్రలను సింక్‌లో నిలవ ఉంచితే అపరిశుభ్రంగా కనిపించడమే కాదు, బొద్దింకలూ వస్తాయి. ఎప్పటికప్పుడు శుభ్రపరిచి తడి లేకుండా ఆరబెట్టేయండి. ఈ మాత్రం సూత్రాలు పాటిస్తే ఇక వంటిల్లు హాయిగా ఉండటం తథ్యం. ❑

# క్యాష్‌రిచ్ లీగ్‌కు దూరం అవుతున్న స్టార్‌క్రికెటర్లు!



**న్యూఢిల్లీ:** అత్యంత అట్టహాసంగా ప్రారంభం అవుతున్న ఐపిఎల్ 2023 సీజన్‌లో కొంతమంది స్టార్ ఆటగాళ్లు ఈసీజన్‌లో అదృశ్యం కావడం ఫ్యాన్స్‌కు షాకింగ్ న్యూస్ అనే చెప్పాలి. గత సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ కెప్టెన్ అయిన రిషబ్‌పంత్ రోడ్డుప్రమాదంలో తీవ్ర గాయాలతో ఆసుపత్రిపాలయ్యాడు. ఈసీజన్‌కు ఆతడు దూరం అవుతున్నాడు. ఆతని స్థానంలో డేవిడ్‌వార్నర్ కెప్టెన్‌గా వస్తున్నాడు. ఇక వెన్నునొప్పి కారణంగా టీమిండియా స్టార్‌పేసర్ ఆరునెలలుగా దూరంగా ఉన్నాడు. ఆతని స్థానంలోముంబయి జట్టుజోఫ్రా ఆర్చర్ సేవలు అందుకుంటున్నది. వెన్నుగాయంతోనే కోల్‌కత్తాజట్టుకు దూరంగా ఉంటున్న శ్రేయస్ స్థానంలో నితీష్ రాణాను తాత్కాలిక కెప్టెన్‌గా కెకెఆర్ జట్టునియమించింది.

ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకున్న శ్రేయస్ రిస్క్‌చేయదలుచుకలేదు. అందుకే దూరంగా ఉంటున్నట్లు సమాచారం. ఇంగ్లండ్ వికెట్‌కీపర్ బ్యాటర్ జానీ బెయిర్‌స్టో కాలికి సర్జరీ కారణంగా ఐపిఎల్‌కు దూరం అవుతున్నాడు. పంజాబ్‌జట్టు ఆతడిస్థానంలో మాథ్యూ షార్ట్‌ను ఎంపికచేసింది. ఇక రాజుస్థాన్ పేసర్ ప్రసిద్‌కృష్ణకు కూడా వెన్నునొప్పి సమస్య బాధిస్తోంది. ఆతనిస్థానంలో సందీప్‌శర్మను జట్టులోకి తీసుకున్నారుర. అద్భుత సెంచరీతో గత ఏడాది ఆకర్షించిన రజత్‌పటీదార్‌కు ఎడమ మడమ గాయం కారణంగా ఈసీజన్ తొలిమ్యాచ్‌లకు రావడంలతేదు. బెంగళూరులోని ఎన్సీఎలో ప్రస్తుతం శిక్షణలో ఉన్నాడు.

చెన్నై యువపేసర్ ముఖేష్‌చౌదరికూడా గాయాలే బాధిస్తున్నాయి. ఈసీజన్‌కు మిస్సయ్యే ఛాన్స్‌లే ఎక్కువ. జోష్ హేజిల్‌వుడ్ బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీకి కూడా దూరం అయ్యాడు. ఐపిఎల్ ఫస్టాఫ్‌కు సైతం రాలేదని అంచనా. ఆర్సీబీ పేసర్స్‌లో ఈతడు కీలక బౌలర్. కివీస్ పేసర్ కైల్ జెమీసన్‌కు కూడా వెన్నుగాయం వేధిస్తోంది. తొమ్మిదినెలలుగా ఆటకు దూరంగా ఉన్నాడు. చెన్నై జట్టు ఆతడిస్థానంలో దక్షిణాఫ్రికా పేసర్ సిసిండాతో ఒప్పందంచేసుకుంది. మోకాలి గాయంతో గ్లెన్‌మాక్స్‌వెల్‌కూడా కొన్ని మ్యాచ్‌లకు రాలేని పరిస్థితి ఉంది.

భారత్‌తో వన్డేసిరీస్‌లోనూ జట్టుతో ఉన్నా రెండు వన్డేల్లోకి రాలేదు. ఆసీస్‌కోచ్‌కూడా వన్డేప్రపంచకప్ నేపథ్యంలో మాక్స్‌వెల్ రిస్క్‌చేయడం మంచిది కాదని వ్యాఖ్యానించాడు. దీనితో ఆతడు సైతం ఐపిఎల్‌కు దూరం అవుతాడని అంచనా.

## ఆరెంజ్ ఆర్మీకి కెప్టెన్‌గా భువనేశ్వర్‌కుమార్



**ముంబయి:** క్రికెట్ అభిమానులు ఎంతో ఉత్కంఠతో ఎదురు చూస్తున్నఐపిఎల్ 2023 సీజన్‌కు మరో 24 గంటల్లో తెరలేస్తోంది. మార్చి 31న అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్‌కింగ్స్ మధ్య జరుగుతున్న మ్యాచ్‌తో ఈ ధనాధన్ లీగ్‌ప్రారంభం అవుతోంది. ఐపిఎల్ తొలిమ్యాచ్‌లకు దక్షిణాఫ్రికా స్టార్ ఆటగాళ్లు దూరం అవుతున్నారు. దక్షిణాఫ్రికా నెదర్లాండ్ జట్లమధ్య వన్డేసిరీస్‌నేపథ్యంలో ప్రొటీస్ స్టార్ ఆటగాళ్ల మార్‌క్రమ్, డేవిడ్ మిల్లర్, రబాడ, మగాల, డికాక్, నోర్జేలు ఐపిఎల్ తొలిమ్యాచ్‌లకు అందుబాటులోకి వచ్చేవీలులేదు. ఈ ఏడాది ఐపిఎల్ సీజన్‌లోసన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్‌గా ఐడెన్‌మార్‌క్రమ్ ఎంపికయిన సంగతి తెలిసిందే. అయితే ఎస్సార్‌హెచ్ తొలి మ్యాచ్‌కు మార్‌క్రమ్ దూరం కానున్నాడు. ఐపిఎల్ 2022లో ఎస్సార్‌హెచ్ తమ తొలిమ్యాచ్‌లో ఏప్రిల్‌రెండున హైదరాబాద్ వేదికగా రాజస్థాన్ రాయల్స్‌తో తలపడుతుంది. ఈమ్యాచ్‌కు మార్‌క్రమ్ గైర్హాజరు నేపథ్యంలో ఎస్సార్‌హెచ్‌కెప్టెన్‌గా వెటరన్‌పేసర్ భువనేశ్వర్‌కుమార్ కెపస్టెన్‌గా వ్యవహరించనున్నట్లు తెలుస్తోంది. గతంలోకూడా కొన్ని మ్యాచ్‌ల్లో ఆరెంజ్ ఆర్మీ సారథిగా భువీ వ్యవహరించాడు. అలాగే గత కొన్ని సీజన్‌లనుంచి ఎస్సార్‌హెచ్‌జట్టులో కీలక సభ్యుడుగా భువీ కొనసాగుతున్నాడు. ఈ క్రమంలోనే ఆతడికి జట్టుపగ్గాలు అప్పగించేందుకు ఆరెంజ్‌టీమ్ మేనేజ్‌మెంట్ యోచిస్తోంది.

## తొలిమ్యాచ్‌కు ఎంఎస్ ధోనీ దూరం!



**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌కు మొత్తం రంగం సిద్ధం అయింది. శుక్రవారం అహ్మదాబాద్ వేదికగా జరగనున్న గుజరాత్ టైటాన్స్ చెన్నై సూపర్‌కింగ్స్ మ్యాచ్‌తో ఈ క్యాష్‌రిచ్‌లీగ్‌కు తెరలేవనుంది. అయితే తొలిమ్యాచ్‌కు ముందు చెన్నై సూపర్‌కింగ్స్ ఊహించని షాక్ తగిలింది. ఆజట్టు కెప్టెన్ ఎంఎస్‌ధోనీ గుజరాత్‌జట్టుతోజరిగే తొలి మ్యాచ్‌కు గాయం కారణంగా దూరం కానున్నట్లు వార్తలొస్తున్నాయి. మ్యాచ్‌కు ముందు జరిగిన ప్రాక్టీస్ సెషన్‌లో ధోనీ ఎడమకాలికి గాయమైనట్లు తేలింది. ఈక్రమంలో ఆతడికి తొలిమ్యాచ్‌కు విశ్రాంతి ఇవ్వాలని సిఎస్కే వైద్యబృందం సూచించింది. ఒకవేళ ధోనీ దూరం అయితే బెన్‌స్టోక్స్ లేదా రుతురాజ్ గైక్వాడ్‌లలో ఒకరిని చెన్నై కెప్టెన్‌గా తొలిమ్యాచ్‌కు నియమించే అవకాశం ఉంది. సీనియర్ అయిన బెన్‌స్టోక్స్‌కే అవకాశాలు మెండుగా ఉన్నాయి. సిఎస్కే తుదిజట్టులో డేవాన్‌కానేవ్వ కీపర్‌గా వ్యవహరిస్తారు. రుతురాజ్ గైక్వాడ్, అజింక్య రహానే, మొయిన్ ఆలీ, శివందూబే, అంబటిరాయుడు, బెన్‌స్టోక్స్, రవీంద్రజడేజా, దీపక్ చాహర్, ముఖేష్ చౌదరి, మతీషా పతిరనాలు ఉంటారు.

## డ్రోన్లసాయంతో ఐపిఎల్ లేజర్ షో చిత్రాలు

### ఆరంభ వేడుకలకోసం భారీ ఏర్పాట్లు




**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్ ఆరంభ వేడుకలకోసం అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ ఈస్టేడియంలో భారీ ఎత్తున ఏర్పాట్లుజరుగుతున్నాయి. శుక్రవారం ఇదే స్టేడియంలో గుజరాత్, చెన్నై జట్ల తొలిమ్యాచ్‌జరుగుతోంది. ఈమ్యాచ్ సాయంత్రం 7.30 గంటలకు ప్రారంభం అవుతున్నది. ఈ మ్యాచ్‌కంటేముందే సాయంత్రం ఆరుగంటలకు ఐపిఎల్ వేడుకలు ప్రారంభం అవుతాయి. వేడుకల్లో స్టార్ హీరోయిన్ తమన్నా భాటాయి మెరుపులు మెరిపిస్తోంది. డ్రోన్లసాయంతో ఐపిఎల్ ట్రోఫీ చిత్రం ఆకాశంలో కనిపించేలా ఏర్పాట్లుచేస్తున్నారు. ఇపుడు ఈ విడియోనెట్టింట వైరల్ అవుతోంది. ఈ విడియోచూసిన ఫ్యాన్స్ ఆరంభవేడుకలపై ఎంతో ఉత్కంఠగా ఉన్నారు. రెండేళ్ల తర్వాత మళ్లీ ఐపిఎల్ హోం, అవే పార్మాట్లలోజరుగుతోంది. కరోనా కారణంగా 2019తర్వాత ఈఫార్మాట్‌లో అసలు మ్యాచ్‌లు జరగలేదు. యుఎఇలోని కొన్ని మ్యాచ్‌లు జరిగి తేగత ఏడాది కేవలం ఎంపికచేసిన రెండుమూడు వేదికల్లోనే సీజన్ అంతా జరిగింది. అలాంటిది ఇపుడు మళ్లీ ఆయా జట్లన్నీ తమ హోం స్టేడియాలకు చేరడంతో అభిమానులు సంబరపడుతున్నారు. చెన్నై, ఆర్సీబీ తదితర జట్లుకూడా సొంత స్టేడియాల్లోప్రాక్టీస్ సెషన్లునిర్వహించగా చూసేందుకు ఫ్యాన్స్ ఎగబడ్డారు. ఆరంభ వేడుకల్లో బాలివుడ్ స్టార్లుమెరుస్తారని అంచనా. స్టార్‌స్పోర్ట్స్ ఓపాటు జియోసినిమాలోకూడా ప్రత్యక్షప్రసారం అవుతున్నాయి.



## ఐపిఎల్ కెప్టెన్లందరూ ఒకే వేదికపైకి!

**అహ్మదాబాద్:** క్యాష్‌రిచ్‌లీగ్ ఐపిఎల్ 2023 సీజన్‌ప్రారంభానికి ముందురోజు గురువారం మోతేరా స్టేడియంలో మొత్తం పది మ ందిజట్ల కెప్టెన్లుమీడియాకు కనిపించారు. సన్‌రైజర్స్ కెప్టెన్ ఆడెన్‌మార్‌క్రమ్, ముంబయి ఇండియన్స్ కెప్టెన్ రోహిత్‌శర్మలు ఈ మీడియా మీట్‌కు రాలేదు. దక్షిణాఫ్రికా టి20 జట్టుకెప్టెన్‌గా ఉన్న మర్‌క్రమ్ సొంతగడ్డపై వెస్టిండీస్‌తో మూడు టి20ల సిరీస్ ఆడాడు. ఐపిఎల్‌లో ఫస్టాప్ కొంత ఆలశ్యంగా వస్తాడని అంచనా. ఆతని స్థానంలో వైస్‌కెప్టెన్ భువనేశ్వర్‌కుమార్ వచ్చాడు. చెన్నై కెప్టెన్ మహేంద్రసింగ్‌ధోనీ, ఆర్సీబీ కెప్టెన్ ఫాఫ్‌డుప్లెసిస్, ఎల్‌ఎస్జీ కెప్టెన్ కెఎల్‌రాహుల్; గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ హార్థిక్ పాండ్య, రాజస్థాన్ రాయల్స్ జట్టుకెప్టెన్ సంజూశాంసన్; పంజాబ్‌కింగ్స్ కెప్టెన్ శిఖర్‌ధావన్, కెకెఆర్‌కెప్టెన్ నితీష్‌రాణా, ఎస్సార్‌హెడ్ కెప్టెన్‌గా భువనేశ్వర్‌కుమార్, ఢిల్లీకేపిటల్స్ కెప్టెన్ డేవిడ్ వార్నర్లతో బిసిసిఐ, ఐపిఎల్ నిర్వాహకులు సమావేశం ఏర్పాటుచేసారు. అనంతరం కెప్టెన్లందరూ మీడియాకు ఫోజులిచ్చారు.

## కామెంట్రీ బాక్స్‌లోకి డికె ఎంట్రీ!



**ముంబయి:** టీమిండియా వెటరన్ వికెట్‌కీపర్ దినేష్‌కార్తీక్‌కు బంపర్ ఆఫర్ వచ్చింది ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో వ్యాఖ్యాతగా వ్యవహరించే ఛాన్స్ వచ్చింది. ఈ ఏడాదిజరిగే ఈసిరీస్‌కోసం స్కై క్రికెట్ ఛానెల్ తరపున కార్తీక్ వ్యాఖ్యా బాక్స్‌లో ఎంట్రీ ఇస్తున్నాడు. ఈ విషయం డికెనే స్వయంగా వెల్లడించాడు. ఈసిరీస్‌లో కార్తీక్‌తో పాటు ఇయాన్‌మోర్గాన్, కెవిన్ పీటర్సన్; రిక్కీపాంటింగ్; మార్క్ టేలర్,కుమారసంగక్కర, మెల్‌జోన్స్, ఇయాన్‌వార్డ్, నాసిర్ హుస్సేన్, అథెర్టన్,మార్క్‌బౌచర్, ఆండ్రూ స్ట్రాస్ వ్యాఖ్యాతలుగా ఉన్నారు. కాగా భారత్‌నుంచి ఈ సిరీస్‌లో కామెంట్రీ చేయబోతున్నది కార్తీక్ ఒక్కడే. దీనిపైదినేష్ స్పందిస్తూ2023 యాషెస్‌కామెంట్రీ ప్యానెల్‌లో భాగం అవుతున్నానని, దిగ్గజాలతో కలిసి వ్యాఖ్యాతగా వ్యవహరించే ఛాన్స్‌రావడం సంతోషంగా ఉందని, స్కైక్రికెట్‌కు ధన్యవాదాలని కార్తీక్ ట్వీట్‌చేసాడు. ఇటీవల ముగిసిన బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో కూడా కార్తీక్ కామెంటేటర్‌గా వ్యవహరించాడు. జాతీయ జట్టులో కాకుండా వ్యాఖ్యాతగా కొనసాగుతూ ప్రస్తుతం ఐపిఎల్‌కు సిద్ధం అవుతున్నాడు. రాయల్ ఛాలెంజర్స్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. గత సీజన్‌లో ఫినిషర్‌గా కార్తీక్ చెలరేగాడు. ఆర్సీబీ తొలిమ్యాచ్‌లో బెంగళూరు వేదికగా ముంబయి ఇండియన్స్‌తో ఏప్రిల్ రెండోతేదీ పోటీపడుతుంది.

## ఉద్యోగుల పెట్టుబడులపై కేంద్రం కొత్త ఉత్తర్వులు

**న్యూఢిల్లీ, మార్చి 30:** అఖిల భారత సర్వీస్‌లలో ఉన్నవారికి కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఒక కేలండర్ ఇయర్‌లో స్టాక్స్, షేర్లు, ఇతర పెట్టుబడి సాధనాల్లో చేసే లావాదేవీల విలువ ఆరు నెలల మూల వేతనం కంటే అధికంగా ఉంటే ఆ వివరాలను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించింది. ఈ మేరకు కేంద్ర సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వ శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.

అఖిల భారత సర్వీసు నిబంధనలలోని రూల్ 16(4) ప్రకారం యేటా వెల్లడించే వివరాలకు తాజాగా సమర్పించాల్సిన సమాచారం అదనమని కేంద్రం స్పష్టం చేసింది. ఈ నిబంధనలు ఐఎఎస్, ఐపిఎస్, ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్‌లలో ఉన్న వారందరికీ వర్తిస్తాయని తెలిపింది. రూల్ 14(1) ప్రకారం, అఖిల భారత సర్వీసుల్లో ఉన్న ఏ వ్యక్తీ స్టాక్, షేర్, ఇతర ఇన్వెస్ట్‌మెంట్ సాధనాలపై ఊహాజనిత పెట్టుబడులు పెట్టడం సరికాదని గుర్తుచేసింది. తరచూ స్టాక్స్, షేర్లు, ఇతర సెక్యూరిటీల్లో క్రమవిక్రయాలు ఊహాజనిత మదుపుగానే భావించాల్సి ఉంటుందని తెలిపింది. మరో వైపు షేర్లు, సెక్యూరిటీలు, డిబెంచర్లు వంటివి చరాస్తుల కిందకు వస్తాయని గుర్తుచేసింది. వీటిలో వ్యక్తిగత లావాదేవీల విలువ రెండు నెలల మూల వేతనం కంటే అధికంగా ఉంటే ఆ వివరాలను కూడా రూల్ 16(4) ప్రకారం, సంబంధిత అధికారులకు తెలియ చేయాలని తెలిపింది. లావాదేవీ పూర్తయిన నెల రోజుల వ్యవధిలో సమాచారం అందచేయాల్సి ఉంటుందని పేర్కొంది.



## అన్‌ఎకాడమీలో మళ్లీ లేఆఫ్‌లు

**ముంబై, మార్చి 30:** ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వ్యాపార మంద గమనం వల్ల దిగ్గజ కంపెనీలు కూడా అల్లాడిపోతున్నాయి. వారి వద్ద బిలియన్ల కొద్ది డాలర్ల నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ ఖర్చులు తగ్గింపు కోసం చర్యలు చేపడుతూ ఉద్యోగులను ఇళ్లకు పంపిస్తున్నాయి.

ఇదే క్రమంలో స్టార్టప్ కంపెనీల పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. దేశంలోని స్టార్టప్ కంపెనీలు నిధుల కొరతనను భారీగా ఎదుర్కొంటున్నాయి. ఫండింగ్ వింటర్ కారణంగా వెంచర్ కేపిటలిస్ట్స్ నుంచి నిధులు నిలిచిపోగా, ఉన్న నిధులను




వీలైనంత ప్రభావవంతంగా ఉపయోగించాలని స్టార్టప్ కంపెనీలు ఆలోచిస్తున్నాయి. వీటన్నింటి కంటే ముఖ్యమైనది వ్యాపారాలను లాభదాయకంగా మార్చాలని పెట్టుబడిదారుల నుంచి పెరుగుతున్న ఒత్తిడి కంపెనీలకు కఠిన నిర్ణయాల వైపు నడుపుతున్నాయి. ఈ క్రమంలో ఎడ్‌టెక్ స్టార్టప్ అన్ ఎకాడమీ గురువారం మరో రౌండ్ లేఆఫ్‌లను ప్రకటించింది. తాజా రౌండ్ ద్వారా 12శాతం మంది ఉద్యోగులను సంస్థ తగ్గించింది. తన ప్రధాన వ్యాపారాన్ని లాభదాయకంగా మార్చేందుకు ప్రతిఅడుగు సరైన దశలో వేస్తున్నట్లు కంపెనీ వెల్లడించింది. ప్రస్తుతం ఉన్నది సరిపోదని, మరిన్ని చర్యలు అవసరమని తెలిపింది. ఈ క్రమంలో దురదృష్టవశాత్తు మరొక కష్టమైన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందంటూ 12శాతం ఉద్యోగుల తొలగింపుపై కంపెనీ సహవ్యవస్థాపకుడు గౌరవ్‌ముంజాల్ నోట్ ద్వారా తెలిపారు. గత యేడాది కంపెనీ ఆగస్టులో 350 మందిని తొలగించింది. కరోనా సమయంలో బాగా కొనసాగిన ఆన్‌లైన్ ఎడ్‌టెక్ కంపెనీల వ్యాపారం పరిస్థితులు తిరిగి నార్మల్ కావడంతో గడ్డుకాలాన్ని ఎదుర్కొంటోంది. జూన్‌లో 150మందిని, ఏప్రిల్‌నెలలో కాంట్రాక్ట్‌ప్రాతిపదికన నియమించబడిన 600 మంది ఉద్యోగులను కూడా తొలగించింది. ఇటీవల తొలగించబడిన ఉద్యోగులకు రెండు నెలల జీతాన్ని పరిహారంగా చెల్లించడంతో పాటు యేడాది పాటు హెల్త్ ఇన్సూరెన్స్, ప్లేస్‌మెంట్ అండ్ కెరీర్ సపోర్ట్ వంటి ప్రయోజనాలను అందించింది.

## పనిచేయని పిఎఫ్ ఖాతాల్లో రూ.4,928 కోట్లు

**న్యూఢిల్లీ, మార్చి 30:** ఉద్యోగుల భవిష్య నిధి పథకం కింద నమోదైన ఖాతాల్లో ఇన్‌యాక్టివ్ స్థితిలో ఉన్న వాటిలో పెద్దఎత్తున నిధులు పేరుకుపోయాయని కేంద్ర కార్మిక శాఖ మంత్రి రామేశ్వర్ తేలి తెలిపారు. అలా 2022 మార్చి 31 నాటికి దాదాపు రూ.4,927.7 కోట్లు పోగుపడ్డాయని లోక్‌సభలో ఓ ప్రశ్నకు బదులిస్తూ వెల్లడించారు. అయితే ఇన్‌యాక్టివ్ ఖాతాలన్నింటికీ కచ్చితమైన హక్కుదారులున్నారని పేర్కొన్నారు. ఇపిఎఫ్ కింద నమోదైన ఉద్యోగులు తమ వేతనంలో 12 శాతాన్ని పిఎఫ్ ఖాతాకు బదిలీ చేయాల్సి ఉంటుంది. ఒకవేళ ఈ ఖాతాల్లో వరుసగా 36 నెలల పాటు ఎలాంటి జమలు లేకపోతే, వాటిని ఇన్‌యాక్టివ్ ఖాతాలుగా పరిగణిస్తారు. పనిచేసే కంపెనీ నుంచి నిష్క్రమించిన తర్వాత మూడేళ్ల వరకు నిధులను ఉపసంహరించుకోకపోయినా, ఆ ఖాతాలను కూడా ఇన్‌యాక్టివ్‌గా గుర్తిస్తారు. అయితే ఖాతాల్లో ఉండే నిధులకు మాత్రం వడ్డీ జమ అవుతూనే ఉంటుంది.




## హోండా నుంచి రెండు ఎలక్ట్రికల్ స్కూటర్లు

**న్యూఢిల్లీ, మార్చి 30:** హోండా మోటార్ సైకిల్‌అండ్ స్కూటర్ ఇండియా సంస్థ ఇప్పటి వరకు ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన మార్కెట్లోకి అడుగుపెట్టలేదు. పోటీ సంస్థలైన టివిఎస్, బజాజ్ చేతక్, హీరో మోటోకార్ప్, ఎలక్ట్రిక్ స్కూటర్లను విక్రయిస్తున్నాయి. మారుతున్న వినియోగధోరణులకు అనుగుణంగా హోండా కూడా ఎలక్ట్రిక్‌టూవీలర్లను తీసుకొచ్చే ప్రాజెక్టుపై పనిచేస్తోంది. 2023-24లో రెండు ఎలక్ట్రిక్ టూవీలర్లను భారతమార్కెట్లోకి ప్రవేశపెట్టనున్నట్లు హోండామోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా ప్రకటించింది. ఈ రెండూ స్వాపబుల్ బ్యాటరీతో వస్తాయని తెలిపింది. అంటే ఇంట్లో గంటల తరబడి రీచార్జ్ పెట్టుకోవాల్సిన అవసరం ఉండదు. బ్యాటరీ చార్జింగ్ చివరికి వచ్చినప్పుడు సమీపంలోని కేంద్రం వద్దకు వెళ్లి రీచార్జ్ అయిన బ్యాటరీతో మార్చుకోవచ్చు. భారత్‌లో తాము మధ్య శ్రేణి ఎలక్ట్రిక్ టూవీలర్లను తెస్తామని హోండా తెలిపింది. 2030 నాటికి యేటా 10 లక్షల యూనిట్ల ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సామర్థ్యాన్ని చేరుకోవాలన్న లక్ష్యంతో పనిచేస్తోంది. కర్ణాటకలోని నరసపురలోని ప్లాంట్‌లో ఎలక్ట్రిక్‌వాహనాలను తయారు చేయనుంది. వీటిని దేశీయ మార్కెట్‌తోపాటు, విదేశీ మార్కెట్లకూ ఎగుమతి చేయనుంది. స్వాపబుల్ బ్యాటరీతో స్కూటర్లను తెచ్చినప్పటికీ, వాటిని ఇంట్లో చార్జ్ చేసుకునే ఆప్షన్ కూడా ఉంటుంది.



## సిఇఒల తయారీ 'ఫ్యాక్టరీగా ఇన్ఫోసిస్'!

**ముంబై, మార్చి 30:** ప్రతీ కంపెనీని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు నాయకత్వ పాత్రలో ఉండేవారు కీలక పాత్ర పోషిస్తుంటారు. సంస్థ ఎదుగుదలకు వారు తీసుకున్న నిర్ణయాలు చాలా కీలకమైనవిగా ఉంటాయి. పైగా సిఇఒ శక్తి సామర్థ్యాలను ఉపయోగించే తీరు ఆ కంపెనీ భవితవ్యాన్ని నిర్దేశిస్తుంది. చాకుల్లాంటి సిఇఒలను ప్రపంచ కంపెనీలకు అందించే ఒక మెగా ఫ్యాక్టరీగా భారత టెక్ కంపెనీ ఇన్ఫోసస్ ఇటీవల అవతరిస్తోంది. ఈ కంపెనీలో కీలక పాత్రలను నిర్వహించిన సీనియర్ ఉద్యోగులు ప్రస్తుతందేశవిదేశాల్లోని చాలా కంపెనీలకు రథసారధులుగా మారడం కంపెనీకి కూడా మంచి పేరును తెచ్చిపెడుతోంది. ఈ నెల ప్రారంభంలో ఇన్ఫోసిస్ ప్రెసిడెంట్ మోహిత్ జోషి టెక్ మహీంద్రా సిఇఒ పదవీని చేపట్టడానికి రాజీనామా చేసిన విషయంవిదితమే. దీనికిముందు జనవరిలో కంపెనీ మాజీ ప్రెసిడెంట్ రవి కుమార్ కాగ్నిజెంట్ సిఇఒ అయ్యేందుకు కంపెనీని వీడారు. ప్రస్తుతం కంపెనీ సిఇఒగా ఉన్న సలీల్ పరేఖ్ కాంట్రాక్టును ఇన్ఫోసిస్ మరో 5యేళ్ల పాటు పొడిగించింది. అయితే ఈ పొడిగింపుకు ముందు కంపెనీని వీడిన ఇద్దరు సీనియర్లు గతంలో ఇన్ఫోసిస్ సిఇఒ పదవికీ అర్హులుగా రేసులో ఉన్నారు. గతంలో కూడా కంపెనీని వీడిన సీనియర్లు చాలా మంది ప్రత్యర్థి సంస్థలకు సారథ్యం వహిస్తున్నారు. ఉత్తమ మేనేజ్‌మెంట్, మంచిపరిపాలన కంపెనీలో ఉన్నందున ఇన్ఫోసిస్‌నుంచి ఎక్కువసంఖ్యలో మంచి లీడర్లు తయారవుతున్నారు. జోషి, కుమార్ విస్తృత స్థాయి పాత్రలను నిర్వహించినప్పటికీ, దానిని భర్తీ చేయడానికి ఇన్ఫోసిస్‌కు 'బలమైన నాయకత్వ బెంచ్' ఉందని నిపుణులు గమనించారు. ఇన్ఫోసిస్‌లోని లీడర్‌షిప్ టాలెంట్‌ను పరిశ్రమ బాగా గుర్తించింది.

## ఫండ్స్‌పై సెబి కొత్త రూల్స్

**న్యూఢిల్లీ, మార్చి 30:** పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడేందుకు సెబి ఎప్పుడూ ప్రయత్నిస్తూ ఉంటుంది. ఇందులో భాగంగా నిబంధనలు మారుస్తూ, పలు కొత్త నిబంధనలను అమల్లోకి తీసుకువస్తుంది. ఈ మధ్య మ్యూచువల్ ఫండ్లలో ఇన్వెస్ట్ చేసే వారి సంఖ్య క్రమంగా పెరుగుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో వాటికి సంబంధించిన ఓ విషయంపై సెబి అప్‌డేట్ ఇచ్చింది. మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడానికి ఇన్వెస్టర్స్ సాధారణంగా ఇ-వాలెట్లను వినియోగిస్తుంటారు. అయితే ఇవి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విధించిన కెవైసి నిబంధనలకు అనుగుణంగా ఉండాలని సెబి ఆదేశించింది. మే 1 నుంచి ఈ నిబంధనలు అమల్లోకి వస్తాయని కేపిటల్ మార్కెట్ రెగ్యులేటర్ ప్రకటించింది. మే 8, 2017న సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఓ సర్క్యులర్ జారీ చేసింది. మ్యూచువల్ ఫండ్లలో ఇన్వెస్ట్ చేసేందుకు ఇ-వాలెట్లను అనుమతిస్తూ నిర్ణయం తీసుకుంది. కాగా ఒక ఆర్థిక సంవత్సరంలో 50వేలలోపు వీటి ద్వారా పెట్టుబడి పెట్టేందుకు అంగీకారం తెలిపింది. యువతను సేవింగ్స్ వైపు ఆకర్షించడానికి, డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి చేపట్టిన చర్యల్లో ఇదొక భాగం. మ్యూచువల్ ఫండ్స్ అనేవి అనేక మంది పెట్టుబడిదారుల నుంచి నిధులు సేకరిస్తాయి. వీటిని తిరిగి స్టాక్స్, బ్యాండ్స్, మనీ మార్కెట్ వంటి ఇన్వెస్ట్‌మెంట్ సాధనాల్లో పెట్టుబడులుగా పెడతాయి. తద్వారా సంపదను పెంచుకుంటాయి. అయితే గృహాల్లోని సేవింగ్స్‌ను కూడా మార్కెట్లోకి తరలించే విధంగా ప్రస్తుత విధానాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని సెబి భావిస్తోంది.

# వాణిజ్యం

## ఏప్రిల్ 1 నుంచి మారనున్న పన్ను రూల్స్

**న్యూఢిల్లీ, మార్చి 30:** కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ 2023 ప్రకారం ఆదాయపు పన్ను వ్యవస్థలో కొన్ని కీలక మార్పులు రాబోతున్నాయి. ఇవి ఏప్రిల్ 1, 2023నుంచి అమల్లోకి వస్తాయి. పన్ను చెల్లింపుదారులు ఈ కీలక మార్పుల గురించి తప్పక తెలుసుకోవాల్సి ఉంది. బడ్జెట్ సమావేశంలో ప్రసంగిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పన్ను లిమిట్స్ శ్లాబ్ రేట్ల విషయంలో మార్పులను ప్రకటించింది. అలాగే కొత్త పన్ను విధానం కింద రూ.7 లక్షల వరకు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. దీనికి తోడు రూ.7 లక్షలు దాటి స్వల్పంగా ఆదాయం పొందినప్పుడు కూడా ఊరట లభించే




విధంగా కూడా ఇటీవల ప్రకటించింది. అన్నింటి కంటే ముఖ్యంగా గమనించాల్సిన విషయం ఏమిటంటే కొత్త పన్ను విధానాన్ని కేంద్రం డీఫాల్ట్ టాక్స్ ఫైలింగ్ సిస్టమ్‌గా మార్చుతున్నట్లు ప్రకటించింది. రూ.15.5 లక్షల కంటే ఎక్కువ వార్షికఆదాయం కలిగి ఉంటేవారికి రూ.52,500 స్టాండర్డ్ డిడక్షన్ కింద లభించనుంది. అలాగే కొత్త పన్ను విధానంలో పన్ను రహిత ఆదాయం శ్లాబ్ రేటును రూ.2.5 లక్షల నుంచి రూ.3 లక్షలకు పెంచుతున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. రూ.15 లక్షల కంటే ఎక్కువ వార్షిక వేతనం ఉన్నవారికి 30శాతం పన్ను రేటు, జీతం ఉన్న ఉద్యోగులకు టిడిఎస్ తగ్గింపు వంటివి ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. ఇదే సమయంలో పాత పన్ను విధానం కూడా పన్ను చెల్లింపుదారులకు అందుబాటులోనే ఉంటుందని కేంద్ర ఆర్థిక మంత్రి వెల్లడించారు. భౌతిక బంగారాన్ని ఎలక్ట్రానిక్ గోల్డ్ రిసీట్‌గా మార్చుకోవడం లేదా రిసీట్‌లను గోల్డ్‌గా మార్చుకోవడాన్ని సెబి అధీకృత వ్యాల్ట్ మేనేజర్ ద్వారా చేసినట్లయితే వాటిపై ఏప్రిల్ 1 నుంచి ఎలాంటి పన్ను ఉండబోదు. రూ.5 లక్షల కంటే ఎక్కువ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియం నుంచి వచ్చే ఆదాయం కూడా పన్ను పరిధిలోకి వస్తుంది. సాధారణ నివాసితులు రూ.50వేల కంటే ఎక్కువ బహుమతులు పొందితే అవి పన్ను పరిధిలోకి వస్తాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.